
సెప్టెంబర్ 1976

జ్యోతి



రెండు { 'స్వయంవరం' - పాలకోడేటి సత్యనారాయణరావు
...మనిషి' - దేవరకొండ (ఆలేటి) నాగమణి


హరిప్రసాద్ కంబైన్స్
పొరుగింటి పుల్లకూర
మాటలు:
బొల్లిముంత శివరామకృష్ణ
సంగీతం:
చక్రవర్తి
కెమెరా:
పి.భాస్కరరావు
దర్శకత్వం: వి.మధుసూదనరావు
అట్లూరి హనుమంతరావు
అన్నపూర్ణా ఫిలింస్
ANNAPURNA

సెప్టెంబరు 1976

జ్యోతి

సంపుటి: 14
సంచిక: 8

సచిత్ర మాసపత్రిక

సంస్థాపకులు:
శ్రీ శే వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్:
శ్రీమతి వి లీలావతి రాఘవయ్య

సహకార సంపాదకుడు. వేమూరి సత్యనారాయణ

విషయసూచిక

నవలానుబంధంలో రెండు నవలికలు
చెడిపోయిన మనిషి—దేవరకొండ (ఆలేటి) నాగమణి
స్వయంవరం—పాలకోడేటి సత్యనారాయణరావు

అనిల్ ప్రొడక్షన్స్ 'పొగరుబోతు'లో శోభన్‌బాబు, వాణిశ్రీ


జ్యోతి, 40/1 మూసాసేట్ స్ట్రీట్, టి. నగర్, మద్రాసు-600017.
ఫోన్: 440548 సంవత్సర చందా (ప్రత్యేక సంచికతో) రు. 42/-.

తొలిమాట

''నవరసాల శ్రీశ్రీ' తో పాటు మహాకవి మరో శీర్షిక నిర్వహిస్తున్నారు ఈ నెలనుంచీ. 1971–72 సంవత్సరాలలో జ్యోతిలో తాను నిర్వహించిన 'పదబంధ ప్రహేళిక'ను పునరుద్ధించి నిర్వహిస్తున్నారు శ్రీశ్రీ. పదబంధ ప్రహేళిక నిజానికి మరో నవరసాల శీర్షికగా భావిస్తున్నాము మేము. మహాకవి శ్రీశ్రీ నిర్వహించు యీ ప్రహేళికలోని గళ్ళనుడి కట్టు పూర్తి చేసే ప్రయత్నంలో మీరు వ్యక్తిగతంగా అన్ని రసానుభూతులూ పొందే అవకాశం ఉంది. కష్టంగా ఉన్న పదం ఎంతకూ తెలియక 'క్రోధం'తో మీరు చిరాకు పడి ఆ చిరాకుతో మీ ఇంట 'భీభత్సం' సృష్టించే ప్రమాదం ఉంటుంది. ఎంతకూ తెలియని పదం తెలుసుకొన్నప్పుడు ఇంత సులభమైన పదమా అని మీరు 'ఆశ్చర్య' పడవచ్చు. ఏమైనా 'శాంతం'గా కూర్చొని ప్రయత్నించాల్సిన శీర్షిక ఇది. ఈ శీర్షికలో పాల్గొనే ప్రయత్నంలో కిందు మీదులై గొడవ పడుతున్నప్పుడు ఇతరులు మీది పిచ్చి అని 'హాస్య' మాడవచ్చు. మీరు మాత్రం ఈ ప్రయత్నం చేస్తున్న ఇతర మిత్రులను కరుణ భావంతో చూడగలరు. ఈ శీర్షిక 'భయానక' మైనదేమీ కాదు. మీ మెదడుకు పదును పెట్టేటందుకూ, మీ ఆలోచనా పరిధిని పెంచేందుకూ, మీ తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడేందుకూ ఉద్దేశించబడింది. ఈ గళ్ళనుడికట్టు పూర్తి చేసిన వీరులుగా మీరు 'మనసు పడ్డ' మీ వారి మనసు దోచి శృంగారరసానుభూతినీ పొందొచ్చు. ఏమంటారు?

ఈ సంచికలోని 110 పేజీలో ఈ శీర్షిక ఉంది. దాని పరించిన కొంత వివరణా ఉంది.

[illegible]


REGD' 169505
ESTD: 1948
త్రివేణి
వక్కపొడి
గంగ. యమున, సరస్వతుల సంగమం
త్రివేణి
రుచి, సువాసన, పరిమళాల సమ్మేళనం
త్రివేణి వక్కపొడి
త్రివేణి వక్కపొడి
మచిలీపట్నం
PhoNE: 270
TRIVENI NUT POWDER MFG.CO.
CIRCLEPET,
MACHILIPATNAM (A.P.)
Mg. PARTNER: DESU VENKATA SUBBA RAO

చిటారు కొమ్మన మిఠాయి పొట్లం!

ఆశయం ఎప్పుడూ ఎత్తులోనే వుంటుంది.

చెట్టెక్కే సాహసం చేసిన వాడికే పండ్లు పుష్కలంగా దొరుకుతాయి.

ఈ నాడు ఆ సాహసమే 20 సూత్రాల పథకం.

ఒక ఆశయం నెరవేరితే యింకోటి తయారవుతుంది. ఒక లక్ష్యం సిద్ధిస్తే మరో లక్ష్యం.

కోర్కెలు చంపుకుంటే ఆనందం వుందన్నారు ఆ రోజుల్లో.

వ్యక్తికైనా, సమాజానికైనా అవసరాలు, కోర్కెలు తీరితేనే ఆనందం యీ రోజుల్లో. అదే సోషలిస్టు లక్ష్యం.

ఇరవై సూత్రాల పథకం పూర్తిగా అమలు జరిగిం తర్వాత యింకో యిరవై సూత్రాల పథకం వస్తుంది. ఇది నిరంతర ప్రయాణం. అందులో యిది తొలి మజిలీ.

సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు.

(8/76/తెలుగు)

ఉత్తరాలు

ఈ నెల జ్యోతి చదివాము. దానిలో మీరందించిన కామేశ్వరిగారి "వివాహ బంధాలు" నవల, చాలా బాగున్నది సీరియల్స్ మంచి ఇంటరెస్టుగా సాగుతున్నాయి. కథలు కూడ బాగున్నాయి. నూతన తారల పరిచయం శీర్షిక, కాశీ పట్నం రామారావుగారి ఇంటర్వ్యూ మాకు చాల నచ్చినవి

—అనుపమ హౌస్ లైబ్రరీ సభ్యులు, నూజివీడు.

ఆగష్టు నెల 'జ్యోతి'లో ప్రచురించిన డి. కామేశ్వరిగారి "వివాహబంధాలు" నవలలోని యితివృత్తం పాతదే అయినప్పటికి చెప్పిన తీరు బావుంది. కానీ కథంతా ఒన్‌వేట్రాఫిక్‌గా అంటే మగ జాతిని విమర్శించటమే ధ్యేయంగా ఉంది. నవలలోని నాయికలు శారద, విజయ, సుశీలలను పౌరాణికములలో సీత సంతతి లాగున చాల మంచి వారిగానూ శివరాం, ప్రకాష్‌లను రావణాసుర సంతతివలె పరమ దుర్మార్గులుగానూ చిత్రించారు. అసలు ఈ నవల గత సంవత్సరం (అంతర్జాతీయ మహిళా సంవత్సరం)లో ప్రచురించి వుంటే బావుండేది

—క్రొవ్విడి రాయుడు, ధవళేశ్వరం.

ఆగష్టు 'జ్యోతి' సంచికలోని నవలానుబంధం వివాహబంధాలు (డి కామేశ్వరి-రచయిత్రి) చదివిన తర్వాత ఈ ఉత్తరం రాయకుండలేక పోతున్నాను. ఈకథ ఎంత బాగుందంటే లిఖితాక్షరాలలో తెలుపుట అసంభవం నాదొక చిన్న మనవి నవలానుబంధం చివరి అట్టపేజీలో రచయిత(త్రుల క్లుప్త వివరాలు, చిరునామా ఫోటోతో సహా ప్రచురించవలసినదని కోరుచున్నాను.

—శ్రీనివాసులు, కాంచీపురం.

మీరు ప్రచురించుచున్న సీరియల్ సత్యం-శివం-సుందరం బాగుంటోంది. కాని కథ కొంచెం ఎక్కువ పెంచవలసినదిగా విన్నపం. చదువుటకు చాలా తక్కువగా కనబడుచున్నది

—ఆర్. వెంకటేశ్వరరావు, ఆర్. లక్ష్మీ నరసింహారావు, హైద్రాబాదు.

నవరసాల శ్రీశ్రీ

వ్యథార్త జీవిత ప్రతిబింబాలో
ఎర్రబావుటా మిసిమి రవణాలో
రాజిత రహి కిరణాలో
కవీ, నీ పాటల్!
కోమల నీరజ పుష్పాలో
మృదుల మల్లిక సౌరభాలో
పురష్కృత వైతరణీ ప్రవాహాలో
కవీ, నీ భావాల్'
విశ్వస్త కవనపు మీ సరత్వము
ఉద్రేకోల్లాస గీతుల రీతులు
హేమంత నిశాంత ఏకాంతం
కవీ, నీ రచనల్'

శ్రీశ్రీగారికి కృతజ్ఞతలతో.

—పి. పార్థసారథిరెడ్డి, పేరేచెర్ల.

ఆగస్ట్ జ్యోతిలో నవలానుబంధం వివాహబంధాలు ముఖచిత్రం పత్రిక చేతిలోకి రాగానే చదవాలనిపించేంత

అందంగా వుంది. కానీ నవల పురుష పాత్రలన్నీ (అంకితమిచ్చిన పాత్ర శ్రీధర్ తప్ప) దుర్మార్గులు కావడం స్త్రీ పాత్రలు వారిని దిద్దుకురావడంతో కొత్తదనం లేక పోవడమేగాక, చదివాక సంతృప్తి వుండదు.

కాశీపట్నం రామారావుగారిఇంటర్వ్యూ చాలా బాగుంది. ఇది ఈ నెల జ్యోతికి హైలెట్ కాగలదు. అలాగే ప్రతిసారీ ఓ రచయితనో, రచయిత్రినో పరిచయం చేస్తారని ఆశిస్తాం.

'ఆత్మసౌందర్యం' జ్ఞాపకాల క్రీనీడలు కథలు బాగున్నాయి. వూహలెంత చిత్రంగా వుంటాయో, వాస్తవంలో ఎలా మారతయో చక్కగా చూపించారు రచయితలు.

సత్ సాహిత్యానికి జ్యోతి ఉత్తమ వేదికని నిరూపించారు.

—గోపి-చంద్-శేఖర్, విజయవాడ-4

'జ్యోతి', ఆగస్ట్ సంచిక చదివాము మంగళ, సుందరి పాత్రలను అద్భుతముగా రూపొందిస్తున్న రచయిత్రులకు నా అభినందనలు. మైగాడ్! చూశారా రెండు 'సీరియల్సే' అని పొరపడ్డాను మిష్టర్ సంపత్‌గారిని, మరిచాను. మంచి నవల నందిస్తున్న మాదిరెడ్డి సులోచనగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. "ప్రియ బాంధవి"గారి 'అమ్మడూ-కళ్ళజోడు' చదివి, బాగా నవ్వుకొన్నాము. డి. కామేశ్వరిగారి, 'వివాహబంధాలు' చదివాక, 3 రూ॥ల "జ్యోతి" తక్కువ ఖరీదనిపించింది.మా అభిరుచుల కనుగుణంగా ప్రతీ నెల, ఇంత త్వరలోనే ముద్దుగా మూడు సీరియల్స్ (ఓహం ఏది ముందు చదవాలా అన్న ఆత్రత, మూడు ఒకేసారి చదవాలన్న అత్యాశ) మరెన్నో కథలు, సినిమా విశేషాలతో, 'జ్యోతి'ని నవవధువులా అలంకరించి, మా కందచేస్తున్న, మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపకుండా ఎలా వుంటాను చెప్పండి.

-కుమారి చింతపల్లి సునీత,హైదరాబాదు-1

మీ పత్రిక ఆగస్టు సంచికలో ప్రత్యేక శీర్షిక క్రింద శ్రీశ్రీ రచనను అందించినందుకు ధన్యవాదములు అమ్మడూ కళ్ళజోడు, ప్రియబాంధవి గారి కథ చాలా ఫన్నీగా ఉంది. అందులో అమ్మడి యొక్క పాట్లు చెప్పనలవి. రెండో చివర రుక్మిణీగారి కథాంతము చాలా బాగుంది

—ప్రభు, రాజమండ్రి.

జ్యోతిలో నవరసాల శ్రీశ్రీ అద్భుత రసం అత్యద్భుతముగా వుంది. మహాకవికి మా అభినందనలు—

—జి.వి. రావ్, ఎన్ యమ్. కృష్ణ, జి. యస్. రావ్, మరియు మిత్రులు, ఉప్పలూరు.

"నవరసాల శ్రీశ్రీ" శీర్షిక ప్రారంభించిన జ్యోతి తెలుగు సాహిత్యానికి తీసుకురావాలి ఖ్యాతి. ఈ క్రింది పద్యం మా (మీ) పత్రిక ద్వారా శ్రీశ్రీగారికి అందజేయండి.

ఆ॥వె॥ "శిష్యుడుగ తలతులను శ్రీశ్రీకి యిలలోని
నేకలవ్య రీతి నేను ఎపుడు
శోక జలధినతడు శోధించి గెలిచెనే
విశ్వ శోకలీల వినుర శైల"

మంచి శీర్షిక ప్రారంభించిన సంపాదకులకు అభినందనలు

—శైలకుమార్, తిరుపతి

దీపావళి పండుగ శోభను పెంచే

జ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక

అక్టోబరులో

పండుగకు ముందే

మీ చేతుల్లో ఉంటుంది

క్రొత్తగా ప్రవేశపెట్టిన నవరసాల శ్రీశ్రీ శీర్షిక చాలా థ్రిల్లింగ్‌గా వుంది. చందు సోంబాబుగారి 'ఆత్మ సౌందర్యం' ఎక్సలెంట్‌గా వుంది. రుక్మిణిగారి కథ బావుండలేదు. 'ఇంతే సంగతులు'లో పెళ్ళికి ముందు ఊహించుకొనే కలలు పెళ్ళి తర్వాత నిజం కావనే వాస్తవాన్ని చక్కగా తెలియజేసారు 'సూరి' గారు. ప్రియబాంధవి గారి కథ హాస్యంగా ఉన్నా బోర్‌గా ఉంది. వివాహ బంధాలు నవల నేటి సమాజానికి ప్రతిబింబంలా వుంది.

—యన్. సత్యానంద్, బెల్లంపల్లి.

ఈ నెల మీ (మా) పత్రికలో శ్రీశ్రీ గారి కలం నుండి అద్భుత రసంలో వెలువడిన రచన పత్రికకే క్రొత్త వెలుగు. చందు సోంబాబుగారి "ఆత్మ సౌందర్యం" చాలా బాగుంది. అమ్మడూ—కళ్ళజోడు గమ్మత్తయిన రచన 'ఉద్యోగ విజయాలు' మినీ కథ నవ్వు పుట్టించింది డి. కామేశ్వరిగారి "వివాహ బంధాలు"లో శ్రీధర్, విజయల పాత్ర చిత్రీకరణ సహజంగా వుంది.

—నూగూరు విద్యాసాగర్, ధర్మపురి.

ఆగస్ట్ '76 జ్యోతి చదివాను. 'అమ్మడూ-కళ్ళజోడూ,' 'ఇంతే సంగ సంగతులు' కథలు రెండూ నాకు బాగా నచ్చాయి. ఈ సంచికలో (అందించిన) డి. కామేశ్వరిగారి 'వివాహ బంధాలు' (పూర్తి) నవల పాఠకులకు ఒక మేలి ముత్యం. 'విజయ'లాంటి స్త్రీల అవసరం మనకు ఎంతైనా ఉంది ఈ నవలను అంతర్జాతీయ మహిళా సం॥లో అందించి వుంటే ఇంకా బావుండేది. చక్కని కారూనూ. బిగువైన [illegible]

స్తున్న ఉత్తమ పత్రిక 'జ్యోతి'కి నా అభినందనలు.

—వి.జె. స్వామి, పి ఎస్సి, భువనేశ్వర్-1

ఆగస్టు నెల "జ్యోతి"లో నవల రాసిన డి. కామేశ్వరి గారికి నా హృదయపూర్వక అభినందనలు

నేను సాటి రచయిత్రినే అయినా ఈ కధ, లేదా ఇటువంటి కధరాయాలని మొదలెట్టి కూడా ముగించలేకపోయాను. కారణం ఈ కధలోని అభాగ్యురాలు నా హృదయానికి ఆప్తురాలు కావడమే॥ రాయకుండా ఉండలేక, రాయలేక క్షోభించే నాకు డి. కామేశ్వరిగారు రాసిన "వివాహ బంధాలు" ఎంతో 'రిలీఫ్' నిచ్చింది నేను చెయ్యలేనిపని ఆవిడ చేశారు

అసలు ఆ ముఖ చిత్రమే కధను పట్టియిచ్చింది. ఒకే నవలలో రెండు అమాయక ప్రాణుల, రెండు ప్రచండ రాక్షసుల మనస్తత్వాలను విపులంగా చూపించారు. నాలాగే ఆవిడ కూడా ఆప్తుల అనుభవాల్ని ఆవేదనసీ, మనస్సులో ఇముడ్చుకోలేక, ఈ నవల రూపంలో పైకి వెదజల్లి తేలిక పడ్డారనుకుంటా॥

ఏది ఏమైనా ఆఖర్న విజయచేత చెప్పించిన మాటలు ప్రతి మగాడూ జీవితం అంతా జ్ఞాపకం పెట్టుకుంటే చితికిపోయిన స్త్రీ హృదయాలు, చివికిపోయిన సంసారాలూ మచ్చుకైనా ఉండవ్. ఈ మధ్య కాలంలో 'జ్యోతి'యే కాదు మరి ఏ ఇతర పత్రికా కూడా ఇంత మంచి నవలను ప్రచురించిన గుర్తులేదు.

హేట్సాఫ్ టు "జ్యోతి."

—కల్లూరి శ్రీదేవి, కాకినాడ.

మహాకవి శ్రీశ్రీ రచనల ప్రత్యేక శీర్షిక !



నవరసాల శ్రీశ్రీ

నింపాదిగా కోపం చెయ్యి!

నీకు తెలియదా నాయనా, అసలు కోపం అనేదే మహా చెడ్డ దుర్గుణం. ఔను. నువ్వడుగుతావని నాకు తెలుసు, చెడ్డ దుర్గుణం ఒకటీ, మంచి దుర్గుణం ఒకటీ ఉంటుందా అని! చెప్పిందేదో చివరంటా వినవయ్యా తప్పులు ఆనక చూపించవచ్చు నువ్విలాగ తొలినుంచీ ప్రశ్నలతోనూ, సందేహాలతోనూ బాధిస్తే నాకు మహాచెడ్డ కోపం వస్తుంది జాగ్రత్త! ఉన్న కోపం అంతా ఒక్కసారి ఒలకబోసేస్తే తలంటి స్నానం చేసినంత హాయిగా ఉంటుంది కొంతమందికి' నేను మాత్రం వాళ్ళ కోవకి చెందినవాణ్ణి కాను'

ఆఁ' ఏమని అడిగావు? చెడ్డ దుర్గుణం ఒకటీ, మంచి దుర్గుణం ఒకటీ ఉంటుందా అని కదూ' ఉంటాయి నాయనా ఉంటాయి. కోపం చెయ్యడం చెడ్డ దుర్గుణం నింపాదిగా కోపం చెయ్యడం మంచి దుర్గుణం. నీ కెవరిమీదైనా కోపం వచ్చిందనుకో! వెంటనే వాణ్ని చెడామడా తిట్టేస్తే నీ కోపం చల్లారిపోతుందనుకుంటావు. అదే పొరపాటు'! పట్టరాని కోపం వచ్చినప్పుడు మెదడులోనూ, గుండెల్లోనూ, ఆ మాటకొస్తే శరీరం అంతటా రక్తం ప్రకోపిస్తుందన్న సంగతి సైన్సు చదువుకున్నవాడివి నీకు వేరే చెప్పనక్కరలేదు. అప్పుడే నిదానం అవసరం. అప్పుడు నువ్వేం చెయ్యాలి. ఒక్కసారి కళ్ళు మూసుకుని ఒకటీ, రెండూ మూడూ నాలుగూ అంటూ కనీసం ఇరవై దాకా లెక్కపెట్టాలి అలా లెక్కపెట్టడంలో కూడా తొందరపాటు కూడదు. పరుగెత్తి పాలు తాగడం సామెత నీకు తెలుసుగా — అయితే నిలబడి నీళ్ళు తాగమని మాత్రం నేను సిఫారసు చెయ్యను. తప్పకుండా పాలే తాగు. ఆ తాగేదేదో నిలబడి నిదానంగా తాగమనే నేననేది. నింపాదిగా కోపం చెయ్యడం కూడా ఇటువంటిదే!

ఈ నెల 'రౌద్ర' రసం!

ఏమన్నావ్? ఆహా! ఏదీ మళ్ళీ అను! బాగా చెప్పేవోయ్! అవును! నువ్వన్నట్టు, మనం అందరమూ కోపమనేదే లేకుండా చేసుకొంటే ఈ లోకం ఎంత రమణీయంగా ఉండేది! కానీ నువ్వు ఉత్త ఆదర్శాలు మాటాడుచున్నావు!

ఇవాళ కాకుంటే రేపయినా ఆచరణ సాధ్యంకాని ఆదర్శానికి విలువలేదు నాయనా! లోకమాన్య బాలగంగాధర తిలక్ "స్వరాజ్యం నా జన్మహక్కు! దీన్ని సాధించి తీరుతాను" అన్నాడు. అప్పటికది అందుకోవడానికి సాధ్యంకాని ఆదర్శమే! అప్పటికి నువ్వేకాదు, మీ నాన్నకూడా పుట్టలేదనుకుంటాను. అయినా చరిత్ర గ్రంధాలలో నువ్వు చదువుకున్నావుగా లోకమాన్యుని ఆదర్శం గురించి! ఆ రోజుల్లో అసాధ్యంగా కనిపించిన ఆదర్శం ఈనాడు యదార్ధమయింది. కోపమనేది ఎక్కడా ఎప్పుడూ కనిపించకుండా చెయ్యాలనే నీ ఆదర్శం ఎప్పటికీ అందుకోరాని ఆదర్శంగానే మిగిలిపోతుంది. ప్రపంచంలో, కనీసం ఈ భారతదేశంలో ఎవ్వరూ తాగకుండా ఉంటే, భూలోకమంతా, కనీసం మన దేశమంతా ఒక స్వర్గధామంగా మారిపోతుందని భ్రమపడేవాళ్ళు చాలామంది ఉన్నారు. మనదేశంలోనే కాదు ఇతర దేశాల్లో కూడా! నీకే నియంతృత్వాధికారం వచ్చి, కోపాన్ని నిషేధించాలని ఒక చట్టం జారీ చేశావనుకో, అందుకు తగిన పందలాది బందోబస్తులు చెయ్యగల శక్తి నీకుందనుకో! అంతమాత్రంచేత కోపం తుడిచి పెట్టుకుపోతుందా? అందుకే చెబుతున్నాను నింపాదిగా కోపం చెయ్యి అని? మితం ఉండాలి బాబూ! మద్యపానానికైనా, కోపానికైనా, కుటుంబ నియంత్రణకైనా!

జనాభా పెరుగుదల సమస్య ఉంది చూడూ! దీనికి శాశ్వత బ్రహ్మచర్యం పరిష్కార మార్గం అంటావా? ఇందునిమిత్తం శాశ్వత బ్రహ్మచర్య చట్టాన్ని ప్రవేశపెడతావా? అహ! నువ్వంటే నువ్వని కాదు. అలాంటి అనాలోచితమైన పని నువ్వు చెయ్యవులే! కానీ, కోపాన్ని సంపూర్ణంగా తుడిచిపెట్టాలని ఇందాకా నువ్వన్నావే, అది నిజంగా జరిగే పనేనా? ఆ మాటన్నందుకు నీమీద నాకు చాలా కోపం వచ్చింది. మనవాళ్ళు బోధించే నీతులన్నీ నూటికి నూరుపాళ్ళు నేతిబీరకాయలే! నేల విడిచి సాములే! "సత్యం వద" అన్నారు. మనవాళ్ళే కాదు, ప్రపంచంలోని గొప్ప గొప్ప వాళ్ళంతా ఆ మాటే అన్నారు. కాని నిజం ప్రక్కనే నీడలాగా అబద్ధం వెంటబడుతూనే ఉంది కదా! మళ్ళీ నిజం చెప్పమని ఏ నోటితో అన్నారో, వాళ్ళే ఆ నోటితోనే "వెయ్యి అబద్ధాలు చెప్పి అయినా ఒక ఇల్లు నిలబెట్టా"లన్నారు. కాబట్టి తప్పకుండా కోపం చెయ్యి! కోపం తెచ్చుకోవడానికి ఈ లోకంలో ఎన్నో కారణాలున్నాయి. ఔను చాలా బాగా చెప్పావు. చుట్టూ ఉన్న ఈ సమాజ వ్యవస్థను చూస్తూ ఉంటే కోపం కాక మక్కువ పుట్టుకొస్తుందా? కొంత కొంత మంది మనుష్యులు నిర్లజ్జగా మన కళ్ళయెదుటనే చేస్తున్న పనులు చూస్తూ ఉంటే ఒళ్ళు

మండుతుందా మండదా? నిజమేనోయ్! అటువంటి వాళ్ళనే ఈ సంఘం అత్యధికంగా గౌరవిస్తోంది. తెలిసో తెలియకో అందరం ఆ సన్మాన సభల్లో పాల్గొంటున్నాం పండుగలు చేసుకుంటున్నాం. మన పత్రికలన్నీ పతాక శీర్షికలతో ఈ సభలకు ప్రాముఖ్యం ఇస్తున్నాయి. అవి చదివి ఆనందించాలంటావా? ఆగ్రహించాలంటావా? తప్పకుండా ఆగ్రహించవలసిందే కానీ నిదానంగా! నింపాదిగా!

ఒళ్ళు తెలియని ఆగ్రహావేశాన్ని నిగ్రహించుకోవడం కష్టమే మరి' అక్కడే ఉందంటాను మనిషికీ పశువుకీ తేడా' అనేక విషయాలలో మనకీ, తదితర జంతుజాలానికీ భేదం ఏమీలేదు. సాధు జంతువులకి కూడా కోపం వచ్చేసిందంటే అది పూర్తిగా తగ్గేదాకా ఎవరు చేసేదీ ఏమీ లేదు. మనుషుల్లో కూడా అత్యధిక సంఖ్యాకులు రెండు కాళ్ళమీద నడుస్తున్నా, ఏదో ఒక భాష మాటాడుతున్నా ఆవేశాలు వచ్చినపుడు పశువుల్లాగే ప్రవర్తిస్తారు. అందులోనూ' కొందరికి ముక్కు మీదనే ఉంటుంది కోపం. అందుకే చెబుతున్నాను, నింపాదిగా కోపం చెయ్యండర్రా అని! అయినా వాళ్ళు అడుగడుగునా తమ జంతు ప్రవృత్తినే జ్ఞాపకం చేస్తూ ఉంటారు.

కోపం అనే ఈ చెడ్డదుర్గుణానికి లింగభేదమూలేదు. వయోభేదమూ లేదు. అంటే ఆడవాళ్ళకీ కోపం వస్తుంది. మగవాళ్ళకీ కోపంవస్తుంది. చిన్నవాళ్ళకీ వస్తూంది, పెద్దవాళ్ళకీ వస్తుంది. ఆఁ! బాగానే అన్నావోయ్. గొప్పవాళ్ళకీ కోపం వస్తుంది. పేదవాళ్ళకీ వస్తూంది. ఆర్థిక తారతమ్యాలు కూడా ఆగ్రహావేశానికి ఆటంకాలు కావన్నమాట. నిజమే కానీ మనకో సామెత ఉంది విన్నావా? పేదల కోపం పెదవికి చేటని' అయితే పేదవాళ్ళు మాత్రం నిదానంగా కోపం చేస్తారా? ఒక బీదవాడి పెళ్ళాం ఉందనుకో! ఆవిడకు మొగుడి మీద కోపంవస్తే చెళ్ళుచెళ్ళుమని చేతి బిడ్డడిని బాదేస్తుంది. అక్కడే నిదానం చూపించడం అవసరం అంటాను. అత్త మీద కోపం దుత్తమీద చూపిస్తే ఏమవుతుంది. అందుకే అలాంటి సమయాలకు ఇరవైదాకా లెక్కపెట్టాలనే సూత్రాన్ని ప్రతిపాదించాను. ఇరవయ్యే అనేమిటి? వందదాకా కూడా లెక్కపెడుతూ పోకూడదా అని అడుగుతున్నావా? ఇక్కడ సహా మితం తప్పిపోయావోయ్ కుర్రనాయనా' ఔను మరి, ఏం చెయ్యడం' నీ వయస్సు అలాంటిది. పడుచు రక్తం పరుగులు తీస్తోంది. వందేమిటి లక్షదాకా లెక్కపెట్టమంటావు. అది జరిగే పని కాదు నాయనా, ఇరవైతో సరిపెట్టుకో అని ఒక సులభమార్గం చెబుతున్నాను. బహుశా పది లెక్కపెట్టేసరికే కోపం దిగజారిపోవచ్చును. అయినా ఎంతమంది దీన్ని ఆచరణలో పెడతారనేది సందేహాస్పదమే'

ఇందిరాగాంధీ ఇరవైసూత్రాల ప్రణాళిక మంచిదికాదని ఎవరనగలరు? నా మట్టుకు నేను దీన్ని మన జాతీయ రుగ్మతకు అమోఘమైన ఔషధంగా భావిస్తున్నాను. కాని చిత్తశుద్ధితో దీన్ని అంతమంది సేవిస్తే ఈ దేశం ఎంత ఆరోగ్యవంతంగా ఉంటుంది' నింపాదిగా కోపం

చెయ్యి అని నేనెంత మొత్తుకున్నా ఎవరూ నామాట వినడం లేదు. అందుచేత నాకెంత ఆగ్రహం కలిగినా ముందు నా సలహాను నేను పాటించవలసి ఉంది. కాబట్టి కోపాన్ని తగ్గించుకోవడానికి ఇటీవల నేను చేసిన ప్రయత్నాలు కొన్ని ఉదాహరిస్తాను.

ఈ సమాజం మీద నాకెంత కోపం ఉందో నీకు తెలుసుగా! ఇది వరకు ఈ వ్యవస్థను ఎంత భయంకరంగా తిడుతూ ఉండే వాణ్నో అదికూడా నీకు తెలుసుగా? ఆ ఉపన్యాసాలన్నీ ఇప్పుడు బాగా తగ్గించేశాను నా మీద కిట్టనివాళ్ళు ఇందుకు ఎమర్జెన్సీ కారణం అంటారు అలాంటి వాళ్ళతో నేను వాగ్వాదానికి దిగ దలచుకోలేదు. ఏఎమర్జెన్సీ కూడా గట్టిగా అరవకుండా నన్ను ఆటంకపరచలేదు. అయినా ఇటీవల నేనెందుకు అరవడం మానేశాను? ఇతరులకు చెప్పే ముందు నేనే చెప్పింది, చేసి చూపించాలనే సదుద్దేశంతోనే! నీతులకేం అందరూ బోధిస్తారు. తమదాకా వచ్చేసరికి ఆ నీతులన్నీ గాలికెగిరిపోతాయి.

ఇంకోమారు ఇలాగే ఏమయిందంటే, పబ్లికు లైబ్రరీలో ఒక డిటెక్టివు నవల చదువుకుంటున్నాను. చుట్టూ అంతా రణగొణ ధ్వనిగా ఉంది. లైబ్రరీలో నిశ్శబ్దంగా ఉండాలన్న ప్రాథమిక నియమాన్ని పనికట్టుకుని ఉల్లంఘించడమే తమ వ్యక్తి స్వాతంత్ర్యంగా భావించే వాళ్ళే మన దేశంలో కోకొల్లలు. కథలో నిమగ్నుణ్ణయి ఉండడంవల్ల కొంతసేపుదాకా నా సహ పాఠకుల స్వాతంత్ర్య ప్రియత్వం అంతగా నాకు ఇబ్బంది కలిగించలేదు. సైలెన్సు అని గోడలమీద ఎన్నోచోట్ల కనబడుతున్నా, "సత్యంవద, ధర్మంచర" లాంటి వాట్లలాగే దానికీ ఆచరణయోగ్యత లేకపోయింది. బస్సులో "నో స్మోకింగ్" అని యెదురుగుండా ఉన్నా చుట్ట కాలుస్తున్న ఒకాయన సుభాషితం ఇక్కడ నాకు జ్ఞాపకం వస్తోంది. "పొగ తాగకూడదని అక్కడ స్పష్టంగా రాసి ఉంటే మీరెందుకు చుట్టకాలుస్తున్నా"రని ఆయన్ని అడిగేను. "ఆఁ ఏముంది పోనిద్దురూ. ఎవరికి తోచింది వాళ్ళు రాసుకుంటారు. "నేడే చూడండి మా సినిమాను" అని ఎన్నిచోట్ల మనం చదవడం లేదు అలాగని ఆ ప్రకారం మనం చేస్తున్నామా? అలాగే ఇది కూడా' అని ఘాటుగా ఒక పీల్పు పీల్చి నా మొహంమీదనే పొగ అంతా వదిలేడు

మళ్ళీ లైబ్రరీలోనికి వద్దాం రణగొణ ధ్వని అనేది మన గ్రంథాలయాలన్నిటిలోనూ ఒక సర్వసాధారణ పరిస్థితి. అయితే, నా డిటెక్టివు కథ మంచి రసకందాయపు పట్టులోనికి ప్రవేశించే సరికి హాలులో అసాధారణ పరిస్థితి ఏర్పడింది, దాన్ని ఎలా వర్ణిస్తే బోధపడ్తుంది నీకు? ఆఁ! నువ్వు చాలా క్రైం పిక్చర్లు చూశావుకదూ? అయిదేసి వందల అడుగులకి ఒక క్లైయిమాక్సూ, దానికనుగుణంగా నేపథ్య సంగీతమూ వినే వుంటావు. సంగీతం కాదులే సంక్షోభం Thanks సరి అయిన మాట అందించినందుకు కృతజ్ఞుణ్ని. అచ్చం అలాంటి సంక్షోభమే అక్కడ ఏర్పడింది. నాలో అగ్నిపర్వతాలు బ్రద్దలయినట్లు ఆగ్రహం

చెలరేగింది. కథానాయకుడి చేతిలో ఉన్నట్లు ఆ సమయంలో నా చేతిలో కూడా ఒక రివాల్వరు ఉంటే ఔను లేకపోవ డం మంచి పనే అయింది. ఉంటేనా ఎంత జనాభాను తగ్గించేవాణ్నో. కాని నాకా అదృష్టం లేకపోయింది.

అప్పుడు నాకు జ్ఞాపకం వచ్చింది. నింపాదిగా కోపం చెయ్యి అనే నీతిబోధ. నాలోని అగ్నిపర్వతాలను అదుపులోనికి తెచ్చుకున్నాను మనస్సులోనే ఒకటి, రెండు, మూడు అంటూ ఒక మహా మంత్రం జపించాను వెంటనే బాత్రూం లోనికి వెళ్ళవలసిన అవసరం కలిగింది.

బాత్రూంలో ఒక సిగరెట్టు వెలిగిం చాను అయినా అసాధారణ పరిస్థితి నన్ను వెంటాడుతూనే వుంది. నా కోపాన్ని ఆ పరిస్థితి మీదనుంచి సిగరెట్టుమీదకు మళ్ళిం చాను. ఆ విధంగా నాకు కొంత మన శ్శాంతి కలిగింది.

మళ్ళీ లైబ్రరీలోనికి వెళ్ళాను. నా నవలగాని, చుట్టూ వున్న వాతావరణం లోని అసాధారణ పరిస్థితిగాని అంత మయేటట్టు కనిపించలేదు. నా కోపం మాత్రం చల్లారింది. చూశావా! నింపాదిగా కోపం చెయ్యడంలో ఎంత సదుపాయం ఉందో.

ఈ సూక్ష్మ రహస్యం తెలియక ఎందుకందరూ చీటికీ మాటికీ చిర్రూ బుర్రూ మంటారో? ఈ విషయంలో మనం పశువులం కామనీ, మనుష్యులమనీ తెలుసుకోవడానికి ఎంతకాలం పడుతుందో! అందుకే మన అలంకారికులు రౌద్రాన్ని ఒక రసంగా పరిగణించారనుకుంటాను. వేణీసంహార నాటకంలో భీముడు ఈ రసాన్నే పోషిస్తాడు. ఆ పోషించడంలో కూడా ఎంత ఔచిత్యం ఉంది! తనలో ఎన్ని టన్నుల రౌద్రావేశం వున్నా ఎంత నిగ్రహం చూపిస్తాడు. ఉత్తమ సాహి త్యంలో ఎక్కడా, ఎప్పుడూ ఏ రసమూ మోతాదును మించిపోదు వాస్తవం అనే భ్రాంతిని కలిగించేదే కళ

ఇంత చేసినా క్రోధాన్ని మనవాళ్ళు అరిషడ్వర్గాలలో ఒకటిగా చేసి, కామ క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యాల జాబితాలో దీనికి రెండోస్థానం ఇచ్చారు. మానవుని ఆరుగురు అంతశ్శత్రువులలో కోపానికొక ప్రముఖస్థానమే ఉంది. బహి రంగ శతృవులతో పోరాడే పద్ధతివేరు. అక్కడ నింపాదిగా పోరాడడమనే ప్రశ్న లేదు. అంతరంగ శత్రువుతో, అందులోకీ క్రోధంలాంటి భయంకర శత్రువుతో పోరాడవలసి వచ్చినపుడు నింపాదిగా కోపం చెయ్యి అనే సూత్రం పాటిస్తే నిశ్చయంగా నీకు విజయం చేకూరు తుంది.

(ఆకాశవాణి సౌజన్యంతో) ★

గత సంచికలో ఫోటో వ్యాఖ్యానం పోటీలో బహుమతి పొందిన వ్యాఖ్యానం.

ఒకటే హృదయం కోసము
ఇరువురి పోటీదోషము
అయినా తప్పని సరసము
బ్రతుకు తెరువుకో వేషము

వ్యాఖ్యానం పంపినవారు జి వి. కామేశ్వరరావు, హైదరాబాదు. బహుమతి రూ. 20/- పంపిస్తున్నాము.

భూమి గుండ్రంగా వుందా,
చతురస్రంగా వుందా?

అభ్యుదయ వాదులు భూమి గుండ్రంగా వుందన్నారు.
సంఘ వ్యతిరేఖ శక్తులు చతురస్రంగా వుందన్నారు.
ఎవరి మాట నమ్మేది మనం!

ఇంతలో 20 సూత్రాల పథకం వచ్చి రూపం ఎలావున్నా భూమిమీద హక్కు, అనుభవమూ అందరికీ వుండాలన్నది.

భూస్వాములనీ, భూమిలేని పేదలనీ వ్యత్యాసం యిక తగ్గిపోతుంది. మన రాష్ట్రంలో భూసంస్కరణల ఉద్యమం వేగంగా జరుగుతున్నది. ఇప్పటికే 22 లక్షల ఎకరాలు మిగులు భూమి పేదవారికి పంచారు.

దేశంలో అదనంగా 50 లక్షల హెక్టార్ల భూమిని సాగులోకి తేవాలని ప్రధాని ప్రకటించారు. మన రాష్ట్రంలో నీటి పారుదల సౌకర్యాలు విస్తరించి మరో 7 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేసే ప్రయత్నం జరుగుతున్నది.

వ్యవసాయ కార్మికుల కష్టాలు గట్టెక్కాయి. వారే రైతులై పంటలు పండించే శుభదినాలు వచ్చాయి. స్వంత భూమి సేద్యం చేసుకునేందుకు ఋణాలు యిస్తారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తారు.

సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు.

(9/76/ తెలుగు)

అప్పటికి ఫోన్ వదలిపెట్టిన మీనాక్షి తిరిగి వచ్చింది రంగంలోనికి.

"నువ్వు వెళ్ళు సుందరీ, మమ్మీకి నేను చెప్తాను" మీనాక్షిని చూస్తూనే శివరావు కుమార్తెను పంపివేశాడు.

కానీ సుందరి బయట వరండాలో నుండి అంతా వింటూనే వున్నది.

శివరావు నెమ్మదిగా మాట్లాడిన మాటలు విన్పించటంలేదు మీనాక్షి అడుగడుగునా కసురుకోవడం మాత్రమే విన్పిస్తూంది.

"అందుకే నేను 'చీప్'గా స్కూటర్ వద్దన్నాను. మన అమ్మాయికి అసహ్యంగా స్కూటరా॰ మనంత గొప్పవాళ్ళ పిల్లవెంటి రౌడీ వెధవలు పడ్డారంటే "

జరిగిన కధ .

శివరావు సౌమ్యుడు. పై మెరుగులకు కాక వ్యక్తిత్వాలకు విలువనిచ్చే వ్యక్తి. ఆయన భార్య మీనాక్షి అందుకు పూర్తిగా వ్యతిరేకం. వారికున్న ఇద్దరాడ పిల్లలలో పెద్దది ఉమ. గుణాలకు తల్లి పోలిక. తండ్రి గుణాలకు వారసురాలు సుందరి. ఆర్థిక చిక్కులలో ఉన్న గాయక కళాకారుడు సత్యమూర్తికి సాయం చేద్దామనుకున్న సుందరిని కసిరి కొట్టింది మీనాక్షి. మీనాక్షి అభ్యంతరం పెట్టినా సత్యమూర్తికి తన పర్సనల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇచ్చాడు శివరావు. సత్యమూర్తి తల్లికి ఆపరేషన్ కోసం పెద్ద మొత్తం సాయం చేశాడు శివరావు.సత్యమూర్తికి చక్కని బంగళా, ఫోనూ ఏర్పాటు చేశాడు. మీనాక్షికి ఇదేమీ నచ్చడం లేదు శివరావుతో కలసి సత్యమూర్తి ఇంటికి వెళ్ళినప్పుడు, సత్యమూర్తి తల్లి చూపిన ఆదరభావమూ, ఆ తల్లీ కొడుకుల మధ్యగల అనుబంధమూ చూసి ముచ్చటపడింది సుందరి. సుందరి ఒంటరిగా స్కూటరుపై వెళుతుండగా అల్లరి చేయబోయిన రౌడీలను దండించి ఆమెను కాపాడుతాడు సత్యమూర్తి సత్యమూర్తివైపు మరింత ఆకర్షితురాలవుతుంది సుందరి. సత్యమూర్తితో షాపింగుకు వెళ్ళినందుకు సుందరిని నిలదీసింది తల్లి

మధ్యలోనే ఆమె వాగ్ధాటిని ఆపాడు శివరావు తన మాటలతో. "మనం, మన అంతస్థూ పని చేయని క్షణాలు కొన్ని వుంటాయిలే. ఇంత సామాన్య విషయానికి నీవు సుందరిని అంత చెంపదెబ్బతో శిక్షించావ్. నీ అంతా ఎదిగిన కూతురికి అదేనా సత్కారం?"

"అదే మరి! చీర కడితే నా అంతా కన్పించదూ? కూతుళ్ళే యింతంత వుంటే ఇక తల్లికెంత వయసో అనుకుంటారు. యాభైపైన అంచనా వేస్తారు నన్ను."

"నిజమే కదా? తప్పేదేముంది? యాభై దాటాం. అరవయ్యో పడి వచ్చిందన్న

మాట మనకి!"

"ఇంతకీ ఏమంటారు," తీక్షణంగా అడిగింది. "ఉమ శంకర్‌తో స్నేహం చేయకూడదన్నారు—సుందరి నిలా వెనకేసుకొస్తున్నారేం? మీ అమ్మ పేదింటిదని కదూ?"

"మీనా! ఎందుకీ అనవసర గొడవ? చక్కగా మనకు ఇద్దరు చక్కటి అమ్మాయిల నిచ్చాడు భగవంతుడు. వాళ్ళిద్దరి జీవితాలూ బాగుండాలని కోరుకుందాం. చేతనైనంతా తీర్చిదిద్దుదాం. లేనిపోని గొడవలతో ఎందుకు బాధపడతావ్? వెళ్ళు. రెస్ట్ తీసుకో. చాలా అలసిపోయావ్ అన్నట్టు పార్టీ నచ్చిందా మీ మిసెస్ వెంకటేష్‌కు? సంతోషించిందా?"

మీనాక్షిలో ఈ ప్రస్తావన కొంత అప్రసన్నతను తగ్గించింది. "ఆఁ. చాలా సంతోషించింది ఎల్లుండే కుమార్ వెళ్ళేది. ఆరోజు మనల్ని భోజనానికి పిలిచింది."

"అరె. ఎలాగా? నేను వూళ్ళో వుండనే. పోనీలే మీరు వెళ్ళండి."

"అలాగే, అన్నట్టు మళ్ళీ రేపు మరచిపోతాను. నాకు షాపింగ్ వున్నది. రేపు ఓ పదివేలు కావాలి."

"అలాగే." అనక తప్పలేదు శివరావుకు. "చూడూ, సుందరిని పాపం అట్టే కోప్పడకు. చిన్నబుచ్చుకుంటుంది. కాలేజీలో పదిమందీ అమ్మమ్మ వేషంలా వున్నదని గేలి చేశారంటే తానే మానేస్తుంది. ఒక్కో వ్యక్తికి ఒక్కో సరదా. అంతే. ఎందుకూ దండించడం?"

"అలాగే లెండి."

రేపు పదివేల షాపింగ్‌కు ఏ అభ్యంతరం చెప్పకుండా ఒప్పుకున్నాడు, ఈనాటి విందుకు లెక్కలు అడగడంలేదు. ఈ సంతోషంలో మీనాక్షి సుందరిని క్షమించిందో లేదో కానీ తాత్కాలికంగా విస్మరించింది.

ఇంత త్వరగా ఉరుములూ, మెరుపులూ, తుఫానూ అణగిపోతాయని ఆశించని —ఊహించని సుందరి తేలికగా గుండె సవరించుకున్నది.

13

"హల్లో ఉమా! నీ క్రొత్తకారు వచ్చేసిందేమిటి?" కారునూ ఉమను మార్చి మార్చి చూస్తూ అడిగాడు తన కారునూ ఆ ప్రక్కనే పార్కు చేస్తూ.


"ఆఁ. మా మమ్మీ కొనిచ్చింది" సగర్వంగా చెప్పింది ఉమ.

"ఏ సందర్భంలో?"

"సందర్భం ఎందుకూ? నా క్కావాలన్నాను. ఇచ్చింది. అంతే."

"ఏమిటలా డల్‌గా వున్నావ్?" తనను నఖశిఖ పర్యంతం చూస్తూన్న శంకర్ చూపులు చాలా క్రొత్తగా వుండి కలవరపెడుతూండగా కనులు వాల్చుకున్నది ఉమ.

"కుమార్ వెళ్ళిపోయాడనా?"



మనసున కుమార్ తలపులు రేగిన ఉమకు ఆ సంఘటనలు మనసున మెదల సాగాయి,

ఆ నాడు కుమార్ విదేశాలకు వెళ్తూన్న రోజున తనను ట్రిమ్‌గా ముస్తాబుచేసి వెంటబెట్టుకు వెళ్ళింది మమ్మీ.

విందు చాలా పరిమితంగా—ఈ రెండు కుటుంబాలవారికే అన్నట్లుగా వున్నది. శివరావు రానేలేదు.

ఇక మిగిలిన ముగ్గురు పెద్దలూ భోజనానంతరం కబుర్లలో పడగానే కుమార్ మీనాక్షిని ఉద్దేశించి అడిగాడు "ఆంటీ, నేనూ ఉమా కొంతసేపు అలా తిరిగి వస్తాం" అన్నాడు అనుమతిని కోరుతున్నట్లుగా.

"ఓ! వెళ్ళిరండి" మీనాక్షి ఆనందంగా అంగీకరించింది.

"ఇద్దరికీ బాగా స్నేహమైంది " అన్నది మిసెస్ వెంకటేష్ మీనాక్షితో నవ్వుతూ.

మీనాక్షి కూడా ఆనందం వ్యక్తం చేసింది. "అదే నేనూ చూస్తున్నాను. ఎందరో వస్తున్నారు ఉమను తమ కోడలిగా చేసుకుంటామని. కాని నాకీ పాత పద్ధతులు ఇష్టంలేదు. ఉమ తనంత తానే నచ్చిన వరుణ్ణి నిశ్చయించుకోవాలని నా అభిప్రాయం."

విషపు నవ్వు నవ్వింది మిసెస్ వెంకటేష్.

"మీరు అదృష్టవంతులు. మీ పిల్లల్ని అతి నాగరికంగా పెంచడం నాకు

నచ్చింది. నా అభిప్రాయాలు అవే సుమండీ. వరుడూ, వధువూ ఇద్దరూ ఒకర్నొకరు అర్ధం చేసుకోవాలి."

* * *

"పిక్చర్ చూద్దామా ఉమా!" అడిగాడు కుమార్ దారిలో.

"ఎందుకులే, మళ్ళీ ఏడాదిగ్గానీ కల్సుకోం. ఈ కాస్త టైమూ పిక్చర్ హాల్లో వేస్ట్ చేసుకోవడ మెందుకు?" అన్నాడు తిరిగే తానే.

"ఔను. ఎక్కడైనా హాయిగా కబుర్లు చెప్పుకుందాం."

"అన్నట్టు ఊరి చివర మా గార్డెన్ చూశావా నువ్వెప్పుడైనా?"

"లేదు. మాకూ వున్నాయి కానీ మా మమ్మీ డాడీ వెళ్తారు. నా కంత ఇంట్రెస్ట్ లేదు."

"నాతో వస్తే ఇంటరెస్టింగ్‌గానే వుంటుంది. ఈ టైములో ఎవరూ ఉండరు. హాయిగా ప్రశాంతంగా వుంటుంది."

కారును చూస్తూనే కాపలావాడు పరుగున వచ్చి గేటు తెరిచాడు

కుమార్ ఏదో చెప్పి వాడిచేతిలో పది నోటు వుంచాడు. వాడు సలాం కొట్టి వెళ్ళిపోయాడు

అంతవరకూ మేఘావృతమైవున్న ఆకాశం ఒక్కసారిగా వర్షించ నారంభించింది.

ఆ తోట మధ్యనున్న చిన్న బంగళాలోనికి పరుగుతీశారు ఇద్దరూ

చక్కటి వాతావరణం. ఏకాంతం. తాము కాబోయే భార్యాభర్తల మనుకుంటూన్న పరువపు జంట.

హద్దుపద్దులూ, భయభక్తులూ లేకుండానే పెరిగిన మనుషులు.

రెండుగంటల కాలం ధారాపాతంగా కురిసిన వాన కారణంగా ఆ చిన్న ఇంటిలో బందీలైన ఆ తరుణ వయస్కులు బయటిప్రపంచాన్ని సర్వాన్నీ విస్మరించారు.

* * *

ప్రస్తుతం శంకర్‌తో మాట్లాడ్తూన్న ఉమకు కుమార్‌తోడి అనుభవాలు గుర్తుకు వచ్చాయి.

అప్పటికప్పుడు ఆమె కనులలో ప్రవేశించిన నూతన కాంతినీ, బుగ్గలలో నిండిన అరుణిమనూ పసిగట్టాడు శంకర్.

ఇటీవల తనతో తిరగడం మాని ఆమె కుమార్‌తో ఎక్కువ స్నేహం చేస్తూండడం అతడికి బాధా కారణమై పరిణమించినా పైకిమాత్రం తొణకలేదు.

"కుమార్‌నుంచి ఉత్తరా లొస్తున్నాయా?"

"ఇంకా ఏమీ లేదు."

"అరె!" ఆశ్చర్యం ప్రకటించి అంతలోనే అదొక మాదిరిగా నవ్వేశాడు.

"అక్కడ క్రొత్త క్రొత్త స్నేహాలతో మనం గుర్తుంటామా?"

ఈమాట నిజమేననిపించిన ఉమ వదనంలో దీనత్వం కన్పట్టింది.

యువతులకు వల వేయటంలో అతి నేర్పరి శంకర్.

"క్రొత్త సినిమా చూద్దాం వస్తావా?"

"ఎక్కడ? అన్నీ చూసేశాం."

"నువ్వు ఎప్పుడూ చూడనిదన్నానుగా?"

"సస్పెన్స్ కాబోలు!"

"ఆఁ."

"పద."

"ఇదేమిటీ ఇక్కడ కొచ్చాం?" కారు ఒక చిన్న బిల్డింగ్ ముంగు ఆగుతూండగానే ఆశ్చర్యంగా అడిగింది ఉమ. "ఇది థియేటర్ కాదే?"

శంకర్ ఆకర్షణీయంగా నవ్వాడు. "థియేటర్లలో అందరూ చూసేవి మాత్రమే. కేవలం మనలాంటి హై సొసైటీ వారు మాత్రమే చూడగల హై క్లాస్ ఫిల్మ్స్ ఇక్కడ ప్రదర్శిస్తాను."

ఉమ ప్రశ్నార్థకంగా చూచింది

"మీ అమ్మా నాన్నా మా అమ్మా నాన్నా. వారి మిత్రబృందం అందరూ ప్రస్తుతం కైలాసం ఇంట్లో పార్టీలో మునిగి వున్నారు, తెలుసా నీకు?"

"ఆఁ. అది కేవలం పెద్దవాళ్ళ పార్టీ అట."

"నాన్సెన్స్! వాళ్ళే పెద్దవాళ్ళు. మన మింకా చిన్న పిల్లలమే?"

"   "

"వాళ్ళిలా పెద్దవాళ్ళ పార్టీ అంటూ వెళ్ళిన రోజల్లా తెల్లవారు ఝాము మూడింటికే ఇళ్ళు జేరుకుంటారు. తెలుసా నీకు?"

"ఔను."

"ఆ పార్టీలనుంచి వాళ్ళు సరాసరి ఇక్కడికొస్తారు 'బ్లూ ఫిల్మ్స్' చూడటానికి వాళ్ళ సరదాలకి ఒక క్లబ్బులాగ అంతా కలసి ఈ బిల్డింగును తీసుకున్నారు!"

"నీకెలా తెల్సు?"

శంకర్ చేయి గర్వంగా మీసం మీదికి పోయింది. "నీలా ఆడపిల్లని కాదగనుక!" అన్నాడు ఉమను పట్టిపట్టి చూస్తూ.

ఉమ కనులు క్రిందికి వాలాయి.

అంతలో మరో నాల్గు కార్లు రావడం, వాటినుండి బిలబిలా కొందరు యువతీ యువకులు దిగడం జరిగింది. అందు ఉమకు తెలిసిన వారూ వున్నారు.

పలకరింపులు అయ్యాయి.

"కైలాసం ఇంట పార్టీ ముగిశాక అర్ధరాత్రి మన పెద్దవాళ్ళంతా ఇక్కడ

కొస్తారు. ఈలోగా మనకోసం ఓ 'షో' అరేంజ్ చేశాం మేమంతా కలసి," శంకర్ ఉమకు రహస్యంగా చెవిలో చెప్పాడు. "ఎంత మజాగా వుంటుందో నువ్వే చూస్తావ్గా? అయితే ఒకటి. మరెవ్వరికీ చెప్పకూడదు సుమా ఈ రహస్యం?"

ఉమ ప్రక్కనే కూర్చున్నాడు శంకర్.

వచ్చిన యువతీ యువకులంతా అలాగే జంట జంటలుగా సర్దుకున్నారు కుర్చీలలో.

ఆ చిత్రం చూస్తూన్న ఉమకు కుమార్‌తోడి అనుభవం జ్ఞప్తికి వచ్చింది. శంకర్ చేయి మెల్లగా తన భుజంమీదికి రావడం ఆమెకు తెలియనే లేదు.

చిత్రం పూర్తి అయ్యేవఱకూ స్థిరంగా కూర్చోవడమే కష్టమైంది.

"పెద్ద వాళ్ళెవరూ ఇప్పుడప్పుడే ఇల్లు జేరరుగా? మనల్ని అడిగేవాళ్ళెవరు? ఏదైనా హోటల్‌కు వెళ్దామా?" అనడిగిన శంకర్ వెంట మంత్రముగ్ధలా నడిచింది.

14

ఎన్నడూ లేనిది ఈనాడు మీనాక్షి భర్త వద్దకు వచ్చి కూర్చున్నది. ఆమె వెంట మిసెస్ కైలాసం కూడా వున్నది.

"మొన్న మన పార్టీలో ఆ కుఱ్ఱాడి పాటను అంతా తెగ మెచ్చుకుంటున్నారు. అందరూ అతడెవరని అడగడమే" అన్నది మీనాక్షి ఉపోద్ఘాతంగా.

"నిజమేనండీ" శ్రీమతి కైలాసం వంత పాడింది.

"అది అతడితోనే చెప్పి అభినందించితే సంతోషిస్తాడు." గంభీరంగా అన్నాడు శివరావు

"ఏడీ వున్నాడా యిక్కడ?"

"పిలిపిస్తాను."

పది నిముషాలలో హాజరైన సత్యమూర్తి శివరావుకు మామూలుగా అభివాదం చేశాడు. కానీ అక్కడున్న నారీద్వయాన్ని చూచి ఝుడుసుకున్నట్లే పెట్టాడు ముఖాన్ని. ఎలాగో ఆ యిద్దరికీ నమస్కారాలు చేశాడు


హుందాగా తలలు పంకించారు మీనాక్షి మిసెస్ కైలాసం.

"కూర్చో అబ్బాయ్."

మీనాక్షి నుండి యిటువంటి ఆదర వచనం ప్రప్రథమంగా విన్న సత్యమూర్తి ఈ అసాధారణ ఔదార్యమెందులకో తెలియక కళవళ పడుతూ చూశాడు.

"అయ్యో, కూర్చోవోయ్!" మిసెస్ కైలాసం పళ్ళన్నీ బయటపెట్టింది. "హి ఈజె వెరీ స్మార్ట్‌బోయ్! వెరీ హ్యాండ్‌సమ్ ఛాప్! ఈజిట్ నాట్ మిస్టర్ శివరావ్?"

శివరావు కాగితాలు చూచుకోవడం ప్రారంభించాడు. "ఆ రోజు నీ గాత్రం చాలా బాగుందోయ్!" మిసెస్ కైలాసం సత్యమూర్తి దెస తిరిగింది. "మా వారు కూడా ఒకటే అనుకుంటున్నారు చాలా చక్కగా పాడావని."



ఇంత పొగడ్త మీనాక్షికి యిష్టం లేనట్లు ముఖం అసహనంగా మారిపోయింది.

"సత్యమూర్తిని తమ క్రొత్త చిత్రంలో ప్లేబాక్‌కు తీసుకోవాలనుకుంటున్నారు, కైలాసం దంపతులు." అన్నది సూటిగా.

ఇటు శివరావూ, అటు సత్యమూర్తీ కూడా తలలెత్తి విస్మయంగా చూచారు.

"టోన్ టెస్టింగ్ వగైరా వుంటాయిగా, ఓసారి వచ్చి కన్పించవోయ్, ఇవన్నీ ఫార్మాలిటీస్ అనుకో. నీచేత చిత్రంలో పాడించడం ఖాయం."

మిసెస్ కైలాసం అందించుతూన్న అడ్రస్ గల కాగితాన్ని సత్యమూర్తి అందుకో లేదు

"క్షమించండి " అన్నాడు తల వాల్చుకుని. మీనాక్షికి కోపం వచ్చేస్తోంటే, మిసెస్ కైలాసం నోర్ము వెళ్ళబెట్టి చూడసాగింది.

"ఏమిటోయ్? బెట్టుచేస్తున్నావా, నీకు నేను చెప్పినది అర్థం కాలేదా? క్రొత్త సినిమా తీస్తున్నాం. అందులో నిన్ను గాయకుడిగా ప్రేక్షకులకు పరిచయం చేస్తామంటున్నాను. మా ప్రొడక్షన్స్‌కు చాలా ప్రతిష్ఠ వున్నది తెలుసా? ఎందరో రచయితలూ, గాయకులూ, నటులూ మా గేటు బయట క్యూలో పడుంటారు. తెలుసా? ఏదో మా శివరావుగారికి కావలసిన వాడవు కదా అనీ నే నడుగుతున్నానంతే."

సత్యమూర్తి మౌనంగా నేల చూపులు చూస్తున్నాడు.

"మీ పర్మిషన్ కోసం చూస్తున్నాడేమో!" మీనాక్షి భర్తను ఉద్దేశించి అన్న మాటలలో హెచ్చరిక కూడా వున్నది.

"ట్రై యువర్ లక్ సత్యం!" అన్నాడు.

"క్షమించండి బాబుగారూ! నా అదృష్టాన్ని నన్నూ మీరు నిర్ణయించిన ఈ బాట మీదుగానే పయనించనీయండి! మరే ప్రయత్నాలూ మెరమెచ్చులూ నాక్కొద్దు."

"డామ్ ఇన్సల్ట్." శూర్పణఖలాగే అరచింది మిసెస్ కైలాసం. "సిరికి మోకా లొడ్డుతున్నావ్. సినిమాలలో ఛాన్సులంటే మాటలనుకున్నావా? నీ బోటివాడు దొరక్క వచ్చామనుకోకు."

"తిండీ గుడ్డా లేనివాడికి నేడు అవన్నీ వచ్చాయి మా దయవల్ల. మా మాటే వినకుండా కళ్ళు నెత్తికెక్కాయి, నన్నెదిరించడమంటే ఏమిటనుకున్నావ్?" మీనాక్షి శివతాండవం ప్రారంభించింది!

"ఎందుకు మీనా ఆ మాటలు? అతడి కిష్టంలేదు. అంతే." శివరావు వారించాడు.

సత్యమూర్తి ధైర్యంగా తలెత్తాడు. నిబ్బరంగా మాట్లాడాడు. "తిండీ గుడ్డా లేనినాడు నేను మీ అందరి గుమ్మాలూ ఎక్కి దిగాను 'ఛీ ఛీ' అన్పించుకున్నాను' నా కష్టాలన్నీ చెప్పి దయదలచి అవకాశ మిమ్మని ప్రాధేయపడితే 'కూనిరాగం తీసే ప్రతివాడూ గాయకుడేనా?' అని హేళన చేసి నౌఖరులచేత నిర్దయగా గెంటించారు మీనాక్షిగారూ. గుర్తున్నదా?"

మిసెస్ కైలాసం దెస తిరిగాడు ఈసారి సత్యమూర్తి. "మీ ఇంట్లో ప్రవేశానికి ఘూర్కా అనుమతించకపోతే బయట రోడ్డుమీద మీ కొఱకు కాచి పెట్టుకు నుండి మీకారుకు అడ్డువచ్చి మరీ ప్రాధేయపడ్డాను, అడుక్కున్నాను! ఒక్కసారి కాదు. మూడుసార్లు!"

జ్ఞాపకం చేసుకుంటూన్న మిసెస్ కైలాసాన్ని చూస్తూ కొన్ని క్షణాలు ఆగాడు.

ఆశ్చర్యంగా వింటున్నాడు శివరావు ఈ నూతన వృత్తాంతాన్ని.


"మీరు విసుక్కున్నా. కసరుకున్నా నా పాట విన్పించాను. 'రోడ్డుమీద పాడుతూ అడుక్కో నాల్గు డబ్బులు రాలతాయి.' అని ఛీత్కరిస్తూ వెళ్ళిపోయారు గుర్తున్నదా?"

మిసెస్ కైలాసం తల వాల్చుకున్నది.

"మీ సలహాను అమలుపరచాను. దైవంలాగా శివరావుగారు ఆదుకున్నారు ఆ నడిరోడ్డుపై అడుక్కుంటూన్న గాయకుడిని! ఒక కళాకారుడు తన కళ ఆధారంగా జీవించలేడని బాగా తెలుసుకున్న నేను నేడు ఆ కళారంగం కొఱకు అర్రులు చాచడం లేదు."

"కమాన్ మిసెస్ కైలాసం," దూకుడుగా వెళ్ళిపోతూన్న మీనాక్షిని అనుసరించింది మిసెస్ కైలాసం, సత్యమూర్తి నొకసారి భస్మంచేసేట్టు చూస్తూ.

సత్యమూర్తి నెమ్మది స్వరాన అన్నాడు శివరావుతో. "క్షమించండి నన్ను. ఏదో ఒక స్థిరమైన బాట దొరికినదనే తృప్తేకాదు— మీవద్ద పనిచేయడం నాకు సుఖం



గానూ ఆనందంగానూ కూడ వున్నది వ్యక్తిగా నన్ను గౌరవించని తావున నేను నిలువలేను. కనీసం సంభోదనలోనైనా మన్ననా గౌరవాలు లేకుండా తమ నౌఖరు నన్నట్టు మాట్లాడేవారి దయాధర్మాలు నా కవసరంలేదు."

నిండైన చిరునగవుతో శివరావు సత్యమూర్తిని ప్రేమగా చూచాడు. "నీ స్వాభిమానం, ఆత్మగౌరవం నాకు నచ్చాయి సత్యం. ఆ విషయం మఱచిపో, నాకేమీ పట్టింపులేదు ఈ విషయంలో, ఆవిడ ఏదో అడిగింది. నువ్వు నీ ఇష్టాయిష్టాలు చెప్పావ్ అంతే. క్షమించటాని కేమున్నది?"

కృతజ్ఞతతో చూచాడు సత్యమూర్తి.

15

హఠాత్తుగా వచ్చిన సుందరిని చూచి ఖంగారు పడిపోయాడు సత్యమూర్తి.

భద్రమ్మ ఆలయానికి వెళ్ళింది.

"ఇదేమిటిలా వచ్చారు?"

అతడి ఖంగారు చూచిన సుందరికి ఆటలు పట్టించాలన్పించింది.

"ఏమిటి? ఎలా వచ్చాను? మామూలుగానే వచ్చానే?" తనను తాను చూచుకున్నది. "మామూలుగానే వున్నానే?"

"అమ్మ లేదు. ఆలయానికి వెళ్ళింది. నే నొక్కడినే వున్నాను" గబ గబ అనేశాడు.

"వస్తారు లెండి. ఈలోగా మనం కబుర్లు చెప్పుకుందాం."

'హతోస్మి' నిస్సహాయంగా చూశాడు.

"ఏమిటది? ఏమిటి చదువుతున్నారు?" అతడి చేతిలోని పుస్తకాన్ని చనువుగా తీసుకున్నది.

శరత్‌బాబు నవల 'విప్రదాసు!'

"మీకు ఈయన రచనలు ఇష్టమా?"

"ఔను."

"నాకూను! పవిత్రమైన ప్రేమను చక్కగా చిత్రీకరిస్తాడు శరత్. కదండీ?"

ఆ ప్రశ్నను విననట్లే తల వాల్చుకూర్చున్నాడు సత్యమూర్తి.

"అన్నట్టు మీకు కాఫీ చేస్తాను" అంటూ లేచి వెళ్ళిపోయాడు.

ఆరోజు సెలవుదినం కావటాన ఇంటివద్ద వున్నాడు. తెల్లని లాల్చీ పైజామాలో అతడి అందం మరింత కొట్టవచ్చినట్లు కన్పిస్తూన్నది.

"అది మీ పని కాదు." అంటూ సుందరి అతడి వెంటనే వెళ్ళింది. "నేను చేస్తాను."

"మీకు అలాంటి పనులు వస్తాయా?" ఆశ్చర్యంగా అడిగాడు.

సుందరి గంభీరంగా మారిపోయింది.

"ఇలాంటి వ్యర్థ ప్రసంగాలతో కాలం వెళ్ళబుచ్చకండి. నేను ఒక ముఖ్యమైన సంగతి మీతో మాట్లాడాలని వచ్చాను."

సత్యమూర్తి గుండె వేగం అధికమైంది.

"మూర్తిగారూ! నే నెప్పుడు మాట్లాడబోయినా అంత గంభీరంగా మారి పోతారు. అంత జుగుప్సాకరంగా అన్పిస్తుందా నా సన్నిధి మీకు?"

ఈ అనుకోని సవాలుకు అతడు విస్మయంగా చూచాడు.

"నాకు మాత్రం మీతో మాట్లాడాలనీ, ఎప్పుడూ మీ ప్రశాంతమైన ఇంట్లో వుండాలనీ వుంటుంది. మీరేమో నన్ను బెబ్బులిని చూచినట్లే చూస్తారు, నాతో స్నేహం మీ కిష్టంలేదా?"

"సుందరీ, మీ మాటలలో ఎన్ని అర్థాలున్నాయో మీకు తెలియడంలేదు. ఎవ రన్నా వింటే బాగుండదు."

"వింటే నాకు భయంలేదు. సూటిగా అడుగుతున్నాను. మీకు నేనంటే ఇష్టమేనా?"


"సుందరీ!" గాభరాగా వారించుతూన్నట్లు అన్నాడు.

"ఆ సంబోధన మీ నోటినుంచి నిత్యం వినాలని తహతహలాడుతున్నాను" అంటూన్న సుందరి కంఠం గాద్గదికమైంది.

అవాక్కుగా నిలబడిపోయాడు సత్యమూర్తి సుందరిని అయోమయంగా చూస్తూ.

"ప్లీజ్. మాట్లాడండీ. అలా చూడవద్దు. నేనంటే మీకు ఇష్టంలేదా?"

"ఏమిటి సుందరిగారూ? ఏం జరిగింది? అంత ఆవేశంలో వున్నారు?"



"సుందరి... గా రు!" అయిష్టంగా అంటూ పళ్ళు కొరుక్కున్నది. "ఆ గారు. నాకు అక్కరలేదు. మీరు నన్ను చనువుగా పిలవాలనీ ."

ఆమె మాట పూర్తి కాకుండానే భద్రమ్మ ప్రవేశించింది.

సుందరి త్వరగా తనను తాను సంబాళించుకుని భద్రమ్మకు నమస్కరిస్తూ అన్నది "కులాసాయేనాండీ?"

భద్రమ్మ చాలా సంతోషించింది సుందరిని చూచి.

"బాగానే వున్నానమ్మా. మరలా వచ్చావే కాదు. అన్నాను రావడమే."

"ఇక వస్తుంటాను లెండి!" అన్నది చిరునగవుతో. "చూశారా, మీ అబ్బాయి గారిని త్వరగా రమ్మంటూంటే 'నీ కోసం కాఫీ చేస్తాను' అంటూ కూర్చున్నారు!" ఫిర్యాదు చేసింది.

"అయ్యో తీసుకెళ్ళమ్మా, వెళ్ళు సత్యం. ఏమిటి పని?"

"మా కారు అవతల వీధిలో ఆగిపోయిందండి. డ్రైవరు లేడు ..కొంచం మీ అబ్బాయిగారు ఏమైనా బాగు చేయగలరేమోనని. ."

"అయ్యయ్యో, వెళ్ళండమ్మా. త్వరగా వెళ్ళండి. వెళ్ళరా అబ్బాయ్." త్వర పెట్టేసింది.

గత్యంతరం లేని సత్యమూర్తి ఆమె వెంట నడిచాడు.

వీధి దాటగానే సుందరి టాక్సీని పిలిచింది.

టాక్సీలో కూర్చున్నాక అడిగాడు సత్యమూర్తి.

"ఎక్కడికి వెళ్తున్నాం?"

"ఎవరూ లేని ఏకాంతం లోనికి!"

"నా కిష్టంలేదు."

"ఔను. చాలా కోపంగా కూడా వుంది, ఔనా?" అంటూ కిలకిలా నవ్వింది.

"కోపం కాదు సుందరీ. మీరెందు కర్థం చేసుకోరు? పైగా అమ్మకు అబద్ధం చెప్పి నా నోరు మూసి నన్ను లాక్కొచ్చారు."

"క్షమించండి. మీమీది ప్రేమ నన్నేం చేస్తోందో నాకే తెలియడంలేదు."

ఒక తావున టాక్సీని ఆపమన్నది.

"ఇక్కడ అంతగా జనం వుండరు" అన్నది పార్కులోనికి దారితీస్తూ.

"సుందరీ, వద్దు. నా మాట విని వెళ్ళిపోండి. ఎవరైనా చూస్తే బాగుండదు. అపార్థాలకు ఆస్కారమిచ్చిన వాళ్ళ మౌతాము."

"అవన్నీ నేనాలోచించనంత తొందర మనిషినే నంటారా?"

ఎవ్వరూ లేని తావు చూచి కూర్చున్నారు ఇద్దరూ.

"నేనెవర్ని? మీరెవరు? ఈ విషయం తెలిస్తే మీ నాన్నగారి ముందు నా బ్రతుకే మౌతుంది? ఆలోచించారా?"

"మా నాన్నగారు నా కోరిక కాదనే భరోసా వున్నది గనుకనే."

"లేదు సుందరీ, మీరు అనుకుంటున్నారు. అంతే. నేను మీవద్ద ఒక నౌఖర్ని."

"సత్యమూర్తిగారూ!" సూటిగా చూస్తూ అడిగింది. "ఒక్కటి చెప్పండి—మీకు నేనంటే అసహ్యమా?"

" . "

"లేదా నాపై అగౌరవమా?"

" .. "

"నే నసలెప్పుడూ మీ గుండెలలో మెదలనా? ఎప్పుడూ నా తలపులే రావా మీకు?"

" . .. ."

"అలా మౌనం వహించకండి. నాకు సమాధానం కావాలి."

" "

"అర్థమైంది. మీకు నామీద అసహ్యమన్నమాట?"

"సుందరీ!"

"నాకు మాత్రం ఎప్పుడూ మీరే గుర్తుకు వస్తూ నిద్రపోలేకుండా వున్నాను. ఎప్పుడూ మీ మాటలు వింటూ, మీ పాటలలో కరిగిపోతూ, మీతో జీవితం ముడి పెట్టుకోవాలని కలలు కంటున్నాను "

సత్యమూర్తి బాధగా కణతలు రుద్దుకున్నాడు.

"ఎందుకు మీకు నేనంటే ఇష్టంలేదు? ఏ వెకిలితనమున్నది నాలో మీ రసహ్యించుకోవటానికి? చెప్పండి సరిదిద్దుకుంటాను" ఆమె చెంపలమీద కన్నీరు కాల్వలు కట్టింది.

ఇక నిగ్రహించుకోవడం వేయిమంది సత్యమూర్తులకు కూడా అసాధ్యం!

[సశేషం]

చదువని వాడజ్ఞుండగు

చదువు చదువు చదువు

అదే కల్పతరువు

పసిపాపలకు, బోసినోటి తాతలకు, ఏ వయస్సు వారికైనా

చదువుల తల్లి స్వాగతమిస్తుంది. ఈ రోజుల్లో.

మనిషి వ్యక్తిత్వాన్ని సమాజానికి ఉపయోగించే విధంగా తీర్చిదిద్దేది విద్య.

ప్రాథమిక విద్య నిర్బంధం చేశారు .. ఉచితంగా నేర్పుతున్నారు.

మెట్రిక్ పూర్వం, మెట్రిక్ తర్వాత దశలలో షెడ్యూల్డు కులాల విద్యార్థులకు ఉపకార వేతనాలిస్తారు.

ఉచిత వసతి, భోజన సౌకర్యాలున్నాయి.

కోటి పైగా పాఠ్య పుస్తకాలు ముద్రించి, వాటిని స్టేషనరీ పరికరాల్తోపాటు కంట్రోలు ధరలకు అందిస్తున్నారు.

దేశమంతటా డెబ్భై వేలకు పైగా పుస్తకాల బ్యాంకులు తెరిచారు.

హరిజనులు, గిరిజనులు, తదితర బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక విద్యాసౌకర్యాలు కల్పించింది.

విద్యాప్రమాణాలు పడిపోకుండా రాష్ట్రప్రభుత్వం 12 సూత్రాల పథకాన్ని రూపొందించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇరవై సూత్రాల పథకం పుణ్యమా అని ఇప్పుడు పాఠశాలల్లో, కళాశాలల్లో క్రమశిక్షణ వాతావరణం ఏర్పడింది.

విద్య అనే కల్పతరువును ప్రతి ఇంట్లో పెరటి చెట్టుగా నాటుకుందాం.

16/76/తెలుగు

సమాచార, పౌరసంబంధ శాఖ,

హైదరాబాదు.

ఇది ఉన్నవాళ్ల కథ

తమ బాగు తెలియనివాళ్ళు — చీకటీ వెలుగూ ఒకటి కావాలని కోరుకుంటారేమోగాని ఉన్నవాళ్ళు మాత్రం చీకటినే యిష్టపడతారు. వెలుగులో కుళ్ళూ కుష్ఠూ రొష్ఠూ అంతా కనిపిస్తుంది. వాటిని చూస్తే అసహ్యం కలుగుతుంది. జీవితం మీద జుగుప్స ఏర్పడుతుంది. అందుకే, ఉన్నవాళ్ళు గొప్పవాళ్ళనిపించుకొనేవాళ్ళు చీకటినే ప్రేమిస్తారు. చీకటితో తమ జీవితాలు ముడి పెట్టుకుంటారు. చీకటిలో కనిపించే అపురూపాలు, సృష్టించుకున్న స్వర్గాలు తమ సొంతం అన్నట్లు తనివి తీరా అనుభవిస్తారు.

తొలిసారి బి. కె. రాయుడుగారింట్లో- ఆ వాతావరణం చూసినప్పుడు యస్సయి రాజేశ్వరరావు అలాగే అభిప్రాయ పడ్డాడు.

సన్నగా చీకటి పడుతోంది.

వింత వింత వెలుగుల్లో, విలువగల మనుషులతో రాయుడిగారి బంగళా కళ కళలాడుతోంది. బయట ప్రపంచంలో దరిద్రమూ, చీకటీ అక్కడ కనిపించడం లేదు. వెన్నెల వెలుగుల్లాంటి వెలుగులో చిరునవ్వులే కనిపిస్తున్నాయి. జీవితం చిన్నది కాదని, చాలా పెద్దదని, అందులో ప్రతి క్షణమూ మధురిమల మయమని పిస్తుంది.

బి. కె. రాయుడిగారి బంగళా—నిత్యం నరకాన్ని అనుభవించే సామాన్య ప్రజానీకానికి దూరంగా, జీవితంలో తియ్యదనాన్ని చవిచూస్తున్న ఉన్నవాళ్ళకి చేరువుగా, నిరంతరమూ కెరటాల హోరు వినిపించే సముద్రానికి దగ్గరగా ఉంది. ఆ బంగళాలో పని చేస్తున్న నౌకర్లకి కూడ కష్టాలనేవి తెలియవు. వాళ్ళు కూడ దొరబాబుల్లా ఉంటారు. ఆ నౌకర్లు—ఆ బంగళాలోకి చల్లని వెన్నెల్ని రానిస్తారు తప్ప, సూర్యకిరణాల్ని అసలు రానివ్వరు. రాకుండా చాలా జాగ్రతలు తీసుకుంటారు.

ఆ బంగళాలోకి అడుగుపెట్టడానికి దరిద్రులకి దమ్ము ఉండదు. సామాన్యులకి సాహసమూ ఉండదు. అసలు రాయుడిగారికి బీదప్రజలంటే అసహ్యం. కానీ, అతను అసహ్యించుకొనే దరిద్రులు కొందరు బంగళాకి కొంచెం దూరంలో ఉంటున్నారు. వాళ్ళు కట్టుకున్న కొంపలు పురుగుల్లా, ఆ పురుగుల మధ్య ఎండిపోయి, కంపుకొడుతున్న చేపల్లా అక్కడ ఉన్న మనుషులు కనిపిస్తారు. చేపల్లాంటి వాళ్ళు చేపలు అమ్ముకొని, బతుకుతున్నారట.


ఓ సాయంత్రం రాయుడుగారు అటు వేపు చూశారు. అస్తవ్యస్తంగా, అసహ్యంగా ఉన్న ఆ దృశ్యాన్ని చూసి 'హేట్'

'శ్రీరాజ్'

చేశారు. చేపల్లాంటి ఆ మనుషులు చేప ముక్కకోసం కాట్లాడుకొనే కుక్కల్లా ఒకర్నొకరు కొట్టుకోవడం కనిపించింది. వాళ్ళ మాటలు అస్పష్టంగా వినిపిస్తున్నాయి. అసహ్యకరమైన భాష. రాయుడుగారు వినలేకపోయారు. ఎప్పుడూ వినిపించే సముద్ర తరంగాల సరిగమలు సర్గా వినిపించలేదు. అందమైన ఆ సాయంత్రం అపురూపంగా కనిపించలేదు. మనసులో చికాకు ఏర్పడింది. ఉప్పెనవచ్చి, తన కంటికి కనిపిస్తున్న దరిద్రు లందర్నీ ఊడ్చుకుపోతే బావుణ్ణనుకున్నారు. కానీ, అనుకున్నట్లు ఉప్పెన రాలేదు. కనిపిస్తున్న దరిద్రుల్ని కొట్టుకు పోలేదుకూడ. ఇంకా ఆ దరిద్రులు కొట్టుకుంటూనే ఉన్నారు.

రాయుడుగారు నౌకర్లని పిలిచి, చీవాట్లు వేశారు. ఆ దరిద్రులూ ఆ దరిద్ర గొట్టు కొంపలూ మరోసారి తన కంటబడితే నౌకర్లందర్నీ - ఆ దరిద్రుల మధ్య బతకటానికి పంపిస్తానని బెదిరించారు. అంతే! అటు వేపు వెండితెరలు కట్టి మళ్ళీ అలాంటి దృశ్యం రాయుడిగారి కంటబడకుండా చేశారు.

ఆ బంగళాలో ఉన్నవాళ్ళకి - లైటుహౌసులో వెలుగులూ, హార్బరులోకివచ్చే పోయే రంగు రంగుల స్టీమర్లూ, కెరటాల మీద తేలుతూ, ముందుకి సాగిపోయే చిన్న చిన్న పడవలు, నింగీనేలా కలిసి ఉన్నట్లు కనిపించే అందమైన దృశ్యమూ, గుబురుగా పెరిగిన అశోక వృక్షాల మధ్య అధునాతనమైన భవనాలు మాత్రమే కనిపిస్తాయి. ఆ వాతావరణం ఎంతో ఆహ్లాద



కరంగా ఉంటుంది. ఆ బంగళాలోకి ఎవరైనా కొత్తగా అడుగుపెడితే-తను చేసుకున్న పుణ్యానికి దేవతలు కనికరించి, స్వర్గానికి తీసుకు వచ్చారేమోనని కొన్ని క్షణాలు అపోహపడవల్సిందే!

ఆ రోజు పేరడైజ్‌లోకి దేవతల మధ్యకు పిచ్చి కుక్కల్లాంటి దరిద్రులు రాకుండా చాలా కట్టుదిట్టాలు చేశారు. రాయుడుగారు. మిసెస్ కౌసల్య పుట్టిన రోజు పండగను పురస్కరించుకొని, పెద్ద పెట్టున పార్టీ ఏర్పాటు చేశారు. చీకటి పడుతున్న సమయంలో ఉన్నవాళ్ళందరూ అక్కడకు చేరారు. పెద్ద హోదాలో ఉన్న వాళ్ళు వచ్చారు. అందరూ ఒకే తరగతికి చెందినవాళ్ళు. అందరూ ఖరీదైన మనుషులే. వాళ్లు పెంచుకున్న నాగరికతకి, కట్టుకున్న బట్టలకి విలువ కట్టడం ఆషామాషీ కాదు. బహుశా, బందోబస్తుకోసం పెట్టుకున్న పోలీసులే నాగరికతలేని మనుషుల్లా, చవక బట్టల్లో వెలవెలపోతున్నారేమో? అక్కడకు వచ్చినవాళ్ళెవరికీ కారులేకుండా లేదు. ఏదో ఒక ప్రెస్టీజ్ సింబల్ లేకుండా లేదు. ప్రతి వ్యక్తిలో ఓ ప్రత్యేకతఉంది. ప్రత్యేకత ఉన్న వాళ్ళు గనుకే రాయుడిగారితో కరచాలనం చేయగలుగుతున్నారు.

రాజేశ్వర్రావుకి బి.కె. రాయుడిగారితో స్నేహం లేదు. పరిచయమూ లేదు. కానీ, రాయుడిగారికీ పోలీసు డిపార్టుమెంటుకీ అవినాభావ సంబంధం ఉందట. రాయుడిగారింట్లో ఏ ఫంక్షన్ జరిగినా__ డియస్పీ మొదలు యస్సయి వరకు పేరు పేరునాపిలవడం రాయుడిగారికిఅలవాటట. ఆ అలవాటు ఆనవాయితీగా కూడ మారిపోయిందని సర్కిలిన్‌స్పెక్టరు మూర్తి__ రాజేశ్వర్రావుతో చెప్పాడు.

మూర్తి రాజేశ్వరరావుని రాయుడిగారికి పరిచయం చేశాడు.

"ఇతని పేరు రాజేశ్వరరావు. మన స్టేషన్‌కి కొత్తగావచ్చిన యస్సయి. వాకు లాంటి కుర్రాడని గుంటూరు నుండి ట్రాన్స్‌ఫర్ చేశారు."


"హౌడూ యూడూ?" రాయుడుగారు చెయ్యి కలిపారు.

రాజేశ్వరరావుకి పెద్దవాళ్ళతో చెలిమి లేదు. పెద్దవాళ్ళతో చేతులూ కలపలేదు. మూర్తి పరిచయం చేయకపోతే అతని చేయి రాయుడుగారి చేతిలో ఉండేది కాదు. ఆ సమయంలో రాజేశ్వరరావు కొంచెం యిబ్బంది పడ్డాడు.

రాయుడుగారు ప్రక్కనే ఉన్న తన అర్ధాంగిని__రాజేశ్వరరావుకి పరిచయం చేశారు.

"షి యీజ్ మై బెటర్ హాఫ్.. మిసెస్ కౌసల్య."

అందరిలో మిసెస్ కౌసల్య__పేరడైజ్‌లో ముస్తాబు చేసిన 'ఈవ్'లా అందంగా, సుకుమారంగా కనిపిస్తుంది. తెల్లని వెన్నెల ముక్కతో అపురూపంగా మలిచిన బొమ్మలా, తియ్యగా నిండుగా నవ్వుతోంది. తెలియనివాళ్ళు ఆమె రాయుడిగారి కూతురని అపోహపడతారు. ఆమె వయసెంతో ఎవరూ ఊహించ లేరు. ఆమెను చూసిన ఆడవాళ్ళు అసూయ పడతారు. మగవాళ్ళు ఆశపడతారు. మనసులో ఆమెను తప్పనిసరిగా ఊహించుకుంటారు. రాయుడుగారు గర్వపడతారు.



అతని ఉన్నతికి ఆమె పునాది రాయి. అతని జీవితానికి పెద్ద వెలుగు. ఆమె లేక పోతే అతనికి వెలుగు లేదు. ఆ బంగళాకి శోభ లేదు.

"మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే మేడమ్" రాజేశ్వరరావు శుభాకాంక్షలు అందజేశాడు.

"థాంక్స్ " ఆమె నోటనుండి ఒలికిన ముత్యాలు పేరడైజ్‌లో సన్నని రాగాలు పలికాయి.

అక్కడికి వచ్చిన పెద్దవాళ్ళందరికీ రాజేశ్వరరావుని పరిచయం చేశారు రాయుడుగారు. ఆ సొసైటీతో మూర్తికి బాగా పరిచయం ఉంది. అతను కొత్తగా పరిచయం చేసుకోవలసిన వ్యక్తులెవరూ అక్కడ లేరు.

ఎందుకో తెలీదుగాని రాయుడుగా రంటే డియస్పీగారు పడి చస్తారు. ఊళ్ళో లేకపోవడంవలన అతను పార్టీకి రాలేదు. డియస్పీగారు రారని తెలిసి, రాయుడు గారు నొచ్చుకున్నారు. జడ్జిగారు రావ డంతో రావలసిన అతిథుల సంఖ్య పూర్తయింది.

మిసెస్ కౌసల్య రాకుమారిలా హాలు మధ్యలో అందంగా అలంకరించిన టేబిల్ దగ్గరికి వెళ్ళింది. అందరూ ఆమె చుట్టూ పరివారంలా చేరిపోయారు. 'హేపీ బర్త్‌డే కేక్' మీద వెలిగించిన క్రొవ్వొత్తుల్ని కౌసల్య ఆర్పింది. 'హేపీ బర్త్‌డే టూ యూ'లు ఆమెను గిలిగింతలు

పెట్టాయి. గాలిలో రంగు రంగుల బెలూన్లు విలాసంగా కదిలాయి. పువ్వుల జల్లులు పడి, ఆమెను మళ్ళీ మళ్ళీ పండుగలు చేసుకోమని దీవించాయి.

కోసిన కేక్ ముక్క తీసి, ముఖర్జీ కౌసల్య నోటికి అందించాడు. రాయుడుగారు చప్పట్లు కొట్టారు. కరతాళ ధ్వనులతో హాలంతా దద్దరిల్లింది.

బయట చిక్కటి చీకటి. సముద్రం హోరు వినిపించడంలేదు. హాలులో మాత్రం సముద్రం అంత వెలుగులో అందరూ పిచ్చిగా అల్లరి చేస్తున్నారు. ఆడా మగా చేతులు కలుపుకొని, లయబద్ధంగా కదులుతున్నారు.


ముఖర్జీ జోకులు వేస్తున్నాడు. రాయుడుగారు విరగబడి నవ్వుతున్నారు. ఎదురెదురుగా కూర్చొని, మాట్లాడుకుంటున్న వాళ్ళిద్దరి వేపు రాజేశ్వరరావు చూస్తూ ఉండిపోయాడు. రాయుడుగారు - ముఖర్జీనికూడ అతనికి పరిచయం చేశారు, ముఖర్జీలో ఉన్న ప్రత్యేకత ఏమిటో తెలుసుకోవాలనే కుతూహలం కలిగింది, రాజేశ్వరరావుకి. మూర్తిని అడిగాడు. ముఖర్జీ తెలుగువాడు కాదట. తెలుగు నేలలో సిమ్మెంటు ఫ్యాక్టరీ పెట్టాలనే ఉద్దేశం అతని కుందట. అతనికి కోట్లున్నాయట. కాటన్ మిల్సున్నాయట. రాయుడు గారికి కొత్త స్నేహితుడట. రాయుడుగార్ని సిమ్మెంటు ఫ్యాక్టరీలో పార్టనర్‌గా చేర్చుకుంటాడట. మూర్తి - ముఖర్జీ గురించి వివరంగా చెప్పాడు.

ఈసారి రాజేశ్వరరావు - రాయుడిగారి అంతస్తు గురించి ఆలోచిస్తున్నాడు. ఆ రోజుల్లో రాయుడి పాత జీవితం మూర్తి లాంటి కొందరికే తెలుసు. రాయుడుగారింటికి వచ్చే ముందు మూర్తి చెప్పిన రాయుడి పాత కథ గుర్తొచ్చింది.

ఆ స్తి, అంతస్తూ రాయుడికి తన తల్లిదండ్రుల్నుంచి సంక్రమించినవి కావు. అతను స్వయంకృషితో సమాజంలో తనకొక ప్రత్యేకత సంపాదించుకున్నాడు. అతను ముప్పై ఏళ్ళవరకు నరకం అనుభవించాడు. దరిద్రంలో కొట్టుకుపోయాడు. దరిద్రుల మధ్య కలిసిపోయాడు. దారుణమైన జీవితం. బతికుంటే తన తల్లిదండ్రుల్ని గొంతు పిసికి, చంపేవాడు. వాళ్ళు చచ్చిపోయి, బతికిపోయారు. రాయుడికి అలాగే జీవితాంతం దరిద్రుల మధ్య ఉండిపోవాలనిపించలేదు. ఆ జీవితానికి ఆ దరిద్రులకి దూరంగా పారిపోవాలనిపించింది. అతనికి కావలసినన్ని తెలివితేటలున్నాయి. కానీ, చేతిలో కానీ లేదు. కావలసింది డబ్బు. డబ్బుంటేగాని మనిషి మనిషిగా గుర్తింపబడడని అతనికి తెలుసు. డబ్బు గడించాలనీ, మనిషిగా గుర్తింపబడాలనీ అతను ఒట్టు పెట్టుకున్నాడు.

మొట్టమొదట మురికి పేటలో మురికి మనుషుల సహకారంతో రాయుడు మున్సిపల్ కౌన్సిలరుగా విజయం సాధించాడు. మంచి చేస్తాడన్న నమ్మకంతో పెట్టుబడి లేకుండా ప్రజా ప్రతినిధిగా ఎన్నుకున్నారు. అది అతని జీవితంలో తొలి విజయం. అంతా మురికి మనుషుల సహకారం.

రెండేళ్ళు తిరిగాయి. మురికి కాలవలు



ఊడ్పించటం పూర్తి కాలేదు. ఎవరి బ్రతుకులో మురికీ ఊడ్చుకుపోలేదు. అసెంబ్లీ ఎలక్షన్లు వచ్చాయి. రాయుడ్ని ఎమ్మెల్యే చేశారు. 'మనలోవాడు, మన కష్ట సుఖాలు తెలిసినవాడు, మనకు దారి చూపిస్తాడ'ని వెర్రి ఆశలు పెంచుకున్నారు. అంతా రాయుడికి ఓటు చేశారు. అతనికి అసెంబ్లీలో వోటు చూపించారు. తమకు ఏ లోటూ ఉండదని, అతనికి పూల కిరీటం తగిలించారు. జేజేలు పలికారు.

"అయ్యా! నేను మీ వాడ్ని కాదు. మీ కష్టసుఖా లేఁవిటో నాకు సరిగా తెలీవు. మీకు దారి చూపించాలంటే నా ఒక్కడి వల్ల అయ్యే పని కాదు. మొదట నా దారి నన్ను వెతుక్కోనివ్వండి" అని రాయుడు మనసులో అనుకున్నాడు. అంతే! అతని జీవిత క్రమం మారిపోయింది. అతనూ మారిపోయాడు. రాయుడు - రాయుడు గారుగా మారిపోయాడు. రాత్రీ పగలూ గడించాడు. ఇంట్లో, బ్యాంకులో దాచి పెట్టాడు. బంగళా కట్టించాడు. కారు కొన్నాడు. అవసరం అనుకున్న హంగులన్నీ సమకూర్చుకున్నాడు. మారిపోయిన అతని జీవితంలో కౌసల్య అడుగు పెట్టింది. ప్రజలు పిచ్చివాళ్ళని తెలియజేశాడు.

పిచ్చివాళ్ళకి కోపం వచ్చింది. మళ్ళీ సారి రాయుణ్ని ఎమ్మెల్యే చెయ్యకూడదని తీర్మానించుకున్నారు. తీర్మానించుకున్న ఆ మనుషులే తమ ఓట్లు డబ్బుకి

అమ్మి, రాయుణ్ణి రెండోసారి కూడా ఎమ్మెల్యేను చేశారు. మనిషి మనసుమీద చిత్రమైన రంగులు పూసి, పని పూర్తి చేసుకోవడం అతనికి బాగా తెలుసు. ఈ సారి అతను పెద్దవాళ్ళ దగ్గర పలుకుబడి సంపాదించుకున్నాడు. గొప్పవాళ్ళతో స్నేహాలు చేశాడు. అనేక పెద్ద వ్యాపార సంస్థల్లో భాగస్తుడయ్యాడు. అతను చిన్నవాళ్ళ చూపుకి అందనంత ఎత్తుకి ఎదిగిపోయాడు. అతను చిన్నవాళ్ళు మాట్లాడుకొనే చిన్న మనిషి కాదు. పెద్ద వాళ్ళు గొప్పగా చెప్పుకొనే పెద్ద దేవుడు. అతను అసహ్యించుకొనే పాత జీవితాన్ని తొందరగా మరచిపోయాడు. కానీ, పాత మనుషులు కనబడితే, అనుభవించిన దరిద్రం కళ్ళ ముందు కనిపిస్తుంది. అందుకే అతను బీదప్రజల్ని అసహ్యించు కుంటాడు.

రాయుడు మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేయలేదు. అతనికి కొన్ని సెంటి మెంట్సున్నాయి. మూడకంకె అంటే అత నికి గిట్టదు. అయిదేళ్ళలో - చేస్తున్న వ్యాపారం పెద్దది చేయాలనీ, అర్ధాంగితో అమెరికా వెళ్ళి రావాలనీ, వచ్చే ఎల క్షన్‌లో మంత్రి పదవిని పొందటానికి తగిన పథకాలు వేయాలనీ ఆలోచించి, అతను విరమించుకున్నాడు. రాయుడి పాత జీవితం అందరికీ కాకపోయినా కొందరు పెద్దవాళ్ళకి బాగా తెలుసు. తెలి సినా, వాళ్ళు తెలియనట్లే ప్రవర్తిస్తారు. ఒకప్పుడు అతనితో కలిసి తిరిగిన మురికి మనుషులు ఇంకా మురికిలోనే బతుకుతు న్నారు. అతన్ని పెంచి పెద్ద చేసినవాళ్ళు చీకటిలోనే కొట్టుకుంటున్నారు. వాళ్ళు రాయుడు గురించి ఎప్పుడూ మాట్లాడరు. పెద్దవాళ్ళ గురించి నీచంగా మాట్లాడుకో వడం వాళ్ళకి చేతకాదు.

"మిస్టర్ రాజేశ్వర్రావ్, మంచిగాని, చెడుగాని రాయుడుగారు 'చాలా చక్కగా చేయగలరు. అతను చేసింది 'తప్పు'ని ఎవరూ అనలేరు. అటువంటి అవకాశాన్ని ఎవరికీ యివ్వరు. పెద్దవాళ్ళు కావాలను కొనేవాళ్ళు అతని దగ్గర కోచింగ్ తీసు కోవాలి" మూర్తి మాటలు గుర్తొచ్చి, రాజేశ్వర్రావు నవ్వుకున్నాడు.

అందరికీ విందు ఏర్పాటు చేశారు.

ఆ రోజు రాయుడుగారు విందుకి ఖర్చు పెట్టిన డబ్బుతో పది కుటుంబాలకి నెల రోజులు గడిచిపోతుంది. కొందరు లేనివాళ్ళు ప్రతిరోజూ పస్తులతో మాడి చస్తున్నారు. రాయుడుగారిలాంటి ఉన్న వాళ్ళు రోజూ విందులతో సరదాగా బతుకు తున్నారు. ఉన్నవాళ్ళు, లేనివాళ్ళ సమాం తర రేఖల్లో ఎప్పటికీ కలవరేమో? లేని వాళ్ళు - పై మెట్టు మీద ఉన్నా ఉన్న వాళ్ళను చేరుకోలేరు. ఉన్నవాళ్ళు కింది మెట్టుమీద చతికిలబడ్డా లేనివాళ్ళను చూడ లేరు. ప్రపంచంలో లేనివాళ్ళు లేకపోతే బావుణ్ణనిపించింది, రాజేశ్వర్రావుకి.

వెలుగూ చీకటీ, హెచ్చు తగ్గులూ, ఉన్నవాళ్ళూ, లేనివాళ్ళూ ఇలా ఎన్నో భేదాలు మనుషుల మధ్య సృష్టించిన పై వాడి ఆంతర్యం ఏమిటో రాజేశ్వర్రావుకి అంతుబట్టలేదు. సోషలిజం దేవుడికి తెలియదేమో! తెలిసి ఉంటే, ఈ రోజున సోషలిజం గురించి ఎవరూ ప్రత్యేకంగా



'సిరిసిరి మువ్వ'లో చంద్రమోహన్, జయప్రద.

లెక్చర్లిచ్చేవారు కాదు. ఈ భేదాలు సమసిపోయి, అంతా సమానంగా ఉండేవారు. తను పిచ్చిగా ఆలోచిస్తున్నాడేమో!

ఆ సొసైటీలో ఆ మనుషుల మధ్య ఎంతోసేపు ఉండాలనిపించ లేదు, రాజేశ్వ్రరావుకి. ఉంటే - అతనిలో ఎన్నో ఆలోచనలు పరుగులు తీస్తాయి. భోజనం పూర్తి చేసి, అతను వెళ్ళిపోయాడు.

*   *   *

స్వీట్ శ్రీవారూ!

పెద్ద ఉద్యోగం చేస్తున్నారు. కానీ, ఏం లాభం? తమరు వెళ్ళి నెల రోజులు దాటినా, ఓ చిన్న అద్దెకొంపను సంపాదించలేకపోయారు. కాసేపు మీ రూల్స్‌ని ప్రక్కకు పెట్టి, మీ జవాన్లకి చెబితే, క్షణాల్లో ఇల్లు సంపాదిస్తారు. ఏమంటారు?

నాకు బోరుకొడుతుంది. పిల్లలు బెంగ పెట్టుకున్నారు. తొందరగా ఇల్లుచూసి, మీ ఇల్లాల్ని, పిల్లల్ని తీసుకువెళ్ళండి. లేదా సెలవుపెట్టి, వెంటనే ఇంటికి రండి. ఇది అత్తయ్య ఆజ్ఞ. అత్తయ్య చెప్పినట్లు బుద్ధిగాఏదో ఒకటి చెయ్యండి. అన్నట్టు ఓ శుభవార్త. నాకు కంగ్రాట్సు చెప్పడానికి తొందరగా రండి.

చీరియోలతో - మీ పెయిర్ లేడీ,
లక్ష్మి.

రాజేశ్వర్రావు ఉత్తరం చదువుకొని, నవ్వుకొన్నాడు. లక్ష్మికి కోపం వచ్చినట్లుంది. నిజమే, మరి. తను వచ్చి, నెల రోజులు గడిచిపోయాయి. తనకుతీరికలేదు. తీరిక ఉన్న సమయాల్లో కాళ్ళరిగేలా అద్దె కొంపకోసం తిరిగాడు. అనుకూలమైన ఇల్లు ఒకటీ దొరకలేదు. తను ఓ స్నేహితుడి గదిలో గడుపుతున్నాడు. తన ఇన్ఫ్లూయన్స్ ఉపయోగించడం, తన కింది ఉద్యోగుల్ని తన పనికోసం వినియోగించుకోవడం రాజేశ్వర్రావుకి సుతరామూ యిష్టముండదు. వీలుంటే సెలవు తీసుకొని, ఓసారి ఇంటికి వెళ్ళాలనిపించింది. లక్ష్మి చెప్పే శుభవార్త వినాలని ఉంది. బహుశా త్రికోణంలో మూడోకోణం 'ఉంగాఉంగా' అంటుందేమో?

రాజేశ్వర్రావు ఉత్తరాన్ని ముద్దు పెటుకున్నాడు.

రాత్రి పది గంటలు దాటింది.

డియస్పీగారుఫోన్లో రాజేశ్వర్రావుతో మాట్లాడేరు. పట్నంలో అవినీతి పెరిగిపోతుందట. అవినీతి సముద్రంలా పెరిగిపోతే—అదుపులో ఉంచడం కష్టమని. గుర్తొచ్చినప్పుడల్లా డియస్పీగారు - అవినీతిపరుల్ని పట్టుకోమని తనకింది ఉద్యోగుల్ని హెచ్చరిస్తూ ఉంటారు. చీకటిలో కాని పనులనిచేసే మనుషుల్ని కోర్టుకెక్కించా లంటారు. రాజేశ్వర్రావుని

'రైడ్'కి బయలుదేరమన్నారు.

వెంటనే రాజేశ్వర్రావు అవసరమైన బందోబస్తుతో బయలుదేరాడు.

చిక్కటి చీకటి. విపరీతమైన చలి. వెచ్చటి ముసుగులో ఉన్నవాళ్లు - ఆ చీకటి తొందరగా తొలగిపోకూడదని కోరుకుంటున్నారు.

రాజేశ్వర్రావు - బ్రోతల్ హౌసులూ, లాడ్జీలూ రైడ్ చేశాడు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వాళ్ళని నిర్దాక్షిణ్యంగా పట్టుకున్నాడు. పట్టుబడ్డవాళ్ళ వెనుక పుట్టెడు కారణా లుండవచ్చును. బ్రతుకుమీద తీపి కోసం — అవినీతిగా ప్రవర్తించిన వాళ్ళుండవచ్చును! జీవితంలో థ్రిల్ కోసం అక్రమంగా తిరుగుతున్న వాళ్లుండవచ్చును. తెరలు వెనుక ఉన్న వాళ్ళ కథలు తెలుసుకోవలసిన అవసరం రాజేశ్వర్రావుకి లేదు.పట్టుబడ్డ వాళ్ళందర్నీ వ్యాన్ ఎక్కించాడు.

ఊళ్ళో పెద్దవాళ్లు సరదాలు తీర్చుకొనే ఓ విలాస మందిరం సముద్రపు ఒడ్డున ముడుచుకు పడుకున్న బొచ్చుకుక్కలా ఉంది. ఆ బొచ్చుకుక్కకూడ రాజేశ్వర్రావు దృష్టినుంచి తప్పించుకోలేదు.

పోలీసులు పరుగులు తీశారు.

మూసి ఉన్న ఓ గది తలుపులు బూటు కాలితో తన్నాడు, రాజేశ్వరరావు. లోపల నవ్వులు ఆగిపోయాయి. చూపులు నిలిచిపోయాయి. ఆ ఇద్దర్నీ చూసి, రాజేశ్వర్రావు ఆశ్చర్యపోయాడు. తలుపు దగ్గర ఉండిపోయాడు.

అతను మెత్తని పరుపుమీద వెల్లకిల పడుకొని. ఆమెను రమ్మని చేతులు చాస్తున్నాడు. కళ్ళతో చిలిపిగా మాట్లాడుతున్నాడు. కొన్ని క్షణాలు ఆలోచిస్తేగాని- అతను బి.కె.రాయుడుగారి కొత్తమిత్రుడు, సరికొత్త భాగస్వామి ముఖర్జీ అని రాజేశ్వర్రావు గుర్తు పట్టలేకపోయాడు. రాజేశ్వర్రావుని చూసి - ముఖర్జీ మండి పడ్డాడు. విలువైన ఎ.సి. లాడ్జిలోకూడ పోలీసులు కుక్కల్లా దాపురించారని అసహ్యించుకున్నాడు.

ఆమె పేరడైజ్‌లో ముస్తాబు లేని 'యీవ్'లా అందంగా సుకుమారంగా కనిపిస్తుంది. తెల్లని వెన్నెల ముక్కతో అపురూపంగా మలిచిన బొమ్మలా, తియ్యగా నిండుగా నవ్వుతోంది. ఒంటిమీద బట్టల్లేవు. మనసులో సిగ్గూలేదు. ముఖర్జీకి ఎదురుగా వయ్యారంగా నిలబడింది. తలుపు దగ్గర నిలబడ్డ యస్సయిని చూసి. మిసెస్ కౌసల్య ఒంటిమీదికి నలిగిపోయిన చీరను లాక్కుంది. రాయుడుగారు రాజేశ్వర్రావుని పరిచయం చేసిన గుర్తులేదు. కొత్త యస్సయి పొం ఆమె సహించలేక పోయింది.

నైతిక విలువలు మరిచిపోయిన ఇద్దర్నీ చూసి, రాజేశ్వర్రావు అసహ్యించుకున్నాడు.

రాజేశ్వర్రావుకి పెద్దవాళ్ళు, చిన్నవాళ్ళు అనే తేడా లేదు. మిసెస్ కౌసల్యను, ముఖర్జీని వ్యాన్‌లో మామూలు మనుషుల మధ్య ఎక్కించాడు. పెద్దవాళ్ల నెత్తిన వున్న పూల కిరీటంలో పూలు గాలికి చెల్లాచెదురుగా ఎగిరిపోయాయి. ఉన్నతంగా బ్రతుకుతున్న వాళ్ళు అతి సామాన్యమైన వ్యక్తికి పట్టుబడి పోయారు. ఇరుక

వ్యాన్‌లో, చీకటిలో, మామూలు మనుషుల మధ్య కూర్చున్న మిసెస్ కౌసల్య. ముఖర్జీ అవమానంతో కుంచించుకుపోయారు. ఆ సమయంలో వాళ్లకున్న డబ్బూ, హోదా ఎందుకూ పనికిరాకుండా పోయాయి.

రాజేశ్వర్రావుతో వచ్చిన పోలీసులు ముక్కున వేలేసుకున్నారు. వ్యాన్ పోలీసు స్టేషన్ వేపు కదిలింది.

* * *

రాజేశ్వర్రావు రిజిస్టరులో సంతకం చేస్తున్నప్పుడు సర్కిలినస్పెక్టరు మూర్తి హడావుడిగా వచ్చాడు.

"రాజేశ్వర్రావ్. నేను విన్నది నిజమా?" రాజేశ్వర్రావుకి ఎదురుగా కుర్చీ జరుపుకొని, మూర్తి కూర్చున్నాడు.

అర్ధరాత్రి అర్ధాంతరంగా సి. ఐ. గారు స్టేషన్‌కు ఎందుకు వచ్చారో రాజేశ్వర్రావు ...ం చేసుకున్నాడు. తనతో తిరిగిన ...లెవరో అతనిని ఫోన్‌చేసి ... అందుకే మూర్తి హడావుడిగా ...డు. అతని కళ్లలో భయం, ఆందో... చోటు చేసుకున్నాయి. రాజేశ్వర్రావుకి ఆ పద్ధతి నచ్చలేదు. మూర్తితో మాట్లాడలేదు. సంతకం చేసిన రిజిస్టరు రైటరు చేతికిచ్చాడు.

"కౌసల్యగార్ని కస్టడీలోకి తీసుకున్నావటా?" మళ్ళీ మూర్తి మాట్లాడేడు.

"అతినీతిగా ప్రవర్తించిన వాళ్ళందర్నీ కస్టడీలో తీసుకున్నాం." రాజేశ్వర్రావు చాలా సాఫీగా సమాధానం ఇచ్చాడు. అతను గొప్పవాళ్ళకి ఎలాంటి ప్రత్యేకత ఇవ్వలేదు.

"గొప్ప పని చేశావు. మనకు కోటా పూర్తిచేసుకోవటానికి కావలసినంత మంది జనం ఉన్నారు. మిసెస్ కౌసల్యగార్నీ, ముఖర్జీగార్నీ విడిచిపెట్టి. డియస్పీగారి నోటీసుకి వెళ్ళకుండా జాగ్రత్తపడు." మూర్తి హెచ్చరించాడు.

"ఉన్నవాళ్ళకి మరో చట్టం వుంటే, వాళ్ళని విడిచి పెట్టడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు, సార్." పవిత్రమైన పదవిలోవున్న వ్యక్తి బాధ్యతా రహితంగా మాట్లాడేసరికి, రాజేశ్వర్రావుకి బాధనిపించింది.


"చట్టమూ చట్టుబండానూ చట్టాన్ని పట్టుకుంటే నీ బతుకు చట్టుబండలవుతుంది చేసిన నిర్వాకం చాలు. కేసు రైటాఫ్‌చేసి, వెంటనే వాళ్ళిద్దర్నీ విడిచిపెట్టు."

"బుక్ చేసిన తర్వాత విడిచిపెట్టడం నాకు చేతకాదు, సార్."

"మిస్టర్ రాజేశ్వర్రావ్ నీకూ-నాకూ ఈ వుద్యోగం ఎంత ముఖ్యమో వున్నవాళ్ళకి పరువూ మర్యాదా అంత ముఖ్యం."

"పరువూ మర్యాదా వున్నవాళ్ళు ఇలాంటి నీచమైన పనులు చేస్తారని ఊహించలేదు, సార్."

"నువ్వు ఊహించనివి మరెన్నో వున్నాయి. పెద్దవాళ్ళను గురించి నీకు బొత్తిగా తెలీదు. మిసెస్ కౌసల్య ఏదో తప్పు చేసిందని నువ్వు అనుకున్నట్లు రాయుడుగారు ఆలోచించరు. అసలు వాళ్ళు అలాంటి విషయాలు పట్టించుకోరు. ఈ మోరల్ కాన్షస్ మనలాంటి వాళ్ళకే ఉంటాయి. అవన్నీ వాళ్ల లెక్కచేయరు



గనుకే వాళ్ళను పెద్దవాళ్ళన్నారు. అందమైన భార్య దొరకడం ఒక వరంగా భావిస్తారు. ఆడవాళ్ళ సహకారంతోనే వాళ్ళు అంతస్తులు పెంచుకుంటారు. తెర వెనుక వాళ్ళ కథలు తెలుసుకొని, మనం తెలియనట్లు వూరుకోవాలి! కాదని వాళ్ళను బయటకు లాగితే మనం బతకం. వాళ్ళ నాగరికత వేరు. ఆ మనుషులు వేరు. కౌసల్యాగారు తన భర్తను మోసం చేస్తూందని నువ్వనుకుంటున్నావు. అలా అనుకోవడం నీ తప్పు. పెద్దవాళ్ళని తారతమ్యం చూపించకుండా, నీ చట్టానికి బందీలు చేయడం తప్పు తప్పయిపోయిందని క్షమించమని కౌసల్యాగార్ని అపాలజీ అడుగు. నీ తరఫున నేను కూడ చెప్తాను." మూర్తి మెల్లమెల్లగా చీవాట్లు వేశాడు.

రాజేశ్వర్రావుకి మతిపోయింది.

అతనికి ముప్ఫయేళ్ళు దాటలేదు. ఉద్యోగంలో చేరి అయిదేళ్ళు దాటలేదు. అతను కొన్ని పచ్చి నిజాలు తెలుసుకున్నాడు. కానీ, ఇంతవరకు జీవితంలో ఇలాంటి 'నిజం' వినలేదు. డబ్బుకోసం మనిషి నైతికంగా దిగజారిపోవడం శోచనీయం. పొట్ట గడవక, పూట గడవక, ఆత్మాభిమానాన్ని అమ్ముకొని, చీకటిలో చస్తున్నారు, కొందరు. కూడబెట్టింది చాలక, కోరికలు తీరక, అసలైన విలువను అమ్ముకొని, వెలుగులో బతుకుతున్నారు, మరికొందరు.

రాజేశ్వర్రావు చాలసేపు మాట్లాడలేదు.

"చూడు, రాజేశ్వర్రావ్ తెలిసో తెలియకో పొరపాటు చేశావు ... మనకు

కావాలి. కోటా పూర్తి చేయాలి. అంతే! మనం రూల్సును పట్టుకుంటేనే బతకం. అందర్నీ ఒక్కలాగే చూస్తే, దెబ్బ తింటాం. చూసినా, చూడనట్లు నటించాలి. పెద్దవాళ్ళని ఇబ్బందిలో పెట్టకూడదు. పెడితే, మనల్ని ఇబ్బందిలో పెడతారు. వాళ్ళని రచ్చకీడ్చకూడదు. ఈడిస్తే, మన మీద కక్ష పెటుకుంటారు." పెద్దవాళ్ళతో పేచీ పెట్టుకోవడం మూర్తికి యిష్టం ఉండదు.

మూర్తి నచ్చజెప్పిచూశాడు. జీవితంలో ఎదురు దెబ్బలు తగిలించుకో వద్దని హెచ్చరించాడు. తన మాట వినమని, పెద్ద వాళ్ళతో పేచీ పెట్టుకోవద్దని సలహా లిచ్చాడు. చట్టాన్ని ఉద్ధరించవలసిన వ్యక్తి నీతిమాలిన మనుషుల్ని ప్రోత్సహించడం రాజేశ్వర్రావుకి నచ్చలేదు. ఉందని డబ్బుతో నయాన్నో భయాన్నో — న్యాయాన్నీ చట్టాన్నీ చేతుల్లోకి తీసుకున్న రాయుడు గారిలాంటి స్వార్థపరుల్ని అతను క్షమించలేడు. అతని మోచేతి నీళ్ళ కోసం కక్కుర్తిపడి, చట్టాన్ని కలుషితం చేయలేడు.

మనల్ని చూసి, భయపడే మనుషుల్ని చూసి, మనమే భయపడుతున్నాం. చట్టాన్ని తిరస్కరిస్తున్న వాళ్ళను మనమే ప్రోత్సహిస్తున్నాం....రాయుడుగారు నా ప్రాణాలు తీస్తారా, ఏం సార్?" రాజేశ్వర్రావు పగలబడి నవ్వాడు.

మూర్తి చికాకు పడ్డాడు.

"నీలో ఉన్న ఆ ఉడుకు రక్తం అలా నవ్విస్తుంది. నీకు ధైర్యం ఉందనీ, డ్యూటీ కాన్షస్ ఉందని ఒప్పుకుంటాను. కానీ, నీలాంటి ఏ కొద్దిమంది వల్ల ఈ వ్యవస్థ మారదు. ఈ మనుషులూ మారరు. మారని వాళ్ళ కోసం శ్రమ తీసుకోవడం దండగ. మన పద్ధతులు మార్చుకోవాలి. బతకడం కోసం మనం మారాలి. పెద్దవాణ్ణి. దూరం ఆలోచించి, చెబుతున్నాను. ఆర్గ్యూమెంటు చెయ్యకుండా, వాళ్ళిద్దర్నీ "

"వెరీసారీ తప్పుచేసిన వాళ్లెవర్నీ ఊరికే విడిచిపెట్టను." రాజేశ్వర్రావు దృఢంగా సమాధానం యిచ్చాడు.

"ఆల్‌రైట్..." మూర్తి నిట్టూర్చాడు.

మిసెస్ కౌసల్యను, ముఖర్జీని దెయిలిచ్చి, మూర్తి విడిపించాడు.

చట్టం అందర్నీ ఒకేలాగే శిక్షించాలని మనసులో కోరుకున్నాడు, రాజేశ్వర్రావు-వెళ్ళిపోతున్న ఆ ముగ్గుర్ని చూసి.


* * *

సృష్టి చక్రం అలసటలేకుండా తిరుగుతోంది.

సముద్రంలో పుడుతున్న చిన్న చిన్న అలలు పెద్ద పెద్ద కెరటాల తాకిడికి తట్టుకోలేక విరిగిపోతున్నాయి. సముద్రగర్భంలో నిస్సహాయంగా కలిసిపోతున్నాయి. వాటి ఆక్రందన కెరటాలహోరులో వినిపించడం లేదు.

ప్రకృతిలో మార్పు. మనిషిలో మార్పు. ఈ రోజులో మార్పు. పది రోజులు ముందుకి జరిగిపోయాయి. ఎవరూ వెనక్కి తీసుకురాలేనట్లు ముందుకుదొర్లిపోయాయి! చైతన్య స్రవంతి సాగిపోతుంది.

రాజేశ్వర్రావు - తన ఫెయిర్ లేడీని, ఇద్దరు పిల్లల్నీ, ముసల్దయిపోతున్న తల్లినీ విడిచిపెట్టి, ఒంటరిగా మనుషుల్లేని చోటికి



వెళ్ళిపోయాడు. శుభవార్త వినకుండా, చిన్నమాటైనా చెప్పకుండా వెళ్ళిపోయిన తన స్వీట్ శ్రీవారిమీద పడి. భోరున ఏడ్చింది—లక్ష్మి. . ఆమె ఆక్రందన రాజేశ్వర్రావుకి వినిపించలేదు. అతను తిరిగి రాలేదు

ఉద్యోగ నిర్వహణలో ఓ దొంగల ముఠాని వెంటాడి. ప్రాణాలు కోల్పోయిన యస్సయి రాజేశ్వర్రావుకి ప్రభుత్వంవారు గౌరవసూచకంగా బంగారు పతకాన్ని యిచ్చారు. అతని ధైర్య సాహసాల్ని మెచ్చుకొని, తన ప్రగాఢ సంతాపాన్ని రాయుడుగారు -రాజేశ్వర్రావు కుటుంబానికి తెలియజేశారు. పదివేల రూపాయల చెక్కును విరాళంగా మిసెస్ కౌసల్య చేతులమీదుగా శ్రీమతి లక్ష్మి రాజేశ్వర్రావుకి అందజేశారు, రాయుడుగారు. అతని ఉదారతకి కరతాళ ధ్వనులు మిన్ను ముట్టాయి.

అందరితో కలిసి, మూర్తి కూడ చప్పట్లు కొట్టాడు.

ఆ సమయంలో అతని గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. రాజేశ్వర్రావు పగలబడి నవ్వుతున్నట్లు అనిపించింది.

మనల్ని చూసి, భయపడే మనుషుల్ని చూసి,మనమే భయపడుతున్నాం. చట్టాన్ని తిరస్కరిస్తున్న వాళ్ళను మనమే ప్రోత్సహిస్తున్నాం రాయుడుగారు నాప్రాణాలు తీస్తారా, ఏఁసార్?"

★

కట్నాలు తీసుకోవచ్చు!

నేను కట్నం తీసుకునే పెళ్ళి చేసుకున్నాను!

ఆడపిల్లల తండ్రుల్ని అష్టకష్టాలు పెట్టి యిన్నాళ్లూ వేధించుకు తిన్న మామూలు కట్నం కాదు. అంటే, గుట్టు చప్పుడు కాకుండా గుంజుకునే "వరకట్నం" కాదు. నేను తీసుకున్న కట్నం నీతికీ నిజాయితీకి మారుపేరు. వర్ణాంతర వివాహానికి మద్దతుగా ప్రభుత్వం మా దంపతుల కిచ్చిన ప్రోత్సాహక బహుమతి.

వరకట్నం ఆశించే దురాశాపరుల్ని శిక్షించే ప్రభుత్వం మమ్మల్ని మనసారా ఆశీర్వదించింది.

వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందించింది.

ఇది ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 20 సూత్రాల్లో చెప్పక చెప్పిన అంతర్గత నైతిక సూత్రం.

ఈ కట్నం మీరూ పొందండి.

వరకట్న పిశాచాన్ని సమాజానికి దూరంగా పారద్రోలండి!

సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు.

జై మంగళా

ఎ. శ్యామలారాణి

జరిగిన కథ: చిన్నతనంలోనే తల్లి దండ్రుల్ని పోగొట్టుకున్న మంగళకు అండగా నిలిచి ఆమె ఆస్తిపాస్తుల్ని సంరక్షించి ఆదరించాడు చౌదరి. రామం కుటుంబంలో దాదాపు ఒక మనిషిగా మసలేది మంగళ. రామం భార్య గౌరి అంటే ఎంతో అభిమానం. రామం తమ్ముడు రాజంటే ఎంతో అనురాగం ఆమెకు. హఠాత్తుగా రామం మరణించాడు. ఆ బాధ తట్టుకోలేని రాజు మనశ్శాంతికోసమని చెప్పి గమ్యంలేని యాత్రకు బయల్దేరాడు. కన్నకు ప్రమాదకరమైన జబ్బు చేస్తే మురళీబాబు వైద్యంచేసి ఆదుకొన్నాడు. మురళీబాబు, గౌరిల మధ్య అక్రమ సంబంధాన్నారోపించి గ్రామస్థుల మధ్య నిందితులుగా నిలబెట్టాడు రంగనాథం. మంగళ ఆ అవకాశాన్ని ఉపయోగించుకొని మురళీబాబు, గౌరిల వివాహం జరిపించింది. మురళీబాబు గౌరినీ, కన్ననూ తీసికెళ్ళిపోయాడు. రాజు తిరిగొచ్చాడు. చెప్పుడు మాటలు విని గౌరిని అపార్థం చేసుకున్నాడు. చౌదరి కొడుకు గోవిందుకు పెద్ద సంబంధం చూస్తుండగా గోవిందు, తను ప్రేమించిన కృష్ణవేణిని గుళ్ళోపెళ్ళి చేసుకొన్నాడు. అందుకు మంగళ సహకారం వుందని తెలిసి చౌదరి మంగళపై మండిపడ్డాడు. రాజుకి మంగళపై కోపమొచ్చింది.

17

గోవిందొచ్చాడని తెలిసే సరికల్లా వసుమతి చట్టునలేచి హాలు మధ్య కొచ్చింది. రాజు కేశవులు, పాపయ్య, మరిద్దరు నౌకర్లు అక్కడాఅక్కడా నిలబడిఉన్నారు. నవవధువు కృష్ణవేణిని వెంటబెటుకుని కాస్త బెరుగ్గానే వచ్చాడు గోవిందు. ఏం జరిగి ఉంటుందో, ఎవరూ నోరు మెదపక పోయినా, ముఖాలు చూసి పోల్చుకున్నాడు.

ఇబ్బందిగా ఇటూ అటూ చూసి "నాన్నేరీ?" అన్నాడు జనాంతికంగా. ఏ ఒక్కర్నీ ఉద్దేశించడానికీ ధైర్యం చాల

నట్టుగా అన్నగారి అవస్త చెల్లెలికి జాలి గొల్పినట్టుంది.

"గదిలోకెళ్ళి తలుపు వేసుకున్నారు. చాలా కోపంగా వున్నారు.'' అంది వసుమతి. ఎలాగో తెగించి నువ్వింత పని చేశావు కాని, నా గతేమవుతుందో? అనే చిన్న దిగులు కూడా ధ్వనించిందా కంఠంలో. అవన్నీ గోవిందుకు బోధపడక పోయినా ఒక్క ఉదుటున చౌదరి ఉన్న గది గుమ్మం దగ్గరికెళ్ళి, ''నాన్నా తలుపు తియ్యండి!" అన్నాడు ధైర్యంచేసి.

"రాజూ! వాడున్నంతసేపూ ఈ తలుపులు తెరవబడవని చెప్పు!" లోపల్నించి సమాధానం వచ్చింది. కాని, గోవిందుకి కాదు.

"దయచేసి ముందు తలుపు తియ్యండి నాన్నా!" గోవిందు అలా ప్రాధేయ పడుతూంటే, రాజుకి ఏమూలైనా కాస్త జాలేసిందో లేదో చెప్పటం కష్టంగాని, ఏదో లాంఛనంగా "చౌదరిగారూ!" అని మటుకు పిల్చాడు.

"రాజూ! నేను వాడి ముఖం చూడ దల్చుకోలేదనీ, వాడి నుంచి ఏమీ విన దల్చుకోలేదనీ చెప్పు. సిగ్గుంటే వచ్చిన దారినే వెంటనే వెళ్ళమను!" ఉరిమాడు చౌదరి గదిలో నుండి.

గోవిందు ముఖం ఎరుపెక్కింది. "సరే, అలాగే కానివ్వండి. నేనేం తప్పు పని చెయ్యలేదు. సిగ్గుమాలిన పని అంత కంటే కాదు. వెళుతున్నా!'' అని, ఓ క్షణం ఆగి రాజుకేసి తిరిగాడు. "సారీ రాజూ! గెస్టుగా పిల్చి నీకు ఆతిథ్యమివ్వ లేక పోయాను. మరేమనుకోకు."

రాజుకి మతిపోయినట్టయింది. గోవిందు మరి కాస్త బతిమాలి చౌదర్ని క్షమాపణ వేడుకుంటేనో, లేక చౌదరే గోవిందు కెదురుపడి చెడామడా నాలుగూ దులిపేసి, చివరికి క్షమించేస్తేనో బాగుండేదని పించింది. కాని, అందుకు విరుద్ధంగా తండ్రి కొడుకులిద్దరూ ఎవరితోవన వారు పోతున్నారు. వసుమతికి కూడా ఇంచుమించు అలాగే అనిపిస్తూంది.


"నువ్వు ముందుగా ఒక్కముక్కైనా చెప్పకపోవడం తప్పు చేశావనిపిస్తూంది గోవిందూ!" నసుగుతూ అన్నాడు రాజు.

"ముందుగా చెప్తే ఏం జరుగుతుందో నాకు తెలుసు. నా ఒక్కడికి సంబంధించిన విషయాల్లో ఇంతవరకూ నాన్న ఎలా చెప్తే అలాగే చేశాను. కానీ, ఇది అలా కాదు. నాతోపాటు మరొక వ్యక్తి జీవితం కూడా ముడిపడి ఉంది. తీరా ఆయన కాదన్నాక ఎటూ తేల్చుకోలేకుండా తయారవుతున్నా న్నేను. ఇది కృష్ణ జీవిత సమస్య కావటంచేత నేనిలాగే చెయ్యవలసొచ్చింది" అన్నాడు గోవిందు.

వసుమతి డీలాపడిపోయి మూగగా నిల్చున్న కృష్ణవేణినే కన్నార్పకుండా చూస్తూంది. ఆమె ముఖం కళగా, అమాయకంగా వుంది. మాణిక్యం కూతురిగా చిన్నప్పటినుండి చలాకీ కావటం తప్పితే, ఆ ఇంటి కోడలు కావటానికి ఇంకే అడ్డంకులూ లేవనిపిస్తూంది.

గోవిందు కాసేపు చుట్టూ చూసి "మంగేది?'' అనడిగాడు వసుమతిని.

"నీ ధర్మమానని నాన్న దాన్ని కూడా గడపతొక్కద్దని పంపించేశార్లే!" ఉక్రో



షంగా లోపల ఆక్రోశాన్నంతటినీ సందు దొరికిందికదా అన్నట్లు ఆ ఒక్క ముక్కలోనే చెప్పేసింది.

"ఆ! అవెన్నాళ్ళులే? 'అన్న మాట లకి తెంపలేసు కుంటున్నా, రావే మహాతల్లీ!' అని ఆయనే వెళ్ళి పిలుచు కొస్తాడు-నాకా విషయంలో సందేహ మేమీలేదు కాని, ఇంతకీ అదేం చేసిం దని?" ఖాతరు లేకుండా అడిగాడు.

"ఏం చేసిందో నీకు తెలియదేమిటి?" దూకుడుగా అడిగింది వసుమతి.

మంగళ సంగతి వచ్చేసరికి మళ్ళీ రాజుకి వళ్లు మండిపోయింది.

గోవిందు చిన్నగా నవ్వేసాడు— "నేనంటే దానికి వల్లమాలిన ప్రేమ. ."

"అందుకే మీకిద్దరికీ ఒకేగతి పట్టిం దిప్పుడు!" విసురుగా అంది వసుమతి.

"సర్లే—నా మీద కోపం ఇంకెవరి మీదా చూపించక్కర్లేదని చెప్పు. పొర పాటు, తప్పు ఏమైనా ఉందనుకుంటే నాదికాని, అదేం చెయ్యలేదు. నేవెళ్తున్నా. ఈ ఇంట్లో నా అవసరంపడి స్వయంగా ఆయన పిల్చిన్నాడే వస్తాను మళ్ళీ—పద, కృష్ణా!" అని కదిలాడు.

"మాణిక్యం! నీ కూతురూ అల్లుడూ వచ్చినట్టున్నారు!" అని రంగనాధం కబు రందివ్వగానే వచ్చిపడింది మాణిక్యం రంకెలేసుకుంటూ. వచ్చిన టాక్సీలోనే వెనుదిరిగిపోతూన్న గోవిందు, కృష్ణవేణి నిశ్చేష్టులయి నిలబడిపోయారు. జనం గుమిగూడేరు.

లోపల కిటికీలోంచి ఆ దృశ్యం చూస్తూన్న చౌదరి రక్తం ఉడికిపోతూంది. ముందేదో దమాయించబోయిన మాణిక్యం గోవిందు ఉగ్రరూపం చూసి జడిసి కాస్త వెనక్కి తగ్గింది.



"మైనారిటీ తీరిన పిల్ల తను ఇచ్ఛానుసారం చేసుకున్న పెళ్ళికి అడ్డు పెట్టే వాడెవడూ లేడు' అట్టే నోరుచేసుకుని అడ్డ దిడ్డంగా మాట్లాడేవంటే, బలవంతాన మీ వృత్తిలో దించబోయావన్న నేరం మీద నీ మీద 'కేసుపెట్టవలసొస్తుంది— దురుద్దేశాలు మానేసి ఏమూలో రామా, కృష్ణా అనుకుంటూ హాయిగా బతుకు — నిజంగా నీకు కూతురన్న ప్రేమే ఉంటే కృష్ణని చూడాలనుకున్నప్పుడు రావచ్చు— వెళ్ళక" అన్నాడు గోవిందు. దానితో మాణిక్యానికి నోరు బందయిపోయింది. 'పిన్నమ్మా! నువ్వు సెప్పిందే నిజవం యిందే నాకు బుద్ధొచ్చిందే!' అని జీవ రత్నాన్ని తల్చుకుని లెంపలేసుకుంటూ, దివాలా తీసినదానిలా ఇంటిదారి పట్టింది.

"దౌర్భాగ్యుడు. అప్రాచ్యుడు నా కడుపున చెడబుట్టేడు!" చేతకానితనంలో ఇంకేం చెయ్యాలో తోచక కొడుకుని తిడుతూన్న చౌదరి నోట తిట్లు వినలేక కేశవులు చీదరగా బయటకొచ్చాడు.

అప్పటికే గోవిందు ఎక్కిన టాక్సీ కనుచూపు మేర దూరంగా పోయింది. "ఎల్లండయ్యా ఎల్లండి ఇంకేటి సూస్తా రిక్కడనోద్దెం?" చూడవలసినదేదో చూశా రుగా!' అన్నట్టు పోగయిన జనాన్ని తరిమి గేటు మూసేసి లోపలకు వచ్చాడు.

రాజు అచేతనంగా చూస్తూ నిల్చు న్నాడు.

వసుమతి జేలగా కన్నీళ్లు కారుస్తోంది. ఆమె అంతర్ఘోష అయితే రాజుకి తెలియదు గాని అలా ఏడుస్తూంటే మాత్రం చెప్ప రాని జాలేసింది.

"ఊరుకో వసూ! ఊరుకో!" అన్నాడు దగ్గరగా వెళ్ళి ఊరడింపుగా.

కాసేపు తర్వాత ఆ ఇంటి వాతావర ణంతో విసుగెత్తి, కేశవులుతో చెప్పేసి ఇంటికి నడిచాడు.


* * *

మధ్యాహ్నం రెండుగంటలవేళయింది. చౌదరి తలుపు గడియతెరచి బైటకు వచ్చాడు. వసుమతి సోఫాలో ఓ మూలకి ఒదిగి కూచుని నిశ్శబ్దంగా కన్నీళ్ళు తుడుచు కుంటూంది. ఆ దృశ్యం అతనికి మహా బాధాకరమనిపించింది.

"కూనని పెంచితే గండయింది. కూటి కుండలకి ముప్పయిందన్న సామెత ఋజువు చేశాడులే ఆ దౌర్భాగ్యుడు. వాడి కోసం మనం ఏడుస్తూ కూచోవడమేమిటి? తెలివి తక్కువ. లే అమ్మా లే భోజనాలు చేద్దాం పద!" అన్నాడు గంభీరంగా. చౌదరి కంఠం వింటూనే పాపయ్య చకచక టేబిలు సర్దేశాడు. చౌదరి, వసుమతి వచ్చి కుర్చీల్లో కూచున్నారు.

"కేశవులూ! రాజెక్కడున్నాడో పిలూ. పాపం! అతన్ని కూడా ఎండగట్టేను!" అన్నాడు నొచ్చుకుంటూ, అప్పటికి రాజుని పిల్చిన సంగతి జ్ఞాపకం వచ్చి.

"రాజు బాబెప్పుడో ఎలిపోనాడు బాబూ!" అన్నాడు కేశవులు. చివుక్కు మంది చౌదరి మనసు. అయినా వసుమతి



కోసం మొండితనం తెచ్చుకుంటూ అన్నంలో చేతులు పెట్టేడో, లేదో, మళ్ళీ ఆగిపోయాడు.

"అదేది?" అన్నాడు కోపంగా వసుమతి కేసి తిరిగి.

"అదెవరు?"

"మరెవరు? ఆ దెయ్యం!" కసురుకున్నాడు.

"దెయ్యమో, భూతమో 'ఊరిపిడుగొచ్చి పోలిసెట్టిని కొట్టింద'న్నట్టు, వాడు చేసిన ఘనకార్యానికి దాన్ని నానాతిట్లూ తిట్టి 'ఫోఫో' అని ఒకటే గోలపెట్టి తగిలేస్తే ఎందుకుంటుందింకా ఇక్కడ? దానికీ పౌరుషమేమరి!" విసుగ్గా అంది వసుమతి.

చౌదరికి కడుపులోంచీ తాటాకుల మంటపెట్టినట్టయింది. 'దిక్కు మొక్కు లేని అభాగిని ఎక్కడ ఘోరిస్తూందో. ఏమో వసుమతి తిండి తినలేదంటే తను విలవిల్లాడి పోతాడు దానికెవరున్నారు పాపం? దాని సంగతి పూర్తిగా తెలుసుండి కూడా, ఏదో మెల్లగా నాలుగు కేకలేసి ఊరుకోక, అంత కర్కశంగా పొమ్మన్నది నేనేనా?' అని మదన పడటం ప్రారంభించాడు చౌదరి.

వసుమతి దీర్ఘంగా తండ్రి కళ్ళల్లోకి చూసి ఏమో చదవ ప్రయత్నిస్తూంది.

"ఓహో అంతంత పౌరుషాలన్న మాట వేలెడేసి లేనివాళ్ళకి కూడా. ఇన్నేళ్ళొచ్చిననాకు లేదేమిటి పౌరుషం? బ్రతిమాలి తీసుకొచ్చి 'బువ్వ తినిపిస్తా' ననుకుంటూందేమో? వెళ్ళమను వెళ్ళమను చేసినదానికి పశ్చాత్తాపంపోయి పౌరుష మట పౌరుషం!" అంటూ పంతంగా భోజనాని కుపక్రమించాడేగాని. అతనికి ఒక్క ముద్దకూడా సవ్యంగా గొంతు దిగలేదు.

* * *



అప్పుడే ఊళ్ళోపెత్తనా లన్నీ ముగించుకుని ఇల్లు జేరుతూన్న రంగనాధానికి విసుగ్గా, కోపంగా, సీరసంగా నడుచుకు వస్తూన్న రాజు ఎదురు పడ్డాడు. 'మంచి సమయం మరో సమిధవేస్తే మంగళ రోగం పూర్తిగా కుదురుతుంది!' అనుకున్నాడు.

"ఇంత ఎండవేళ ఎక్కడికి బయల్దేరావు నాయనా? భోజనమైందా లేదా?" అని ఆప్యాయంగా పలకరించాడు.

"ఏం భోజనంలే బాబాయ్! పాపం, ఆయనో మూల, ఆ పిల్లో మూల ఎవరి మానాన వాళ్ళు కుళ్ళి కుళ్ళి బాధపడుతూంటే!"

"ఇంత బతుకూ బతికి ఇంటవతల చచ్చినట్టు, ఏమిటో, చౌదరికి పాపం, పాడురోజులు... పాముకి పాలుపోస్తే విషమయిందనీ ." అని ఉపోద్ఘాతంగా రెండు మాటలు చెప్పి, "అయితే తిండీ, తిప్పలు లేకుండా ఇంటికి పోతున్నావన్న మాట! ఈ రెండు ఝాముల వేళ వెళ్ళి ఒండుకుందామనా? పస్తులుందామనా? నీకింకా బాబాయన్న వాడొకడు అఘోరిస్తున్నాడు బాబూ అది మరచిపోకు. పద-పద భోజనానికి!" అంటూ రాజుని బలవంతాన తన ఇంటికి లాక్కెళ్ళాడు.

తిండిపెట్టిన కంటే ఎక్కువ, మంగళ మీద కావలసినన్ని నూరిపోసి తన పొట్ట నింపుకున్నాడు.

మంగళ గురించి అన్నిమాటలు వినవలసి వచ్చినందుకు రాజుకు చాలా బాధగా వుంది. మళ్ళీ, జన్మలో మాటపడే పరిస్థితి రాకుండా, బాగా తెలిసొచ్చేలా ఆ పిల్లకెలా బోధపరచాలా అన్న యోచనలో పడ్డాడు.

* * *

ఈవాళ్ళెక్కడా మంగళ మనసు మనసులో లేదు. ఎవరికీ—ముఖ్యంగా రాజు ఎదటపడటానికి ముఖం చెల్లడం లేదు. తండ్రిలా చూసే చౌదరిచేత, నలుగురి ముందూ అవమానంగా గెంటబడింది. అందరూ తన నదోలా చూస్తున్నారు. అలాంటి చూపుల్ని ఎప్పుడూ ఖాతరు చెయ్యకపోయినా, ఈవాళ సూదులు గుచ్చుకుంటూన్నట్టుంది.

రాజేమిటంటాడో! ఏమో! అతనికి తను మాట పడటం బొత్తిగా కిట్టదు. అతని కనుగుణంగా తిరగాలని ఎంత ప్రయత్నించినా సాధ్యపడలేదు. ఇప్పటికే తనమీదున్న బోలెడు ఫిర్యాదులు రాజుకెంతో కష్టం కలిగించాయి. చివరి హెచ్చరిక కూడా అయిపోయింది. అది అతను ఎంత నెమ్మదిగా చెప్పినా తన హృదయానికి సూటిగా పలుగులాగే తగిలింది. గత్యంతరం లేదిక. రాజు రెండు కాళ్ళూ పట్టుకుని. జరిగినదానికి క్షమించమని వేడుకుని, లెంపలేసుకోవాలంతే—" అనుకుంటూ వంటరిగా ఎక్కడెక్కడో గడిపి ప్రొద్దుగుంకబోయేవేళకు ఇల్లు చేరుకుంది మంగళ.

తలుపులు తెరచే ఉన్నాయి. పెరట్లోంచి ఆవు ఒకటే అరుస్తూంది. ప్రాణాలు బిగపట్టుకుని అడుగులో అడుగు వేసుకుంటూ గుమ్మంలో అడుగుపెట్టింది.

రాజు లాంతరు వత్తి బాగా హెచ్చించేసి పుస్తకాల షెల్ఫు దగ్గర కుర్చీలో కూచుని ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు.

గిల్ . గిల్ .... గిల్ . టక్కున మువ్వల శబ్దం ఆగిపోయింది.

వెనక్కి తిరిగి చూశాడు రాజు. మంగళని నఖశిఖ పర్యంతమూ ఓ మారదోలా పరికించి మళ్ళీ పుస్తకంలో తల దూర్చేశాడు. ఆ చూపులు తనను దహించి వేస్తున్నట్టుగా విలవిల్లాడుతూ "రాజూ!" అంది, బాధగా మంగళ.

చివ్వున మంగళకేసి తిరిగాడు రాజు. "నీ నోటితో నన్ను పిలవకు. వింటూంటే నాకు నాకు...." ఏదో గట్టి మాటవాడి మంగళని భయపెట్టాలనిపించింది రాజుకి. "చాలా అసహ్యంగా ఉంది!" అనేశాడు. 'అసహ్యం' అన్న మాట వాడాలని మాత్రం రాజు అనుకోలేదు. నోరు జారి వచ్చింది.

రాజు కావాలని అలాంటి మాట అనలేడని ఎంత సముదాయించుకున్నా మంగళకా ముక్క చురకలాగే తగిలింది. అయినా కిమ్మనలేదు.

"నన్ను క్షమించు రాజూ! ఇంకెప్పుడూ జన్మలో నీ కిష్టంలేని పనులు చెయ్యను" అని వెంటనే కాళ్ళమీద పడట మొక్కటే శరణ్యమనుకుంటూ ఆ మాటలు నాలుగైదుసార్లు, పది-పదిహేనుసార్లు తన నోటిలోనే ఉచ్చరించుకుని, చివరికి పెదవులు తడుపుకుని మెల్లగా నోరు విప్పబోయింది.

"మళ్ళీ ఎందుకొచ్చావిక్కడికి? పరువు మర్యాద నీ కక్కర్లేకపోయినా నాకు కావాలి."

"అంటే?" అంది అనాలనుకున్న మాట మరచిపోయి, పౌరుషం తన్నుకొస్తూంటే.

"హుఁ, 'పరువు—మర్యాద' అంటే ఏమిటో కూడా తెలియని....తెలియనిదాని వన్న మాట!"

"రాజూ!" బెబ్బులిలా హుంకరించింది మంగళ కాళ్ళమీద పడాలన్న విషయం విస్మరించి.

"షటప్! నా పేరెత్తవద్దని నీకెన్నిసార్లు చెప్పాలి?" కాళ్ళబేరానికి రావలసిందిపోయి మంగళ పెంకెగా ఎదురు తిరుగుతున్నట్టు తోచింది రాజుకి.

మంగళ బాధగా పెదవుల నడుపులో పెట్టుకుంటూ పక్కకి తిరిగిపోయింది.

'చెయ్యదల్చుకున్న పనేదో మౌనంగా ఉండే చేస్తూంటుంది'-ఈమారంత తేలిగ్గా

అన్నీ కన్నీళ్ళే

రాళ్లు
ముళ్లు
ఏరుదామని వెళితే—
కన్నీళ్లు కూడా దొరికాయి
దోసిలలో కన్నీళ్లు పట్టి చూస్తే—
అందులో రాళ్లు—ముళ్లు...
దారిద్ర్యపు బంధువులు!
గబుక్కున త్రాగేశాను
అందుకే నేను రాస్తున్న కవితలో
కన్నీళ్లు—

—సి హెచ్. మధు



వదిలి పెట్టకూడదనుకున్నాడు రాజు.

"వెళ్ళు — ఇక్కడుండద్దు!" కరుకుగా అన్నాడు. చౌదరి ఇంట్లో కూడా చోటు లేకుండా చేసుకున్న మంగళ, తన బలహీనతను గుర్తించి ఈ మాటతోనైనా దిగిరావాలని.

"ఎక్కడి కెళ్ళమంటావ్?" మంగళ ఆ మాటంటున్నప్పుడు లోనుండి తన్నుకొస్తున్న కన్నీటి ప్రవాహాన్ని కట్టేసి ఉంచకుండా ఉంటే, కనీసం ఒక్క బొట్టయినా ఆ కళ్ళలో సుళ్ళు తిరుగుంటే, ఎదుట వాడి హృదయం ద్రవించకతప్పదు. అంత దయనీయ స్థితిలో ఉన్న ఆమెను తిరిగి ఒక్క మాటనడానికి కరకు గుండె వాళ్ళకి కూడా మనసొప్పదు. కాని మంగళ కళ్ళల్లో నిర్లక్ష్యం కనుపించింది రాజుకి.

"ఎక్కడి కెళ్ళమని నన్నడుగుతావేం? ఊరిలోని సానిపేటలు. చచ్చటి పేటలూ అన్నీ నీవేగా! "పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా?' అని ఊరికేఅన్నారా?"


తన పశ్చాత్తాపాన్ని తెలియజెయ్యడానికి కూడా అవకాశమివ్వని రాజు అంతరంగమేమిటో మంగళకి అంతుపట్టకుండా పోతూంది.

"ఏం? నా నోటితో నీపేరు పలికినందుకీ అసహ్యించుకున్న వాడివి, నన్నిన్నిమాటలనే హక్కు నీకేమిటుంది?" చాలా సేపు ఆలోచించాకనే మంగళ అలా అంది. అయితే 'హక్కు నాక్కాకపోతే ఇంకెవరికి?' అంటూ రాజు పేచీకి దిగాలన్న ఆమె ఆశ మాత్రం నిరాశే అయింది.

"నిజమే! నాకేమీ హక్కులేదు. వద్దు కూడా!" ఇప్పటికైనా పొగరు తగ్గి మంగళ కాళ్ళ బేరానికి వస్తుందని రాజు ఎదురు చూసాడు.

మంగళ నీరు కారిపోయింది. "హక్కు లేదు. వద్దు కూడానా! ఛీ! ఈ మాటంటూన్నది నువ్వేనా? ఆ రామం బావ తమ్ముడివేనా? ఇంత చదువూ చదివి, చదువులో నీ అంత తెలివైనవాడు లేడనిపించుకున్న రాజువేనా? అవున్లే కప్పకి నుయ్యే ప్రపంచం. నీకు నీ చదువేలోకం. ఈ లోకాన్నర్థం చేసుకోగల తెలివితేటలు నీకు సున్న అని తెలియని నేనే నీగురించి ఏమేమో గొప్పగా ఊహించాను. చదువుకున్న వాడికంటే చాకలాడు మెరుగన్న సామెత. నీలాంటి వాళ్ళ నుద్దేశించి పుట్టినదే అయ్యుండాలి." రాజు ముందు తలవంచి సాధించినకంటే, ఎదిరించి సాధించటమే ఏకైక మార్గంగా గోచరించింది మంగళకి.

రాజు పూనకం వచ్చినట్టు లేచాడు. 'అది దెయ్యప్పిల్లరా నాయనా! దాన్ని నువ్వేమి అదుపులో పెట్టగలవు? మహా మహా వాళ్ళని తాటాకు బొమ్మల్నిచేసి అదో ఆటాడించేస్తూంటే, నిన్ను ఖాతరు చేస్తుందా' అని మధ్యాహ్నం రంగనాథం అన్నప్పుడు అదో సవాల్‌లాగ ధ్వనించింది రాజుకి. కాని, ఆ మాటలే ఇప్పుడు జ్ఞాపకం వచ్చి వికృతంగా వెక్కిరిస్తున్నట్టు అవుతూంది. 'ఆ మాత్రం అదుపులో పెట్టుకోలేని మగాడివి పెళ్ళి కూడా ఆడతావా? 'అని పాలెం మొత్తం తనను



'సీతమ్మ సంతానం'లో చలం, రోజారమణి

చూసి వేళాకోళంగా నవ్వుతున్నట్టనిపిస్తూంది. అతను ఒళ్లు మరిచిపోయాడు. ఆ కోపంలో ఈ మాట అనకూడదని కూడా మరచిపోయాడు.

"అవున్లే-కులమూ, గోత్రమూ లేని లేచివచ్చిన-తల్లిదండ్రులకి పుట్టిన నువ్వు గొప్పదా...."

"రాజూ!!" 'లేచివచ్చినతల్లిదండ్రులు' అన్నమాట చెవులపడుతూనే పులిలా చూస్తూ మీద కురికి నంత పనిచేసి, రెండు చేతుల్తో అతని గుండెలమీది చొక్కా పట్టుకుని, బలంగా మనిషి నటూ ఇటూ గుంజాయించి, విసురుగా ఒక్కతోపు తోసేసింది మంగళ. రాజు పందిరి మంచాన్ని సరాగా పట్టుకుని ఎలాగో పడిపోకుండా నిలదొక్కుకున్నాడు.

మంగళ కళ్ళల్లో నిప్పుల వర్షం కురుస్తూంది.

ఆ పిల్ల ఎన్నోసార్లు తనతో పోట్లాడింది. పేచీలు పెట్టింది. వేళాకోళాలు చేసింది. ఎన్ని మాటలన్నా దులపరించకుని, ఎప్పుడూ నీకన్న ఓ మెట్టు పైదాన్నే సుమా! 'అంటూ తన ఆధిక్యత నిలబెట్టకుంది. కాని, ఇలాంటి అపరకాళికావతారంలో మాత్రం రాజు కెన్నడూ దర్శనమివ్వలేదు.

అదే తను కాక, మరొకరయిఉంటే మంగళవాళ్ళ పేగులుతీసి మెళ్ళో తప్పవేసుకుని ఉండే దనిపించింది రాజుకి ఒక్కసారి తల విదుల్చుకుని, దిమ్మవదినట్టుగా మళ్ళీ చూసాడు మంగళకేసి.

ఈసారి మంగళ నేత్రాలు ఎర్ర బాదం పళ్ళలా ఉన్నాయి. ఆ నేత్రాల్లోం ఉబికి ఉబికి ప్రవహిస్తూంది కన్నీర



ఆమె అలా చూస్తూనే ఉంది.

మందలించబోయి, అవమానించి ఘోరాపరాధం చేసానని కుళ్ళిపోయాడు రాజు. కాని, మంగళను క్షమాపణ కోరడాని కతనికి మాటలే లేవనిపిస్తూంది.

"తల్లిదండ్రు లెవరో, వాళ్ళ కుల గోత్రాలేమిటో, వాళ్ళు పెళ్ళి చేసుకున్న వాళ్ళో, లేచివచ్చినవాళ్ళో-ఆ వివరాలన్నీ తెలిసిన అమ్మాయినే పెళ్ళాడి సుఖంగా ఉండు రాజూ! నువ్వనుకుంటూన్న పరువు మర్యాదలు' లేని నన్ను మరచిపో!" అనేసి వెనుతిరిగి చూడకుండా కన్నీటి ధారలతోనే గుమ్మం దిగిపోయింది మంగళ.

మంగళ వెళ్ళిపోయిన చాలాసేపటి వరకూ రాజులో చలనం రాలేదు-అచలనం కలిగేసరికి అతన్నెక్కడలేని నీరసం ఆవరించింది. తనను చూస్తే తనకే అసహ్యం కలిగింది. అప్పటివరకూ జరిగినవి 'కల' అయితే బాగుండు ననుకుని బాధగా గుండె రాసుకున్నాడు. అది 'కల' కాదు నిజమే' దాని ప్రత్యక్ష సాక్షిని నేనున్నాను మాడంటూ మంగళ ఆవేశానికి గురయిన ఎంకి చొక్కా వేళ్ళకు అడ్డుపడింది. మధ్యాహ్నం రంగనాథం ఇంటికి వెళ్ళడం చాలా పొరపాటనిపించింది. అసలే స్థిమితంగా లేని తనకు అగ్నికి ఆజ్యం తోడయినట్లు, మంగళ మీద పోటీలతో తన సోదర గొట్టిన రంగనాథం కనిపిస్తే మిలి మింగేయాలనిపించింది.

'తప్పదు. ఇదివరకు తనెన్ని మాటలన్నా తనమీద ఉన్న ప్రేమతోనో, గౌరవంతోనో అన్నీ మరచిపోయి చిలిపిగా తిరిగేది-ఇప్పటికి మంగళ మనసు పూర్తిగా విరిగి పోయుంటుంది.' అనుకుంటూంటే, తను వంటరివాడి నయిపోయానన్న భయంకరమైన భావం మొలకెత్తి రంపపు కోతపెట్ట సాగింది రాజును. కూలదోసినట్టుగా వాలు కుర్చీలో జారిపోయాడు.

18

రాత్రి ఎనిమిది గంటలు దాటి ఉంటుందప్పుడు. అయినా పల్లెలో అది అర్ధరాత్రి లాగే ఉంది. వెన్నెల రాత్రులు కావటంచేత బాటలు మాత్రం స్పష్టంగా కనుపిస్తున్నాయి.

మంగళ శారీరికంగానూ, మానసికంగానూ బాగా దిగజారి పోయింది. ఉదయమంతా ఆమెను ఆకలి, భయం, దిగులు పీల్చి పిప్పిచేసాయి. ఇప్పుడు ఇదీ తన బాధ అని చెప్పుకోలేని అయోమయావస్థలో ఉంది. పిచ్చిదానిలా ఊగుతూ-జోగుతూ ఎటో బాట కనిపించిన వేపు నడచిపోతూంది.

క్రమంగా కళ్ళు మసకబారి, కాళ్ళు ఒక్క అడుగేనా ముందు కెయ్యమంటూ మొండి కెయ్యటం ప్రారంభించాయి. నిస్సత్తువగా బాట ప్రక్కనున్న ఓ రాతి బండమీద కూలబడింది మంగళ.

ఎక్కడినుంచో మువ్వల సవ్వడి సన్నగా వినిపిస్తూంది. క్రమంగా ఆ ధ్వని సమీపించింది-మంగళ బలవంతాన కనురెప్పలెత్తి చూసింది. ఒంపెద్దు బండి

తోలుకుని, కూనిరాగాలు తీసుకుంటూ వస్తున్నాడు గంగులు.

"మంగమ్మా! నువ్వా?" మంగళను భయంగా చూస్తూ వాడే పలకరించాడు. మంగళ వాలిపోతున్న కనురెప్పలెత్తి ఏదో చెప్పబోయి చెప్పలేక పోతూంది.

"ఇయ్యాలప్పుడి ఏందుకొచ్చినావ్ మంగమ్మా-ఇయన్ని గోరీలు! ఏం ఒంట్లో సరినేదేటి-ముందల బండెక్కు--ఇంటికాడ దిగబెడతా!"

మంగళ తూలుతూ లేచి బండిదగ్గర కొచ్చింది. ఎక్కడమే కష్టమయింది.

"ఏటయింది మంగమ్మా నీకు!" మళ్ళీ భయంగానే అడిగాడువాడు. 'ప్రాణాలు పోయే ముందరిలాగె కాబోలనిపిస్తుంది' అనుకుంటున్న మంగళ "ఏం ఏం లేదు. నన్ను లలితమ్మ ఇంటికి తీసుకెళ్ళు" అంటూ కళ్ళు మూసుకుని గూడుకు జారబడింది. ఏమీ అర్థంకాక, బుర్ర గోక్కుంటూ "ఎహేయ్" అని ఎద్దు నదిలించాడు, తొలిరోజు ఉదయాననగా పట్నం పోయి, అప్పుడే వస్తున్న గంగులు.

కొంచెం రోజులకు ముందే తల్లిని తీసుకొచ్చి కాపురం పెట్టిన లలిత ఇల్లు ఆ రోజు కాశ్రయమయింది మంగళకు. విస్తుపోతూ వచ్చిన లలిత మంగళను జాగ్రత్తగా లోపలికి తీసుకెళ్ళి ఎన్నో ప్రశ్నలు వేసింది. కాని దేనికీ సమాధానం రాలేదు. చౌదరిగారింట్లో జరిగిన గొడవ అప్పటికే పాలెమంతా ప్రాకిపోవటంచేత, మంగళ పడుతూన్న బాధకు అదే మూల కారణమనుకుంది.

"అయినా, నువ్వా పెళ్ళికి వెళ్ళడం



పొరపాటయింది. ఏమైనా అంటే 'స్నేహమో, స్నేహమో!' అంటావు నువ్వు. స్నేహితురాలి కోసం ఆ మాత్రం చెయ్యడంలో తప్పులేదంటావు. కాని మీలాంటి స్నేహాలు నిన్నే గతి కీడుస్తున్నాయో చూసావు కదా? నిష్కారణంగా గొడవంతా నీమీదికొచ్చిందిప్పుడు. చెప్తే వినవు కదా!" అంటూ లలిత ఏమేమో బాధ పడుతూంటే అన్నిటికీ మూగగా చూస్తూ ఊరుకుంది మంగళ.

ఆరాత్రి రాజుకి మంగళకి కూడా కంటి మీద కునుకు పడలేదు.

* * *

గోవిందు వెళ్ళిన దగ్గర్నుంచీ ఎవరో ఒకరు పనిగట్టుకుని చౌదరి దగ్గరకు వస్తున్నారు. సానుభూతిగా కొందరు, వెక్కిరింతగా కొందరు పరామర్శించి వెళ్తున్నారు. చౌదరి పైకి ఏమీ అనలేకపోయినా చాలా చిరాకుగా ఉన్నాడు. ఏరాత్రి వేళ కయినా ఓ మారు వచ్చి కనపడదా అనుకున్న మంగళ, తెల్లవారి, జాము పొద్దెక్కుతున్నా ఇంతవరకూ అయిపులేదు. కసిరి పొమ్మన్నాడేమో తిరిగి ఆ పిల్ల కళ్ళపడితే గాని అతనికీ మనసు శాంతించదు.

ఉదయం లేచి "అది వచ్చిందా?" అని ముమ్మారు కేశవులుని అడిగాడు-వసుమతి నడిగితే ప్రమాదమని!

"లేదు బాబూ!" అనే అంటున్నాడు కేశవులు, ధైర్యంచేసి పిలవమన్నారా?' అంటే చీవాట్లు తినవలసి వస్తుందేమో నన్న భయంతో.


'మంగళ వసుమతి దగ్గరికి కాక ఇంకెక్కడకు వెళ్తుంది?' అనుకున్న రాజు. ధైర్యంచేసి ఆమె ముందుకి వెళ్ళటానికి సిగ్గుపడుతున్నాడు. కోపంలో. అనాలోచితంగా, అవివేకంగా అనేసిన మాట తప్ప ఆ పిల్లఎడల తన కేనాడూ హీనభావం లేదని ఎలా చెప్పాలా? అని తనలో తనే సతమత మవుతున్నాడు.

ఉదయం పది గంటలు దాటుతూంది. అంతవరకూ వచ్చే పోయేవారి రొదతో విసుగెత్తిపోయి అప్పటికి కాస్త ఊపిరి తీసుకుందికి తీరిక చిక్కిన చౌదరి-కండువా భుజాన వేసుకుని లేచి మెల్లగా చెప్పులు తొడుక్కుని, ఎవరికీ తెలియకుండా గుమ్మం దిగబోతున్నాడో లేదో గేటు తీసుకుని ఉత్తరాల నరసయ్య "దండం బాబూ" అంటూ వచ్చి బాగా దళంగా ఉన్న ఓ కవరు చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు.

చౌదరి ఆ కవరుపై దస్తూరీ కేసి సునిశితంగా చూచాడు. ఆ తర్వాత అతనికి పరిచితంకాదు. అటూ ఇటూ తిప్పి కళ్ళజోడుకోసం జేబులు తడుముకుని, గదిలోకి వెళ్ళబోతూంటే "ఉత్తరమా, నాన్నా? ఎవరిదగ్గర్నుంచీ" అంటూ లోనుండి వసుమతి వచ్చింది.

"చూడమ్మా, ఎవరి దగ్గర్నుంచో! ఏమిటో నాకు సరిగా ఆనకుండా ఉంది" అని కవరు వసుమతి చేతికిచ్చాడు చౌదరి.

"గౌరవనీయులైన చౌదరిగారికి . రంగారావు సవినయంగా నమస్కరించి వ్రాయునది ." అని చదివి, అక్కడే ఆగిపోయింది వసుమతి.



"ఎవరు నాన్నా ఈయన?"

"నాకూ తెలియడం లేదమ్మా! చదువు చదువు" అని తేలిగ్గా కూర్చున్నాడు చౌదరి.

వసుమతి తిరిగి చదవడం ప్రారంభించింది.

"మీకు ఏమాత్రమూ పరిచయం లేని నా వద్ద నుండి ఈ ఉత్తరం రావడం మీకు చాలా ఆశ్చర్యం కలిగించవచ్చు. తమ గురించి నేను ఒకప్పుడు తమ పాలెం వాస్తవ్యులయిన రామినాయుడు గారి ద్వారా విన్నాను. వ్యవహార విషయంగా వారు మా ఇంటికి వచ్చిన సందర్భంలో కాకతాళీయంగా, ఒక అపూర్వ రహస్యం బైట పడింది.

"సర్వమంగళ పేరుతో నాకొక మనుమరాలున్నదని ఆమె, తమ చల్లని ఆశ్రయములో క్షేమముగా ఉన్నదని తెలిసిన పిదప నిరాశ నిస్పృహలతో వృద్ధాప్యంతో కుంగిపోయిన నాకు కూడా ఆనందంలో చెప్పలేని శక్తి వచ్చినట్లయింది. ఆ శక్తితోనే సహృదయంతో తమబోటి ఉత్తములు నన్నర్థం చేసుకుంటారని ఆశిస్తూ ఈ విధముగా జరుగుటకు కారణము-నా గాధను తమకు క్లుప్తంగా మనవి చేస్తున్నాను."

ఆ వాక్యాలు చదివి ఉక్కిరి బిక్కిరవుతూన్న వసుమతిని "ఏదీ ఏదీ తొందరగా చదువమ్మా!" అంటూ మరింత హడావిడి పడిపోయాడు చౌదరి.

"మా స్వగ్రామం బొబ్బిలి. ధైర్య సాహసాలకూ. వీరత్వానికీ పెట్టిన పేరైన వెలమకులం మాది. నాకు ఒక్కగానొక్క కుమార్తె పార్వతి. బాల్యంలోనే మాతృహీన కావడంతో అతి గారాబంగా పెంచుకొచ్చాను.

"పార్వతి చాలా తెలివైన పిల్ల. పసితనం నుంచీ ఆమె ప్రతి పనిలోనూ



ఎంతో చాకచక్యం చూపించేది. అన్నిటినీ మించి ఆమెకు చదువులోగల తెలివితేటలు, ఆసక్తి అఖండమైనది. కాని, అప్పటి రోజులు వేరు. మాలో సంప్రదాయముగా వస్తున్న 'ఘోషా' పద్ధతి మిగిలిఉంది. సాటివారిలో వేలెత్తి చూపబడటం సమ్మతంకాని నేను పార్వతిని బలాత్కారంగా స్కూలు మాన్పించవలసి వచ్చింది. పార్వతికి ఇంట్లో ఏమీ తోచేది కాదు. అందరిలాగే తనూ స్కూలుకి వెళ్ళి ఎందుకు చదువుకో కూడదని చాలా అల్లరి పెట్టేది. పాత పద్ధతులు, పురాతనపు చాదస్తాలూ ఆమె కసలు గిట్టేవి కావు.

"పార్వతి మీద ఎంత ప్రేమ ఉన్నా, నా చుట్టూ వున్న సమాజాన్ని ఎదిరించ గల సాహసం నాలో లేకపోయింది. సన్నిహితులంతా పార్వతికి పెండ్లి చేసెయ్యమని సలహా ఇచ్చారు. అయితే ఆమె కన్నివిధాలా తగిన వరుడ్ని తేగల గటం కూడా ఒక పెద్ద సమస్యగా పరిణమించింది నాకు. అంతస్తులోనూ, అణకువలోనూ, విద్యా-సంస్కారాల్లోనూ, అంద చందాలలోనూ ఎటూ తీసిపోని వాడినే అల్లుడిగా చేసుకోవాలని నా అభిలాష. రోజులు మెల్లగా దొర్లిపోతున్నాయి.

"సరిగ్గా అలాంటి సమయంలో నా స్నేహితుడు కొడుకు గోపాలరావనే అబ్బాయి చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగాన్వేషణలో మా ఊరు వచ్చాడు. వాళ్ళు ఆర్థికంగా చాలా ఇబ్బందులలో ఉండుటవలన, ఎలాగైనా నన్ను సిఫారసు చేసి అతనికి ఉద్యోగం ఇప్పించమని నా స్నేహితుడు రాసేడు. కాని, అప్పట్లో ఎక్కడా ఖాళీలు లేకపోవడం చేత నేనతనికి ఎటువంటి సహాయమూ చెయ్యలేక బాధ పడుతూ ఆ సంగతి పార్వతితో చెప్పేను. ఆమె కాసేపు ఆలోచించి నాకొక సలహా చెప్పింది. తనకు ఎటూ చదువుకోవాలని ఉంది. స్కూలుకు పోవడానికి వీలులేదు. గోపాలరావుకి ఉద్యోగం కావాలి.

అందుచేత అతనికి మంచి జీతం ఇచ్చి తనకు చదువు చెప్పే ఏర్పాటు చెయ్యమన్నది. నేను ఊరికే ధనసహాయం చెయ్యబోతే వాళ్లు అభిమాన పడతారు, కనక నాకా సలహా నచ్చింది.

"పార్వతి సంతోషమే నాకు సంతృప్తి. గోపాలరావు పార్వతికి చదువు చెప్పటం ప్రారంభించాడు. అతని నడవడి, వినయ విధేయతలు నాకెంతో నచ్చాయి. పార్వతి తిరిగి చదువు మొదలెట్టేక చాలా ఆనందంగా కనుపించింది.

"ఇలా సుమారు ఆరు నెలలు గడిచాయి. గోపాలరావు మా ఇంట్లో ఒక వ్యక్తిగా పూకు బాగా అలవాటు పడిపోయాడు. వేసవిలో పార్వతి స్కూలు ఫైనలు పరీక్షకు వెళ్తానని పట్టుబట్టి చదువుతూంది. ఆమెకు తగిన వరుడి కోసం నే నో ప్రక్క నా ప్రయత్నాలు అంతకంటే పట్టుదలగా చేస్తున్నాను.

"ఒక రోజు నా పరిచయస్థు డొకడు పై ఊరి నుండి వచ్చాడు. ఆ రోజు

భోజనానంతరం, నేనూ అతనూ చదరంగ మాడుకొంటూ, పిచ్చా పాటీలో పడ్డాం. మాటల సందర్భంలో అతను గోపాల రావు గురించి ప్రస్తావిస్తూ 'బుద్ధిమంతుడు చదువుకున్నవాడు - చక్కగా ఉన్నాడు. ఇల్లరికం ఉండమన్నా ఉంటాడు, మీ పిల్లనిచ్చి పెళ్ళి చేసెయ్‌రాదా? నీకూ ప్రాణానికి హాయిగా ఉంటుంది" అన్నాడు.

"నే నెన్నడూ అలాంటి ఆలోచన చెయ్యలేదు. మా అంతస్థుకి తగిన ఘన మైన సంబంధం చెయ్యాలన్న దృష్టిలో ఉన్న నాకు అతని మాటలు చాలా వెగ టుగా తోచాయి. అది జరగటం అసం భవమని, నా వద్ద ఇక ఎన్నడూ అటు వంటి ప్రస్తావన తేవద్దని చాలా గట్టిగా మందలించా నతన్ని.

"కాని, తరువాత బాగా ఆలోచించగా చూసేవాళ్ళెవరైనా ఇంకా అలాగనే అవ కాశముందనిపించి, వీలయినంత వేగం గోపాలరావుని వాళ్ళ ఊరు పంపిం చెయ్యడం చాలా అవసరమని తోచింది. ఈ సంగతి పార్వతితో చెప్తే ఏమి బాధ పడుతుందో. ఆమెను బాధించి నేను భరించగలనా? దీనికేమిటి మార్గమని నాలో నేనే పరితపిస్తున్నాను. ఆ రోజు సాయం కాలమే నా స్నేహితుడు వెళ్ళిపోయాడు.

"ఉదాసీనంగా ఉన్న నన్ను పార్వతి, గోపాలరావు కూడా కనిపెడుతున్నారని పించింది. తొందరపడి ఏమాటా అని అవతలివాళ్ళ మనసు నొప్పించకూడదను కున్న నేను వెంటనే ఏమీ అనలేక పోయాను. కాని నా బుర్ర మాత్రం ఆలోచించటం మానలేదు.

"ఆరోజు మాఘ శుద్ధ ఏకాదశి, శ్రీ వేణుగోపాలస్వామివారి కల్యాణం జరుగు తూంది. చికాకుపడిన మనసుకి కాస్త ప్రశాంతంగా ఉంటుందేమోనని నేనూ ఆలయానికి వెళ్ళేను. రాత్రి రెండు గంటలవేళ నే నింటికి తిరిగి రాబోయే సరికి ఇల్లు భోరుమంటూంది. తలుపులు దగ్గరగా చేరవేసి ఉన్నాయి. నా కెదురుగా టేబిలు మీద పార్వతి దస్తూరీతో ఓ ఉత్తరం కనిపించి, నా గుండె దడదడ లాడింది.

"ఆ రోజు పార్వతి రాసిన ఉత్త రాన్ని యథాతథంగా మీ ముందు ఉంచు తున్నాను.

"నాన్నా! మీకు బాధ కలిగిస్తున్నం దుకు క్షమించండి. మధ్యాహ్నం మీరూ మీ స్నేహితుడూ అనుకున్న మాటలు నా చెవిన పడ్డాయి. గోపాలరావు మాష్టారు మీకు నచ్చినా, మన అంతస్థుల భేదం మీకు నచ్చలేదని స్పష్టంగా చెప్పేరు. కాని నాకు మాస్టారు అన్ని విధాలా నచ్చారు. ఆస్తిపాస్తులు లేకపోయినా ఆయనకు మీరు కూడా మెచ్చే గుణ గణాలన్నీ ఉన్నాయి. ఆయనతో నా జీవితం సాఫీగా సాగిపోతుందన్న నమ్మక ముంది నాకు. మీతో చెప్తే మీరంగీక రించలేరు. మీ సంప్రదాయాలకూ, మీ చుట్టూ వున్న సమాజాన్నీ మీరెదిరించ లేరు. ఆ సంగతి నా చదువు మాన్పిం చిన నాడే బాగా బోధ పడింది నాకు.

(సశేషం)




ఫోటోలు తీయించుకోవడం!!

ప్రసాద్

"ఫొటోలు తీయడం ఎలా?" అన్న దాని గురించి బళ్ళకొద్దీ పుస్తకాలు వ్రాసి పడేసిన మహానుభావులు 'ఫోటోలు తీయించుకోవడం ఎలా?' అన్న విషయం గురించి కనీసం •వ్యాసమైనా వ్రాసిన పాపానపోలేదు. కానీ అదికూడా ఫోటోలు తీయడంతో సమానమైన కళ, విద్య అని నా అభిప్రాయం.

ఫోటో తీయించుకోవడం అంత సామాన్యమైన విషయం కాదు. ఏదో కార్టూన్లోలా ఫోటోగ్రాఫరు మన్ని కొండ అంచుమీద నుంచోబెట్టి, కెమెరాలోంచి చూస్తూ 'కొద్దిగా వెనక్కి జరిగితే బాగా



పడతారు' అని ద్వంద్వార్థంతో మాట్లాడినప్పుడు, మనం మంచి అర్థం తీసుకొని వెనక్కి జరిగితే, మన ఫోటో పడేది - మరుసటిరోజు పేపర్లో! తీయించుకొనే వాళ్ళలోకూడా టక్కరి వాళ్ళు లేక పోలేదు. పైన అరువు తెచ్చిన కోటూ, కింద పాత నిక్కరే వేసుకొచ్చి గుండెల దాకానే (బస్ట్) ఫోటో తీయించుకొని పెళ్ళి చూపులకు ఫోటో పంపించే వాళ్ళు కూడా వుంటారు.

"బస్ట్" అంటే గుర్తొచ్చింది. నేనోసారి అప్లికేషన్‌లో అంటించవలసిన ఫోటోకై స్టూడియో కెళ్ళాను 'బస్ట్' అని చెప్పాం గదా అన్న ధైర్యంతో పక్కనున్న స్తంభం ఏదో పట్టుకున్నాను. ఆ ఫోటోగ్రాఫరు చెవిటివాడట! నేను చెప్పింది వినకుండా ప్రొఫైల్ తీసిపారేసాడు!

ప్రజానాయకులూ, ఆఫీసర్లూ, అన్నిటి కంటె ముందు ఫోటోలు తీయించుకొనే కళ బాగా వంటబట్టించుకోవాలి. ఫోటో



గ్రాఫరు వచ్చేసమయానికి పక్కవాడి చేతిలోంచి చీపురు గుంజుకొని 'సాంఘిక కార్యకలాపాలలో కలెక్టరుగారి ఆసక్తి' అన్న హెడ్డింగుతో ఫ్రంట్ పేజీలో బొమ్మపడేందుకు వీలుగా పోజిచ్చే విద్య నేర్వాలి. మంత్రులుగూడా 'ప్రజాసేవలో మునిగిపోయిన నాయకమ్మన్యులు' (హరిజనవాడలో చిన్నపిల్లవాణ్ణి పలకరిస్తున్న దృశ్యం) లాటి ఫోటోలు తీయించుకొనే

టప్పుడు అతి జాగ్రత్తగా వుంటారు. ఒక ఫంక్షన్‌కి ఒకే మంత్రి వుంటే ఫరవా లేదు కానీ ఇద్దరు, ముగ్గురు వున్నప్పుడే వస్తుంది చిక్కు - స్థూలకాయుడైన మంత్రిని పక్కవాళ్ళంతా తిట్టుకుంటారు.- అందర్నీ 'కవర్' చేసేస్తున్నాడని. పెళ్ళిళ్ళ ఫోటోల్లో చూడండి. అన్ని ఫోటోల్లోనూ, పురోహితుడు ఎవరో ఒకర్ని కవర్ చేస్తూనే వుంటాడు. పెళ్ళికొడుకు కూడా మంగళ సూత్రం కడుతూ కెమెరా వైపే



చూస్తాడు కానీ కట్టుకోబోతున్న పెళ్ళాం కేసి చూడడు. ఫోటోగ్రాఫరు ఆ టైముకు నిద్దరపోతూ సరిగ్గా తియ్యకపోతే తాళి మళ్ళీ కట్టిస్తారు కూడా! - ఈ క్రేజ్ సహజం అనుకుంటాను. ఫోటోలో పడబోతున్నామని సెంటు రాసుకెళ్ళే వాళ్ళనీ, కొత్త చెప్పులు పడాలని కాళ్ళు ఎత్తిపెట్టుకొనే వాళ్ళనీ చూడలేదా మీరు? కనీసం మీ ఎస్సెల్సీ ఫోటో చూసుకోండి. మగపిల్లలంతా అన్నయ్యలా, టైలూ వాచీలూ, కొత్తగా వేసుకున్న పాంట్లు పడాలని ఉబలాటపడితే, ఆడపిల్లలు అక్కయ్యల చీరలతో పడాలని తాపత్రయ పడతారు. నా కదేమిటోగానీ ఫోటో అనగానే నెర్వస్‌గా ఫీలవుతాను. - (బయట వున్నంత అందంగా ఫోటోలో పడదని కామోసు!) స్టూడియోలో ఆ లైట్లు వెయ్యగానే నా కళ్ళు నీళ్ళు చిమ్ముతాయి: ఫోటో తీసే సమయానికి కీళ్ళు సడలి బుర్ర ఒరిగిపోతుంది! వెర్రి వాలకం పడుతుంది. చివరికివాడు .థాంక్యూ' అన్నాక హమ్మయ్య అనుకుంటాను.

ఫోటో చేతికి వచ్చేసరికి, నా కొళ్ళు మండుతుంది - అందులో వున్న ప్రేత కళ చూసి స్టూడియో వాడి దగ్గరికెళ్ళి అడిగితే, వాడు వెర్రివాణ్ని చూసినట్టు నవ్వి, "నీ మొహంలో లేని అందాన్ని నేనెక్కణ్నుంచి ఫోటోలోకి పట్రానయ్యా?" అంటాడు. ఈ మధ్య నేను వెళ్ళి అడగడం కూడా మానుకొన్నాను- వాడిచేత నా అనాకారితనం వేలెత్తించి చూపించుకోవడం యిష్టంలేక.

స్టూడియోల్లో ఫోటోల మోడల్స్ చూడండి - పెద్దగా బవిరి గడ్డం, మీసం పెట్టుకొని 'బాలనాగమ్మ' మాంత్రికుడి పోజులో నవ్వేవాళ్ళూ, ఫర్‌కాప్, గాగుల్స్ పెట్టుకొని 'రంగూన్‌రౌడీ'లా వుండే వాళ్ళూ, గడ్డం మాపుకొని సైడుపోజులో సిగరెట్టు కాలుస్తూ గాలిలోకి చూస్తూ వుండేవాళ్ళూ-వీళ్ళంతా 'ఇట్స్ ఏ మాడ్, మాడ్, మాడ్, మాడ్ వరల్డ్' అని పిస్తూంటారు.

★

ఇలాగే జరిగింది!

"ఏరా ఫ్రెండు విమల వచ్చిందట—"

హిమబిందు ఆనందానికి మేరలేదు. విమలా తనూ ఇంటర్‌లో క్లాస్‌మేట్స్. చక్కని స్నేహితులు. తను ఎమ్మే ప్రీవియస్‌లో ఉంది కాని, విమల పెళ్ళి చేసేసుకుని అమ్మకూడా ఐపోయింది. విమల పెళ్ళిలో తనూ స్నేహితులూ ఎంత అల్లరి చేశారని!

పెళ్ళయ్యాక విమలని చూడడమే కుదరలేదు.

ఏవో పండగలకని ఒకటి రెండుసార్లు పతీసమేతంగా వచ్చింది కానీ పక్కనే శ్రీవారు! ఇంకేం మాట్లాడడం?

విమల ఎన్ని విశేషాలు చెబుతుందో?

ఆ మహానుభావుడికి విమలంటే ఎంత ప్రేమో కాని పురిటికయినా పుట్టింటికి పంపలేదు.

"ఒక్కత్తే వచ్చిందా?"

"ఊం. నువ్వు వెడితే వొట్టి చేతులతో వెళ్ళకు. ఏ బిస్కట్ పాకెట్టో పట్టుకు మరీ వెళ్ళు" అంది అమ్మ.

లేడికి లేచిందే ప్రయాణమన్నట్లు పరుగెత్తింది హిమబిందు. చకచక చీర మార్చేసుకుని, ఎండ సంగతి కూడా మరచిపోయి, వీధిలో పడింది.

హిమబిందుకి చాలా ఉత్సాహంగా ఉంది. విమలని, వైవాహిక జీవితం గురించి చెప్పమనాలి. అన్నట్లు, పెళ్ళయి పిల్లలు పుట్టాక ఆడదాని అందం తరిగిపోతుందంటారు. ఔనో కాదో విమలను చూసి తేల్చుకోవాలి. గేటు తోసుకుని లోపలకు అడుగుపెట్టేసరికే కనిపించింది విమల, వరండాలో.

"విమ్మూ!" కాలేజీ పిలుపు అప్రయత్నంగా బయటపడింది.

"బిందీ!" కాగితాలు పక్కన పెట్టేసి ఎదురువచ్చి బదులు పలికింది.

ఒక్కసారి ఇద్దరూ పసిపిల్లల్లా నవ్వేసుకున్నారు.

హిమబిందు హాయిగా ఊపిరి పీల్చుకుని, "అమ్మయ్య! నువ్వు మారలేదు! పెళ్ళయి, పిల్లలు పుట్టాక ఆడవాళ్ళెంతో మారిపోతారని నలుగురూ అంటూంటే హడలి చచ్చేదాన్ని. సరేకాని, ఆ కాగితాలేమిటి? ప్రేమలేఖలే? శ్రీవారికే? ఇంతకీ నువ్వొచ్చిం దెప్పుడు?" గుక్కతిప్పుకోకుండా ప్రశ్నలు వర్షం కురిపించింది.

"ఆ కాగితాలు, ప్రేమలేఖలు కావు. ఉద్యోగానికి దరఖాస్తులు."

"ఏయ్ విమ్మూ! అబద్ధమాడకు. ఆడపిల్లలు పుట్టగలరు."

"ఇంక ఆ భాగ్యంలేదు." ఒక్కసారిగా విమల వైఖరి మారిపోయింది.

హిమబిందుకి ఆశ్చర్యం వేసింది.

అంటే? ఒక్క అబ్బాయితోనే సరిపెట్టేద్దా మనుకున్నారా నువ్వూ మీ శ్రీవారూ? కంగ్రాట్స్. మీరు నిజమయిన దేశ సేవకులు. ఈ యేటి పద్మశ్రీ మీకే!"

"అది కాదు." గద్గదికంగా అంది విమల.

తెల్లబోయింది హిమబిందు విమల కన్నీటిని చూసి.

"మేము దూరమయ్యాం, శాశ్వతంగా."

"విమలా!" అరిచింది హిమబిందు. "ఏం జరిగింది?"

విమల మౌనంగా మిగిలిపోయింది.

"పెళ్ళిలో మీ శ్రీవారిని చూసి మంచి మనిషనే అనుకున్నాను."

"వారు మనిషికారు. దేముడే. మంచి దేముడు."

"మరి? కాపురంలో కలతలు తెచ్చుకున్నావా?"

"ఎక్కువ చదువుకోకపోయినా మూర్ఖురాలిని కాను. ఐనా, ఎవరూ చేజేతులా స్వర్గంలాటి జీవితాన్ని చెడగొట్టుకోరు."

"మరి ఏమైంది? మూడు ముళ్లూ వేసి మూడేళ్ళయినా కాలేదు. ఇంతలోనే ఇలా ఎందుకయింది?" ఆత్రుతగా అడిగింది హిమబిందు.

"ఒకరికి చెప్పుకోదగ్గ విషయంకాదు. కాని....కాని నీకు చెబుతాను. ఎందుకో నాకు తెలియదు. నీకు నిజం చెప్పాలనే అనిపిస్తూంది. రహస్యాన్ని పదిలంగా దాచుతావుకదూ?"

"నేను నీ స్నేహితురాలిని విమలా!"

* * *

"నేను చేయని నేరానికి నాకు శిక్ష పడింది. నా బతుకు శాశ్వతంగా ముక్కలయింది. ఈ ముక్కలు ఇక ఎన్నటికీ అతకవు" కన్నీటితో ప్రారంభించింది విమల.

"వారికి నేనంటే ప్రేమ నన్ను విడచి ఆఫీసుకి వెళ్ళడమే కష్టంగా తోచేది వారికి. నాకూ అంతే. వారు లేకపోతే ప్రపంచమే లేనట్లు అనిపించేది. చిన్న ఇల్లు, మా ఇద్దరికోసమే అన్నట్లు ప్రత్యేకంగా.

వారిని గేటువరకూ సాగనంపి, మలుపు తిరిగేవరకూ రోడ్డుమీదే నిలబడేదాన్ని. వారు వచ్చేవేళకు గేటువద్దనే నిలుచుని ఎదురుచూసేదాన్ని. ఆ క్షణాలలో ధ్యాసంతా వారిమీదే. వారి ఊహాలలోపడి ప్రపంచాన్నే మరచిపోయేదాన్ని. అది ఎప్పుడూ అనర్ధమే అని తెలుసుకోలేకపోయాను.

ఒకనాడు, మా ఇంట్లోకి ఉత్తరం వచ్చి పడింది. ఏమిటో అని చూశాను.

ప్రేమలేఖ!

కొంచం కాలంలోనే ఆ పిరికివాడెవడో తేలిపోయాడు.

మా ఇంటి ఎదురుగా ఒక చిన్న ఇల్లు. వీధిగదిలో ఒక మృగం.

వాడే రాశాడు.

వెర్రిగొల్లాడిలా వెడల్పు చెంపలూ, జులపాల జుట్టూ, దోసెల పెనాలంతేసి కళ్ళద్దాలు, అర్ధంపర్ధంలేని రంగులగుడ్డలు. హఠాత్తుగా చూస్తే మనిషో మృగమో తెలియనివ్వని రూపం. ఖడ్గమృగానికి వారసత్వం పుణికిపుచ్చుకున్నవాడు. ఆ రూపం, వేషం . బుద్ధికూడా వక్రమే!

ఎం చెయ్యాలి?

వీడు వెకిలివేషాలు వేస్తున్నాడు. వెర్రి చేష్టలు వొలకబోస్తున్నాడు. ఒంటరిగా ఉన్నప్పుడు ఇంటిముందు తచ్చాడు తున్నాడు.

ఆ దుమ్మలగొండు, నేను వలచి వాళ్లో పడతానేమో అని ఆశతో వలలు విసురు తోంది.

వారికి చెప్తే?

అనవసరంగా వారి మనస్సు బాధ పెట్టడంకంటే ఏముంటుంది?

ఇలాటి రౌడీలు మాటలకీ చెప్పు దెబ్బ లకీ మారతారా?

అంతకంటే, నేనే జాగ్రత్తపడితే పోదూ?

వారు లేనప్పుడు పనిపిల్లని తోడుంచు కునేదాన్ని. నానుంచి ఏ రెస్పాన్సూ లేక పోయినా వాడు వాడిప్రయత్నాలు విరమించ లేదు.

ఆ దుష్టుడి కంట పడవలసి వస్తుం దేమో అని గేటు దగ్గరకు వెళ్ళడమే మానుకున్నాను— ఆ సమయానికి ఏదో పనిలో మునిగినట్లు నటిస్తూ.

ఇల్లు మార్చేస్తే యీ పోరు తప్పు తుందనుకున్నాను.

కాని—విశాఖపట్నంలో మధ్య తర



గతి మనుషులకు కాస్త సదుపాయంగా ఉండే ఇల్లు దొరకడం గగనమే.అదీకాక-ఇటువంటి పోకిరీవాళ్లు మరోచోట ఉండ రని మాత్రం నమ్మక మేమిటి?

నా ఆలోచనలు ఒక రూపం దాల్చ కుండానే కాలం గడచిపోతూంది.

నేను—గర్భవతి నయ్యాను.

వారు నన్ను విడిచి ఉండలేనన్నారు. అమ్మనే అక్కడికి పిలిపించుకున్నాను.

"బిందూ! వారికి నేనంటే ఎంత ప్రేమో తెలుసా?" వెక్కి వెక్కి ఏడవ సాగింది విమల. పాత జ్ఞాపకాలు మెది లాయి కాబోలు హృదయంలో.

నా ప్రసవ వేదనను—భరించలేక పోయారు.

మంత్రసాని—వారిని నా గదిలోకి తీసుకు వచ్చింది బాబుని చూపడానికి.

నాకెంతో గర్వంగా ఉంది. అనుభ వించిన యాతన అంతలోనే మరచి పోయాను. వారికి—సంతానా న్నివ్వగలి గాను. ఏదో తృప్తి .గర్వం

"క్షమించు విమలా!"

వారి కళ్ళలోకి చూశాను. వాటి నిండా నీళ్ళు!

"నేను దుర్మార్గుణ్ని. రాక్షసుణ్ని. నువ్వు ఎంత హింసపడ్డావు! నా మూలం గానే కదూ? నన్ను మన్నించు.... ఇంకెప్పుడూ...."

చిరునవ్వు నవ్వాను—"ఇది-ప్రకృతి. ఇప్పుడు నాకెంత హాయిగా కొత్తగా ఉందో తెలుసా? అమ్మని కావడం ఎంత ఆనందంగా ఉందో ఎలా చెప్పను? బాబుని చూడండి. అన్నీ మీ పోలికలే."

"నాకు వాడిమీద చాలా కోపంగా ఉంది. నిన్నెంత బాధపెట్టాడు!"

"ఇప్పు డలాగే అనిపించినా—వాడు కొంచెం పెరిగి—నాన్నా అని పిలిచేసరికి మీ కోపం అంతా పటాపంచలయి—అదంతా వాడి మీద ప్రేమ అయిపో తుంది."

"అయిందేదో అయింది. ఇక మాత్రం మనకి పిల్లలొద్దు. నేను ఆపరేషన్ చేయించుకుంటాను."

"అవన్నీ తరవాత ఆలోచించు కుందాం. ఒక్కసారి బాబుని...."

వారు వంగి ముద్దుపెట్టుకున్నారు. బాబుని కాదు.

మగవాళ్ళు చాలా గాఢంగా అమాయ కంగా ప్రేమించగలరు. ప్రేమ విష యంలో స్త్రీ మగవాడిముందు తీసికట్టే ఏమో!

నేను మనుషుల్లో పడ్డాను.


బాబు నెత్తుకోగానే ఏదో ధైర్యం వచ్చేది. రక్షణ లభించినట్లనిపించేది. నిజానికి వాడికి రక్షణనిచ్చే బాధ్యత నాది. కాని, ఆ బాధ్యతను వహించడంవల్లనే కాబోలు నేను రక్షణ పొందుతున్న భావనే కలిగేది.

మునుపటి భయం నాలో లేదు.

బాబునెత్తుకుని ధైర్యంగా రోడ్డుమీదకి వచ్చి వారికి వీడ్కోలు చెప్పించే దాన్ని. బాబుకి మూడో నెల కాగానే అమ్మ వెళ్ళి పోయింది.

మృగం వేసే వెకిలి చేష్టలు తగ్గాయి. నేను ఊపిరి పీల్చుకున్నాను హాయిగా.

ఆ రాక్షసుడు కూడా ఓ స్త్రీకి పుట్టిన



ప్రంపి విషాద కావ్యంలో నాయకుడిలా వున్నాడు. బట్టలూ అవీకూడా అంత మాత్రంగానే వున్నాయి కానీ అతని చేతిలో శ్రీకృష్ణుడికి చక్రంలా బి.ఇ. డిగ్రీ చూచి చలమయ్య గతుక్కుమన్నాడు పైగా అది ఫస్ట్‌క్లాస్ డిగ్రీ...

తన క్లాస్‌మేట్ విశ్వనాథం పుస్తకాల పురుగు విశ్వనాథం ఒక్క గుద్దు గుద్దితే నేల కరుచుకున్నవాడు తన దెబ్బలు మర్చిపోయి వుంటాడనుకున్నాడు తప్ప అంతకన్నా జీవితంలో విశ్వనాథం ఎక్కువ దెబ్బలు తినివుంటాడని వూహించలేక పోయాడు...

"మా మావ యిట్టాంటి రికమెండేషన్లు చేయమంటుంటాడు. ఫ్రెష్ కేండిడేట్స్‌కి వుద్యోగాలు యివ్వరు మా ఫ్యాక్టరీలో" అన్నాడు చలమయ్య విశ్వనాథాన్ని చూసి.

"చూడండి - నేను నిరుద్యోగిగ రెండేళ్లబట్టి వుంటున్నాను - యిక లాభం లేదు....చావాలి అంతే....మీద్వారా చెబితే పద్మనాభంగారు వింటారని..."

చలమయ్య ఏటో ఆలోచిస్తున్నాడు. అతని ఆలోచనా సముద్రంలో అందమైన అలలు వూయలలు వూగుతున్నాయి...అతని మస్తిష్కపు పంజరంలో నిదురలేచిన వూహల రామచిలుక, కొత్త పాటలు విన్పిస్తోంది...

"విశ్వనాథం.. నేనురా..చలమయ్యని.. నీ క్లాస్‌మేట్‌ని. కంకిపాడులో మనిద్దరం కలిసి చదివాం కాదరా, నాయాల" అన్నాడు చలమయ్య ఓ గుద్దుగుద్ది...

విశ్వనాథం కుచేలుడి మాదిరి చలమయ్యని చూస్తూ వుండిపోయాడు....

"పార్వతి . యిటురా, మా వూరి కరణంగారబ్బాయి వచ్చాడు" కేక

ట్టాడు ...

పార్వతి వచ్చింది

"కంకిపాడులో మేం యిద్దరం కలిసి సివాం. యితగాడు బి.ఇ." అంటూ రిచయం చేశాడు పార్వతికి విశ్వ ధాన్ని.

పార్వతి విశ్వనాథానికి నమస్కారం సి చలమయ్య కళ్లల్లోకి సూటిగా ాసింది ..గుచ్చి గుచ్చి చూసింది

"కిందామీదాపడి డిప్లొమాకి చదుపు ంండా...యీ నెల్లో పరీక్షలు వున్నాయి... తర్వాత బి.ఇ. చెయ్యాలని వుంది కపోతే ఆఫీసరు పోస్టుకి కాకుండా ేతా."

పార్వతి లోపలికి వెళ్లింది

"అలానా" అన్నాడు విశ్వనాథం.

"నీకు మా ఫ్యాక్టరీలో నేను రికమెం డేషన్ చేసి టెంపరరీ వుద్యోగం యిప్పిస్తా... కానీ ఓ షరతు "

"యేమిటీ" అన్నాడు విశ్వనాథం .

"మనకి చదుపు అంతగా పట్టదు. ాస్ అవడం కూడా కష్టమే "

"అయితే "

"యిప్పుడు చాలామంది చేస్తున్న పనే... డబ్బిచ్చి పరీక్షలు పాసవడం లేకపోతే డమ్మీ కేండిడేట్ని పంపి పరీక్షలు రాయించడం . ."

విశ్వనాథం ఆశ్చర్యంగా వింటు న్నాడు.

"నీకేం భయంలేదు.... నీ మీదికి రాకుండా నే చూస్తా .నన్ను యెట్టాగో అట్టా బి.ఇ. చెయ్యి . క్లాస్ అక్కర లేదు. పాస్ మార్కులు వచ్చేటట్టు నా పేరనపోయి ఆ పరీక్షలు కాస్తా రాసి పెట్టు...నీకు వుద్యోగం చూపించే పూచీ నాది..."

అందులో వుండే తిరకాసుని-న్యాయా న్యాయాల్ని యిబ్బందుల్ని ఆలోచిస్తు న్నాడు విశ్వనాథం...

"భయపడమాకు . . నాకో దారి చూపించు. నీకో వుద్యోగం నేను చూపిస్తా..."చలమయ్య నొక్కి నొక్కి చెప్తున్నాడు...

వెయ్యి రూపాయలు సంపాదించి పెట్టే వుద్యోగానికి నీళ్లు రావడమే కాకుండా పరువూ మర్యాదా పట్టపగలే దోపిడీ కావడం అబ్బ...పదేళ్లు సాగిన ఉక్రమహోదశ యేమయ్యింది...

చలమయ్యకి యేం చెయ్యాలో తోచ కుండా వుంది...మనసంతా కుమ్మరి పురు గులు దొలుస్తోన్నట్టుగా వుంది...దొంగ డిగ్రీలు సంపాదించి ప్రభుత్వ వుద్యో గాల్లో పాతుకుపోయిన ప్రబుద్ధుల్ని గవర్నమెంటు పిలక పుచ్చుకుని బయట లాగే కార్యక్రమం చేపట్టింది.

ఎన్నడూ వూహించనిది. ఎవరూ అను కోనిది. జరుగుతోంది.

ఎవరో రిటైర్డ్ జడ్జికుర్చీలో కూర్చుని రక రకాల ప్రశ్నలు వేస్తున్నాడు.

స్ట్రక్చరల్ యింజనీరింగ్‌లో హైడ్రా లిక్స్‌లో కొన్ని ప్రశ్నలు వేశాడు—— చలమయ్యని.

చలమయ్యకి తెలుస్తూనే వుంది—— తను సరియైన సమాధానం చెప్పలేక పోతున్నానని.

"స్వామీ . .నువ్వు ఫలానా సంవ త్సరం నైట్ కాలేజీలో చదివానంటు

న్నావు కదా నీ డ్రాయింగ్ ఇన్‌స్ట్రక్టర్ పేరు చెప్పు "

"మర్చిపోయాను "

చలమయ్యకి ఓ నోట్స్‌బుక్ యిచ్చి పది వాక్యాలు వ్రాయమన్నారు. చలమయ్య వ్రాశాడు.

అక్కడేవున్న చలమయ్య ఆన్సర్ పేపర్స్ బయటకు తీసి అన్నాడు.

"చలమయ్యగారూ. ఇది మీ హేండ్ రైటింగేనా" అని.

"ఊహూ "

"అయితే తమరు స్వంతంగా పరీక్షలు వ్రాయలేదన్నమాట. నిజం చెప్పండి."

చలమయ్య తల వంచుకున్నాడు.

"చెప్పు ....నీ స్నేహితుణ్ణో, పట్టానొ్ణ పంపి పరీక్ష వ్రాయించావు, కదూ "

అవును అనాలా లేక కాదు అనాలా

చలమయ్యకి చమటలు పట్టాయి. "కాదు ..కాదు" అంటూ మూలిగాడు.

అంతా కల కళ్ళు తెరిచి చూశాడు. కాళ్ళుమీద వేసి చేతులు మెడమీదవేసి బల్లిలా కరుచుకు పడుకున్న పార్వతి కన్పించింది.

"చూడు, నిన్నే "

"ఊఁ "

"లే...."

"మీకేం పనిలా, నాకు నిద్రగా వుంది."

"అది కాదు యూనివర్సిటీవాళ్ళు ఐదారేళ్ళమధ్య పాసయిన వాళ్ళ జాతకాలు లాగుతుండారంట."

"ఏంటీ నాగేది" అంది.

"అదేనే ...నాయాలా "

"నీ కెందుకంట భయం. లాక్కోమను . పీక్కోమను ఆళ్ళనే" అంది పార్వతి విసుగ్గా.

చలమయ్యకి మాత్రం నిద్ర పట్టలేదు. అతనికి విశ్వనాథం గుర్తొస్తున్నాడు. ఉద్యోగం ఇప్పిస్తానని మాయజేసి అతని చేత—తన పరీక్షలు వ్రాయించుకున్న గతం మెదడులో కదుల్తోంది.

ఉద్యోగం దొరుకుతుందన్న ఆశతో, ఆకలి బాధకి, సంసారపు బరువుకి లొంగిపోయి—యూనివర్సిటీకి వెళ్ళి తన పేర పరీక్షలు రాసిన విశ్వనాథం రూపం కళ్ళ ముందు కదుల్తోంది.

తనని "చలమయ్య బి. ఇ.," చేసిన విశ్వనాథం కళ్ళలో వుద్యోగపు ఆకలిని తను తీర్చాడా లేదు .యేం చేశాడు.

మెత్తగా సుతిమెత్తగా "విశ్వనాథం మళ్ళా కన్పడు. మా పెద్ద ఆఫీసరు ట్రాన్స్‌ఫరయిపోయిండు. ఓ యేడాదిలో నేను ఆఫీసరు నవుతాను. నీకేటి, మనూ రాళ్ళందరికి యీ ఫ్యాక్టరీలో వుద్యోగాలేయించేస్తా" అని మాత్రం అన్నాడు, కాదు—బొంకాడు కాదు, కాదు, దగా చేశాడు.

పాపం విశ్వనాథం. వెర్రిమాలోకపు గొర్రిమాలోకపు విశ్వనాథం, మారు మాట్లాడకుండా "అలానా, తప్పకుండా ట్రయి చేయి .మర్చిపోకు నువ్వే నాకు దిక్కు" అన్నట్టు చూసి నిరాశ మూట గట్టుకుని వెళ్ళిపోయాడు.

తను ఆఫీసరు అవడంమాట అటుంచి —ముందు వుద్యోగం పోతుంది— నిజంగా యెంక్వయిరీ అంటూ జరిగితే.

చలమయ్యకి భయం వేసింది. భయంతో చమటలు పట్టాయి. అందుకే పార్వతిని నిద్ర లేపి అంతా చెప్పేశాడు.

పార్వతికి ఆ మగత నిద్రలో సగం అర్థం అయింది. సగం కాలేదు.

"ఓరి నీ జిమ్మడా యెంతపని చేశావు" అనేసింది.

"అవునే ..మరో దారి కనబడలా— యేమవుద్దంటావు" బెరుగ్గా అడిగాడు.

"ఆ—నీ కంగారుగాని ఆళ్లు ఇవన్నీ తిరగదోడతారా—అయినా నీలాంటోళ్ళు శానామంది వుండుంటారులే. భయపడ మాకు. మా నాన్నకి వుత్తరం రాసి పడేయి, ఆయనే చూసుకుంటాడు" అంది జమాజెట్టీలా పార్వతి.

తనలాంటివాళ్ళు — తనకన్నా పెద్ద పెద్ద తప్పులు చేసినవాళ్ళూ లెక్కకు మించి వుండాలని వుంటారనీ వూహించు కున్న తర్వాత గానీ చలమయ్యకి నిద్ర పట్టలేదు. అతనికి నిద్ర పట్టిందంటే అతని వూహ సరి అయినదే అయి వుండాలి, మరి:

'నేను'

అందని ఆకాశంలో మీరు
తారకలై మిరుమిట్లు గొల్పుతున్నప్పుడు
నే నొక్కడనే రుద్రభూమిలో
కాలిన కంకాళాల శలాకలను
ప్రేలిన కపాలాల శకలాలను ఏరుకుంటున్నాను.

అందిన జీవన సుధాకలశాన్ని మీరు
తలొక్కసారి పంచుకుని
తనివి తీరా త్రాగుతున్నప్పుడు
వెక్కి వెక్కి విలపిస్తున్న
భూమాత చేలాంచలాలలో ఇంకిపోతున్న
కన్నీటి బొట్లను పిండుతున్నాను నేను.

కోటి కిన్నెరలు మీటుకుంటూ మీరు
ఖుషీగా పాడుకొంటున్నప్పుడు
దిగ్భిత్తికలు ప్రతిధ్వనించే
ఆర్తగీతుల అపశ్రుతులను
రికార్డు చేసుకొంటున్నాను నేను.

—సీరపాణి

వన్యమృగ సంరక్షణ: నూతన దృక్పథం అవసరం

నేడు వన్యమృగాలు చాలా తక్కువగా ఉన్నాయి. వాటికి తగిన రక్షణ చాలా అవసరం. చట్టవిరుద్ధమైన వేట, వలవేయడాన్ని అరికట్టడంలో మాకు తోడ్పడండి. వన్యమృగ సంరక్షణలో మీ సహకారాన్ని కోరుతున్నాం.

1972వ సంవత్సరపు వన్యమృగ సంరక్షణ చట్టం క్రింద దిగువ చర్యలు నేరంగా పరిగణించబడతాయి. ఈ చట్టం 1973 ఆగస్టు 1వ తేదీనుండి ఆంధ్ర ప్రదేశ్‌లో అమలులో ఉంది.

1. అటవీ ప్రాంతాల లోపలగాని, వెలుపలగాని లైసెన్సు లేకుండా వేటాడడం చట్ట విరుద్ధం.

2. పెద్దపులి, చిఱుతపులి, నల్లజింక, తోడేలు, అడవిదున్న, మొసలి, నెమలి, జాతికొంగలను వేటాడడం పూర్తిగా నిషేధించబడింది. చట్టాన్ని అతిక్రమించిన వారికి ఆరునెలల నుండి ఆరు సంవత్సరాల వరకు జైలు శిక్ష. రు. 500 లకు తక్కువ కాకుండా జరిమానా విధిస్తారు.

3. చట్టంలోని 1వ షెడ్యూలు, 2వ షెడ్యూలులోని రెండవ విభాగంలో నిర్దేశించిన పెద్దపులి, చిఱుతపులి, నల్లజింక, నెమలి, మొసలి, ఇతర జంతువులనుండి లభించిన ఉత్పత్తులను, మృగాల వస్తువులను, ట్రోఫీలను కలిగివున్న యజమానులు ఆ విషయాన్ని ప్రకటించాలి.

4. లైసెన్సు లేకుండా వేటాడి పట్టుకున్న జంతువులు, జంతువుల వస్తువులు ట్రోఫీలలోగానీ, వన్యమృగాలనుండి పొందిన మాంసం విషయాలలోగానీ వ్యాపార వాణిజ్యాలు జరపడం చట్టవిరుద్ధమైన చర్య.

5. లైసెన్సులేకుండా వన్యమృగాలనుండి పొందిన మాంసాన్ని వండడం, వడ్డించడం, నిషేధించబడింది.

6. లైసెన్సులేని డీలర్లనుండి వన్యమృగాలను, పక్షులను, జంతువుల వస్తువులను, ట్రోఫీలను కొనుగోలు చేయడం చట్టవిరుద్ధమైన చర్య. అటువంటి వాటిని కొనుగోలు చేయవద్దు.

7. లైసెన్సులేకుండా వన్యమృగాల ట్రోఫీలు, చర్మాల వ్యాపారం చట్టవిరుద్ధమైంది. ఇటువంటి చర్యలనుగూర్చి తెలిపే వారికి తగిన బహుమతి ఇవ్వబడుతుంది.

* అంతరించిపోతున్న మన వన్యమృగజాతులను సంరక్షించడంలో మాకు తోడ్పడండి. దొంగతనంగా వన్యమృగాలను వేటాడే వారిని గూర్చి, వన్యమృగాలను చంపేవారిని గూర్చిన సమాచారాన్ని సమీపంలోని అటవీశాఖాధికారికిగానీ, వన్యమృగాల ఛీఫ్ వార్డెన్‌కుగాని తెలియజేయండి. మీకు ఉచిత బహుమతి లభిస్తుంది.

** పెద్దపులి, చిఱుతపులి చంపిన పశువుల యజమానులకు నష్టపరిహారం చెల్లించబడుతుంది. సమీపంలోని అటవీశాఖాధికారినిగాని, వన్యమృగ ఛీఫ్ వార్డెన్‌నుగాని సంప్రదించండి.

*** ఇతర వివరాలకు సంప్రదించండి:

వన్యమృగ ఛీఫ్ వార్డెన్, అడవుల అదనపు ప్రధానసంరక్షణాధికారి,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు-500 004.

No. 19/C2/76

మిస్టర్ సంపత్ ఎం.ఏ.

మాదిరెడ్డి సులోచన

జరిగిన కథ

ఆదర్శాలకూ, అవసరాలకూ జరుగుతున్న పోరాటంలో అవసరాలదే పైచేయి అని భావించక తప్పని పరిస్థితులలో చిక్కుకున్నాడు సంపత్ కుమార్. ప్రేమించిన సునీతి అపార్థం చేసుకుంది. సునీతి తండ్రి శివరాజు గారి బాకీ వెంటనే కట్టవలసి వచ్చింది. తల్లి అనారోగ్యం ఆందోళన కలిగిస్తూంది. న్యాయమార్గాన సంపాదన కోసం ప్రయత్నించి పరాజితుడవుతున్నాడు సంపత్. శివరాజుగారు పక్షవాతంతో మంచాన పడ్డారు. ఆయన కుటుంబం హఠాత్తుగా సంక్షోభానికి లోనైంది. అవసరాలకు లొంగాడు సంపత్. 'మేల్ ప్రాస్టిట్యూట్'గా తయారయేందుకు కూడా సిద్ధమై అస్తానా దగ్గర ఉద్యోగానికి చేరాడు. ఒకరోజు చాలామంది హైసొసైటీ యువతుల కోర్కె తీర్చేందుకు వారిముందు నగ్నంగా నిలబడేందుకు సిద్ధమయ్యాడు. ఆ దుస్థితినుండి సీత కాపాడింది. సంపత్ తల్లి మరణించింది. సీత అండగా నిలిచిందతనికి. సునీతికీ సంపత్ కూ మధ్య దూరం పెరిగిపోతోంది. తన మాట కాదన్నందుకు అస్తానా సంపత్ ను బెదిరించాడు. సీత సహకారంతో పెద్ద బిజినెస్ మాన్ అయ్యాడు సంపత్. సీత భర్త గుప్తాకు కంటిగింపుగా వుంది సంపత్ ను చూస్తేనే. సునీతి కుటుంబం ఆర్థికంగా అస్థవ్యస్థమైన స్థితిలో పడింది. సంపత్ తెలివితేటలతో వ్యాపారాన్ని అమిత వేగంగా వృద్ధిపరచాడు. గుప్తా స్వంత ప్రయోజనాలకోసం తమ వ్యాపారసంస్థను అప్రతిష్టపాలు చెయ్యడం సహించలేక అతన్ని వ్యాపార బాధ్యతల నుంచి తొలగించాడు సంపత్. గుప్త సీత దగ్గర మండిపడ్డాడు. తప్పని పరిస్థితిలో సునీతి ఇల్లు వేలం వెయ్యబడింది. సంపత్ ఆ ఇంటిని వేలంలో పాడి శివరాజుగారి పేర రాయించాడు. సునీతితో సఖ్యంగా మాట్లాడుదామని అతను చేసిన ప్రయత్నం విఫలమయింది. ఎలాగైనా సంపత్ ను వివాహానికి వప్పించాలని సీత చేసిన ప్రయత్నాలు ఫలించడంలేదు. శర్మ అనే వ్యాపారస్థుడి బిస్కట్ల కంపెనీ సంపత్ నే తీసుకోమని రికమండ్ చేయడానికి వెళ్ళిన సీత, ఆ బిస్కట్లలో కల్తీవల్ల ఎందరో పిల్లలు అనారోగ్యవంతులయిన విషయం తెలుసుకొని అప్ సెట్ అయింది.

సునీతికి డాక్టరును చూడాలంటే జంకుగా ఉంది. కొంతలో కొంత డబ్బయినా ఇస్తే మంచిది. డాక్టర్ ధర్మ పీరారెడ్డి క్లినిక్‌కు వచ్చాకే తండ్రి పరిస్థితి చాలా మెరుగుపడింది. అతను రోగాలను యెంత క్షుణ్ణంగా పరిశీలించి బాగు చేస్తాడో, బిల్లుదగ్గర అంత ఖచ్చితంగా ఉంటాడని విన్నదేమిటి, తను మొదటి రోజే అతని ప్రవర్తనవల్ల గ్రహించింది. ఆతను నోటి దురుసు మనిషి కూడాను. అతని గదిలోకి వెళ్ళాలంటే భయంగా ఉంది. అమ్మడానికి తనదగ్గరేం మిగలలేదని కాసేపు బాధపడింది. అనిత ఖచ్చితంగా వ్రాసింది, తను ఫ్లాట్ కొన్నదట, తనకు ఖర్చులున్నాయి. మొండి రోగాలకు ఖర్చుచేయటం దండుగ, అని. ఎంతో ఆశతో వ్రాసిన ఉత్తరానికి జవాబది. ఇల్లు అమ్మటానికి పవర్ ఆఫ్ అటార్నీ తన పేర రాసినప్పుడే. రాము మూరమయ్యాడు. ఏమిట విషయము, మీరు చచ్చారా, బ్రతికారా అని కూడా అడగటం లేదు. మరి కొంత సమయం ఇవ్వమని అడగాలని మెల్లగా డాక్టరు గదిలో అడుగు పెట్టింది. అరువుపెట్టే పేషెంట్ల తాలూకు మనుషులు కనిపిస్తేచాలు ముఖం చిటపటలాడిస్తాడు. ఆరోజు ఆమెను చూచి చిన్నగా నవ్వాడు. ఆమె ఆశ్చర్యానికి అంతులేదు.

"రండి రండి మీ నాన్నగారు కులాసాగా ఉన్నారు, చూచారా?"

"చూచాను డాక్టర్! మీకు యెలా కృతజ్ఞత తెలుపుకోవాలో తెలియటం లేదు."

"డాక్టరుగా నా విధి నేను నిర్వర్తించాను. అదికాక ఇలాంటి ఛాలెంజింగ్ పేషెంట్లవల్లేకదా మాకు పేరొచ్చేది."

"మీరు మందులకు వాడిన డబ్బు, రూమ్ రెంటు నిదానంగా ఇస్తాను డాక్టర్! మా అక్క కూడా ఏదో ఇబ్బందుల్లో ఉందట" చెప్పలేక, చెప్పలేక చెప్పింది.

"దాని గురించి మీరేం చింతిల్లవద్దు. ఐ నో, ఐ కేన్ గెట్ ఇట్ " అన్నాడ లేస్తూ.

"థాంక్యూ డాక్టర్!" అన్నది. డాక్టర్ల అందరి దగ్గర ఒకేమాదిరిగా ఉండరు పరిస్థితినిబట్టి కూడా ప్రవర్తిస్తారు అనుకుంది. అక్కడనుండి తండ్రి గదికి వచ్చింది. మౌనంగా పళ్ళరసము తీసి ఇచ్చింది.

"నా మీద కోపగించుకుంటున్నావా సునీతీ?"

"కోపమెందుకు నాన్నా!"

"సునీ! ఇకమీదట ఆడపిల్ల అని అననమ్మా! విషయం చెబుతున్నా, అదో అలవాటయింది." స్వాధీనములో ఉన్న చేత్తో కూతుర్ని దగ్గరకు తీసుకున్నాడు.

"నా తల్లీ! ఏ కొడుకయితే మాత్రం నీలా చేస్తాడు?" అతని కళ్ళు నిండుకున్నాయి. ఇంతలో బయట గల్లంతు వినిపించింది. ఏమిటా, అని ఇద్దరూ బయటికి

వచ్చి చూచారు. డాక్టరుగారు వ్రాసిచ్చిన కేప్సూల్స్, అతనికి చూపకుండా వాడారట. అవి వాడాక, రియాక్షన్‌వల్ల అమ్మాయికి, ఎలర్జీలాంటిది వచ్చి, ముఖం అంతా నల్లబడిందట. తనవల్ల కాదని డాక్టరుగారు బయటికి పంపారట. శివరాజు ముఖం మలినమయింది. మెల్లగా వెనక్కు వచ్చి, మాట్లాడక కూర్చున్నాడు. అతను ఆరాటంగా నుదురు రుద్దుకున్నాడు.


"ఏమిటి నాన్నా!''

"ఏం లేదు. వెళ్ళమ్మా. నేను ఒంటరిగా వుండాలి.'' అన్నాడు, అతను వెళ్ళమన్నాడని కాదు. తనకీ ఆఫీసులో పని ఉందని, త్వరగా వచ్చేసింది. ఆఫీసులో సందడిగా ఉంది. సంపత్ రెండురోజులు ఊళ్ళో లేకపోతే సందడిగా ఉంటుంది. అతను ఉంటే నిశ్శబ్దంగా, యెవరి పనులు వాళ్ళు యంత్రాల్లా చేసుకుపోతారు. తనకు పని ఏమీలేనట్టు అనిపించింది. అర్జంటుగా పంపాల్సిన ఉత్తరాలు డిస్పాచ్ ట్రేలో పడేసి వార్తాపత్రిక తీసుకుని కూర్చుంది. ఆమెకు బాబు, లక్ష్మిల వివాహము కళ్ళ ముందు జరిగినట్టు ఊహించుకుంది. ఇద్దరూ ఆహ్వానించారు. కాని గంగారావు ఊరని తాను వెళ్ళలేదు. అందుకని కాదు. అక్కడ అందరూ సంపత్‌ను ఇంద్రుడు, చంద్రుడు అంటే భరించలేదు. వార్తాపత్రికలో వాంటెడ్ కాలమ్‌నుండి మాట్రిమోనియల్ కాలము వరకు వెళ్ళింది ఆమె చూపు. ఒకచోట ఆగిపోయింది.

"వధువు కావలెను. ఒక నాయుడు కుటుంబములోని ధనికుడయిన వ్యక్తి. మొదటి భార్య చనిపోయింది. ఇద్దరు పిల్లలు జీవితములో సెటిల్ అయిపోయారు. వారితో యెలాంటి సంబంధం లేదు. అతనికి తోడు కావాలి. దాదాపు అయిదారు లక్షలు చేసే చిరాస్తి వధువు పేర వ్రాయబడును. వధువు విద్యావంతురాలు, అందగత్తె అయి వుండాలి."

అక్కడే పెన్సిల్‌తో గీత గీసి, అతని అడ్రసు నోట్ చేసుకుంది. ఆమె ఆలోచనలు పరిపరి విధాలుగా పోయాయి. అంతకంటే వేరుమార్గం కనిపించలేదు. ఎన్నాళ్ళని, డబ్బుకోసం ఒదిగి, ఒదిగి తిరుగుతుంది! తన చేతులమీదుగా అతనికిష్టమయిన వంటలు చేసిపెట్టేది. అలాంటిది ఈనాడు సంపత్ ఎంత గీరపోతున్నాడని! కనీసం యెదురుగా ఉన్నవారికి ఇంత కాఫీ అయినా ఆఫర్ చేయడు. అలాంటివారికి బుద్ధి చెప్పాలంటే తను లక్షలకు వారసురాలు కావాలి, అంతే. త్వరగా లేచి బ్యాగు సర్దుకుని లేచింది. మళ్ళీ ముఖ్యమయిన ఫోన్ కాల్స్ వస్తాయేమోనని కూర్చుంది. జాబ్ చేసినంత కాలం నిక్కచ్చిగానే ఉండాలి. మళ్ళీ కూర్చుంది. సాయంకాలము వరకు ముళ్ళమీదున్నట్టు గడిపింది. అయిదు కాగానే ఇంటికి వచ్చింది. ముఖం కడుక్కుని, చీర మార్చుకుని, బ్యాగు తీసుకుని, పేపర్లో నోట్ చేసిన అడ్రసు పట్టుకుని బయలుదేరింది. వెతుక్కుంటూ ఎలాగయితేనేం నాయుడు ఇల్లు కనుక్కుంది. కాలింగ్ బెల్ నొక్కింది. వరండాలో ఉన్న కుక్కపైకి దూకినంత పని చేసింది. కెవ్వున అరచిన సునీతి, వెనక్కు పడిపోబోతూ, గోడ ఆసరాగా చేసుకుని నిల

పట్టుచీరకు నాలుగో అస్త్రం!



బడింది. కుక్క గొలుసుకు కట్టివేసి ఉందని తెలుసుకున్నాక, ఆమె మనసు తేలిక పడింది. ఇంతలో తలుపు తీసుకుని నౌకరు వచ్చాడు.

"ఎవరు కావాలి?" ఏదో ఉద్యోగానికి వచ్చిన బాపతు అనుకున్నాడేమో చాలా నిర్లక్ష్యంగా అడిగాడు.

"నాయుడుగారు ఉన్నారా?"

"ఉన్నారు." అన్నాడు.

"వారితో మాట్లాడాలి. ఇదిగో ఈ పేపర్ కట్టింగ్‌లో వున్న విషయాలు మాట్లాడాలని వచ్చాను." అతనికి పేపర్ కట్టింగ్ ఇచ్చింది.

నౌకరు వెళ్ళి రెండు నిమిషాల్లో తిరిగి వచ్చాడు. రమ్మంటున్నారని పిలుచుకు పోయాడు. సంపత్ ఇంటికంటె రెండు రెట్లు అందంగా ఉంది. యెటుచూచినా లక్ష్మీదేవి కళకళ నవ్వినట్టు అనిపించింది. తను యెక్కడ కూర్చోవాలో అర్థం కాలేదు.

"కూర్చోండి."

అక్కడికి వచ్చిన అతన్ని చూచి అదిరి పోయింది. అతడే నాయుడయితే ఇక మాట్లాడవలసిన పనిలేదు అనుకుంది. నిండుగా గాలి నింపిన అండాకారపు బెలూన్‌లా ఉన్నాడు. మెడ అనేది లేనే లేదు.

"కూర్చో డియర్ " అతను చనువుగా వచ్చి ఆమెను కూర్చో బెట్టాడు. మంత్రముగ్ధలా కూర్చుంది.

"కూల్ డ్రింక్ తీసుకుంటావా, కాఫీయా!"

"నేను నాయుడిగార్ని చూడాలి." అన్నది కంగారుగా.

"నేనే నాయుడిగార్ని." అన్నాడు నవ్వుతూ.

"మీరా!" మాట కూడా పెగిలిరాలేదు. నౌకరు రెండు కోక కోలాలు తెచ్చాడు. మర్యాద కయినా థాంక్స్ చెప్పకుండా గటగట త్రాగేసింది.

"వస్తాను." లేచింది.

"అప్పుడేనా? కూర్చో యెందుకు వచ్చావు, యెందుకు వెళ్ళిపోతున్నావు?"

"ఆ(...ఆ(. "

"చెప్పలేవు. నేను నీకు తగినట్టు లేనని కదూ? పిచ్చిపిల్లా, వయసు అందముంటే నాఆరులక్షలకు మరో ఆరులక్షలు కట్నంగా ఇచ్చి పిల్లనిచ్చేవారు తెలిసిందా?" కుండ బ్రద్దలు కొట్టినట్టు నవ్వాడు. అతను అతి శయంగా అన్నా, ఆ మాటలో యెంతో నిజం ఉంది.

నీరసంగా కూర్చుండి పోయింది. అతను లేచి ఆమె దగ్గరగా వచ్చాడు.

"చూడు డియర్! ఈ ప్రపంచంలో అందం, వయసు కొంటే దొరుకుతాయేమో కాని డబ్బు, హోదా తేలికగా దొరకవు. ఈనాటి సొసయిటీలో అందమయిన భార్య కూడా ఓ అర్హతే." అన్నాడు సిగరెట్టు వెలిగించుకుని. ఆమె మాట్లాడలేదు. గోళ్ళరంగు గిల్లుతూ కూర్చుంది.

"నా వ్యాపారము, సంపాదించిందంతా నీవే, అనుకో. నా కొడుకు అమెరికాలో సెటిల్ అవుతానని వ్రాశాడు. కూతురికి ఇవ్వాల్సిందంతా ఇచ్చాను. బాగా ఆలో చించుకో."

"మంచిది. మళ్ళీ కలుస్తాను."

"అంత శ్రమ అక్కరలేదు. ఫోన్ చేస్తే చాలు." అతను తన విజిటింగ్ కార్డ్ తీసి ఇచ్చాడు. సునీతి లేచింది.

"ఉండు...మా డ్రయివరు వదిలి వస్తాడు."

ఆమె మళ్ళీ కూర్చుండి పోయింది. ఆమె మెదడు మొద్దు బారి పోయిందేమో ననిపించింది. ఊపిరి ఆడనట్టు, ఇరుకు గదిలో బంధింపబడినట్టు ఉంది.

"బాగా ఆలోచించుకుని ఓ నిర్ణయాని కిరా, రేపు మళ్ళీ పేచీలు వద్దు. అంద మైన భార్య అంటే నాకో అర్హత-అండర్ స్టాండ్!" అన్నాడు. నౌకరు కారొచ్చిందని చెప్పగానే గబగబ వచ్చేసి కారెక్కింది. గుండె నిండా గాలి పీల్చుకుంది. విశాల మయిన మైదానములో ఉన్నట్టు, తలమీది నుండి పెద్ద భారం దిగినట్టు అనుభూతి చెందింది. కారు ఇంటిముందు ఆగగానే తిరిగి అయినా చూడలేదు. వచ్చి తాళం తీసింది లైటువేసి చల్లని నీటితో ముఖం కడుక్కుని కూర్చుంది.

"అమ్మాయ్ సునీతీ..." ఇంటావిడ వచ్చింది.


"రండి పిన్నిగారూ!"

"పిన్నిగారో గిన్నెగారోగాని, నెలలు నెలలు అద్దెలు బాకీలు పెడితే యెలాగమ్మా? మీ బాబాయిలేరు. అద్దెలమీద బ్రతికేదాన్ని మా రెండో అమ్మాయి పురిటికి వస్తుంది. యెలాగయినా సర్దుబాటు చెయ్యాలమ్మా. కాదంటావు ఖాళీచెయ్యి."

"వారము రోజుల టైమ్ ఇవ్వండి పిన్నీ."

"ఊ(...ఆ తరువాత చెంబు తప్పేళా పారేస్తే నన్ను అనొద్దు. ఆ(..." ఆవిడ

పట్టుచీరకు ఆఖరి అస్త్రం!



వెళ్ళిపోయింది.

"పాలమ్మా!" ప్రక్కవాటా ముందు పాలడబ్బా దించాడు గోపాలం. తన గిన్నె తెచ్చింది సునీతి.

"చూడుండ్రి...నగదిచ్చేవరకు పాలు పొయ్యొద్దని - మా అన్న చెప్పిండు..." అన్నాడు ముఖం దింపి.

"రెండు మూడు రోజుల్లో ఇస్తాను."

"ఆఁ...ఇచ్చినట్టే ఉంది. అక్కకు రాసిన పైసొస్తదంటవు. కొలువు ఒస్తదంటవు...ఏందమ్మా మాట పాయింది లేదు..." అతను విసురుగా డబ్బా తీసుకుని వెళ్ళిపోయాడు. అసహాయత అంటే ఏమిటో మొదటిసారి అర్థం అయింది. అమ్మడానికి ఏం మిగిలింది? కన్నీరు కూడా రావటంలేదు. అలాగే నిల్చుంది.

34

మేడ దిగి, సీత, సంపత్ వస్తున్నారు. ఆ వెనుకాలే పిల్లలు దిగారు. అందరి వెనుకాల గుప్తగారు దిగి వచ్చారు. డ్రైవర్నిచ్చి పిల్లలను 'లారెల్ అండ్ హార్డీ' సినిమాకు పంపారు.

"రామన్నా! వెళ్ళి స్టెనోని పిలువు.." సంపత్ అక్కడున్న జవానుకు చెప్పాడు.

"అది ఈరోజు సెలవుచీటి పంపింది. నీకు చెప్పటం మరిచాను సంపత్." అన్నాడు గుప్త.

"మిష్టర్ గుప్తా! మాటలు మర్యాదగా రానియ్యి. అది, గిదీ అనటం మర్యాదస్తుల లక్షణం కాదు."

"ఎవత్తినో అది అంటే నీకేం కోపం?"

"ఆమె నా ఆఫీసులో పని చేస్తున్నది

మరిచిపోకు."

"ఊ చూడు సీతా, అనవసరమయిన విషయాలలో కలుగజేసుకుంటాడు." గుప్తా కోపంగా తన కారు దగ్గరకు వెళ్ళాడు.

సీత పోబోయిందల్లా ఆగింది.

"సంపత్ ఒక మాట అడిగేదా?"

"ఆజ్ఞ కావాలా?" తన కారు తలుపు తీసి పట్టుకున్నాడు.

"గుప్తగారు అన్న సంగతి వదిలేయి. ఆ అమ్మాయి అంటే యెందుకంత ఇంటరెస్ట్?"

"ఏ అమ్మాయి?" ఏం యెరగనట్టు అడిగాడు.

"చాల్లే తెలివి, ఆ సునీతి, ఆ అమ్మాయితో ఆసక్తిగా మాట్లాడుతావు, ఆ అమ్మాయి ఒక్కదాని కోసం స్టాఫ్ కంతా బట్టలిచ్చావ్, డాక్టర్ రెడ్డితో చెప్పి ఆ అమ్మాయి తండ్రికి ట్రీట్‌మెంటు ఇప్పిస్తున్నావు .. ఇదంతా నీ ఆఫీసులో పని చేస్తుందన్న అభిమానమేనా?"

"అంటే . " అన్నాడు కార్లో కూర్చుని తలుపు వేస్తూ.

"సంపత్ నువ్వు మారిపోతున్నావు. సరే నానుండి రహస్యాలు దాస్తున్నావ్, దాచుకో." చర చర వెళ్ళి కార్లో కూర్చుంది. మొదట సంపత్ కారు, ఆ తరువాత గుప్తా దంపతుల కారు బయలు దేరింది.

"బయట ఉన్న స్త్రీలు చాలరా? ఈ ఎంగేజ్‌మెంటు, ఈ పెళ్ళి ఏమిటో నాకు అర్థం కావటం లేదు." సీత అడిగింది.

"అది నాయుడిగార్నే అడుగు."

"అడక్క వదులుతానా! ఆ చేసుకునే అమ్మాయి యెవత్తోగాని నాలాంటి మతి లేనిదే. అందములో ఆమెకు సాటి లేరట."

"ఆమెను చూడాలనే కదా, ఒకటికి రెండుసార్లు ఫోన్ చేశాడు, స్వయంగా ఆహ్వానించాడు."

"ఏది ఏమయినా అతనితో దూరంగా ఉండాలి భయ్యా."

"ఊ " బలవంతంగా కోపం అణచుకుంది.

నాయుడుగారి బంగళా ముందు కార్లు ఆగాయి. అప్పటికే ప్రముఖులంతా వచ్చారు. అందరూ సగౌరవంగా లేచి వచ్చి సంపత్‌తో కరచాలనము చేశారు. సీతను పలుకరించారు, దూరంగా, తెల్ల చీరలో కూర్చునివున్న సునీతి నవ్వుతూ ముందుకువచ్చి సీతకు, సంపత్‌కు నమస్కరించింది. ఆమె కొప్పు, కనుబొమ్మలు దిద్దిన తీరు చూస్తే ఆమె ఏ బ్యూటీ సెలూన్‌కో వెళ్ళి మేకప్పు చేయించుకున్న దనిపిస్తుంది.

"నీ స్టెనో సెలవు పెట్టి ఇక్కడుందేం?" సీత అడిగింది.

"మనల్ని పిలిచినట్టే ఒకటికి పదిసార్లు పిలిచాడేమో." అన్నాడు. వెళ్ళి నాయుడు చూపించిన కుర్చీలో కూర్చున్నాడు సంపత్. అక్కడ ఒక్కటే కుర్చీ ఉండటంతో సీత, గుప్త వెళ్ళి యెదురుగా కూర్చున్నారు. సంపత్ గురించి యెంత దారుణంగా, నాయుడు మాట్లాడుతాడో తెలుసు. కాని సభ్య సమాజములో నోరు మాట్లాడుతుంది, నుదురు వెక్కిరిస్తుంది, ఆ జీవితానికి అంతా అలవాటు పడ్డారు.

పట్టుచీర కథ శుభం!



గమనిక : "చివరి అస్త్రమూ పనిచేయక కథ సుఖాంతం కాకపోయే ప్రమాదమూ తేవచ్చు కొందరు 'రాతి గుండెల' భర్తలు! అయినా అధైర్యపడవద్దు. మళ్ళా మరో అవకాశం చూడండి. ప్రయత్నం తిరిగి ప్రారంభించండి. విజయోస్తు!"

ప్రతి అంగుళములో కృత్రిమత్వము కొట్ట వచ్చినట్టు కనిపించి సంపత్‌లాంటి వారిని ఊపిరి ఆడనివ్వదు. అయినా తప్పదు, రావాలి, వచ్చి తీరాలి.

"డియర్ ఫ్రెండ్స్!" నాయుడు పిలిచేసరికి అందరూ అటు తిరిగారు.

"నా ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు అందరికి నా ధన్యవాదాలు. ఈ వయసులో ఎంగేజ్‌మెంటు ఏమిటా అని ఆశ్చర్యపోతున్నారా! ప్రేమ అమరమైంది. దానికి వయసు లేదు. నా మిసెస్ పోయిన తరువాత ఇంత పెద్ద భవంతిలో ఒక్కడిని ఉండలేక వివాహము చేసుకుందామని నిర్ణయము చేసుకున్నాను. కొన్ని కారణాల వల్ల వివాహము రెండు, మూడు నెలలు వాయిదా పడేలా ఉంది. అందుకని ఈ ఎంగేజ్‌మెంట్ పార్టీ! మా ఇద్దరి చనువును మీరు అంతా అపార్థం చేసుకోరాదనే, అందరికి నా కాబోయే భార్యను పరిచయం చేస్తాను." నాయుడు అందరి వైపు చూచాడు. అందరు ఆసక్తిగా అతనివంక చూచారు. 'ఈ గున్న ఏనుగును చేసుకోవటానికి అంగీకరించిన సరసురాలెవరా అని అందరూ కుతూహలంగా చూడసాగేరు.

"కమాన్ డాళింగ్" సునీతి వెళ్ళి

అదేమాట

"రావోయ్‌రా. దారితప్పి వచ్చావా?"

అంటూ లోనికి దారితీసిందావిడ.

మౌనంగా అనుసరించాను. దృక్కులు సారించాను నలువైపులా. ఇంట్లో ఎవరూ వున్నట్టులేదు.

కుర్చీచూపించింది కూర్చున్నాను.

"మా రాజు లేడు. అలా బజార్లోకి వెళ్లాడు. ఎప్పుడొచ్చావ్. ఎలా వుంది చదువూ కాలేజీ ..?"

అంటూ గుక్క తిప్పుకోకుండా అరవ డబ్బింగ్ సినిమా డైలాగుల్లా మాట్లాడేస్తోందావిడ.

నేను "ఊఁ ఆఁ" అంటూ బదులిస్తున్నాను.

"ఉండు కాఫీ తెస్తా"నంటూ లోపలి కెళ్ళబోయింది.

"అబ్బే అక్కర్లే"దంటూ మొహమాట పడ్డాను.

"నాదగ్గిర మొహమాట మేంటోయ్? ఇంతకీ ఏమేం సినిమాల్చూసారిక్కడ?" అంటూ మాట మార్చి లోపలికి వెళ్ళిందావిడ.

మళ్ళీ వచ్చి, "ఏ మేం సినిమా ల్చూసావ్?"—

"అబ్బే ఇంకా ఏంలేదండీ"

"బాన్లే ఇక్కడేం చూస్తావులే. అక్కడైతే మెడికో మెడికోస్టైత్తూ స్టైత్తూ కలిసి సినిమాల కెళ్ళొచ్చు అమ్మాయిల్తో. ఇక్కడెవరున్నారు?"

కాఫీ ఇచ్చింది. తాగుతూ—

"మీసుందరి బాగా చదువుతోందా?"— మాట మార్చా.

"ఏదో వానాకాలం. ఈ ఇంటర్ గట్టెక్కాలి. ఆపైన భ ."

"మీ అమ్మాయికేం క్లాసొస్తుంది. చెప్పిస్తారా M. B."—మధ్యలో ఆపి.

"సీటురావొద్దూ?"

"తప్పకుండా వస్తుందండీ, మీ అమ్మాయికి రాకపోవడమేంటి?"

"వస్తే పంపిస్తాం నాయనా."

"దేనికి? అబ్బాయిల్తో సినిమాకెళ్ళడానికా?"

— మెడికో శ్యామ్

అతని ప్రక్క నిలబడింది. ఆమె అందరికీ నమస్కరించింది.

"షి ఈజ్ మై ఉడ్ బి..వైఫ్ మిస్ సునీతి ." ఆమె భుజాల చుట్టూ చేతులు వేశాడు. ఆమె మరోసారి అందరికి నమస్కరించింది.

"సంపత్ దగ్గర స్టెనోగా పనిచేస్తుంది కదూ!"

"స్టెనో, పి. ఏ. అన్నీ అన్నారు కొందరు, ఇప్పుడిలా చేసిందే."

"డబ్బుకోసమే అయి ఉంటుంది.''

''డబ్బుకోసమే అయితే, సంపత్ ధనవంతుడు కాడా?"

''అతనామెకు లిఫ్ట్ ఇచ్చాడో లేదో, ఇచ్చినా మధ్యలో సీతుందిగా!" అక్కడున్నవారంతా చెవులు కొరుక్కున్నారు.

సంపత్ మాత్రం నిశ్చలంగా, నిబ్బరంగా ఉండాలని ప్రయత్నం చేస్తున్నాడు.

లెఖ్ఖ

అన్నాయ్ నాకు మేథమెటిక్స్‌లో 96% వచ్చింది.

ఈమాట పద్మ అయిదోసారి చెప్పింది.

పద్మ సెంట్ జోసఫ్‌లో యింటర్ సీనియర్ చదువుతోంది.

తెలివి తేటలతోపాటు చిన్న మెత్తు గర్వం కూడా ఉంది పద్మకి.

చదువుతున్న గార్డెనర్ నవల పక్కన పెట్టి చెల్లాయ్ అని పిలిచాను.

ఏం, అంటూ తను కూర్చున్న కుర్చీ దగ్గరకు లాక్కుంది.

నేనో విషయం వివరంగా చెప్తా. వింటూనే జవాబు తయారుచేసుకోవాలి. ఆ తరువాత అదే విషయంపై చిన్న ప్రశ్న వేస్తా. రకీమని తడుముకోకుండా సరి అయిన జవాబు చెప్పాలి.

అలాగే చెప్పు అంది పద్మ.

ఒక బస్సు ఒక చోటనుండి పధ్నాలుగురు ప్రయాణీకులతో బయలుదేరింది. ఆ తరువాత ఒక స్టాపులో బస్సు ఆగగా బస్సు నుండి ఆరుగురు దిగిపోయారు. అక్కడే పదిమంది బస్సు ఎక్కారు.

'పద్ధెనిమిది' మనసులో అనుకొంది పద్మ.

ఆ తరువాత స్టాపులో ముగ్గురు దిగిపోయారు. ఇద్దరెక్కారు.

'పదిహేడు' పద్మ మనసులో మననం.

ఆ తరువాత బస్సు మరో చోట ఆగింది. ఐదుగురెక్కారు. ఒకడు దిగాడు.

'ఇరవై ఒకటి' రక్కున కూడి తయారుగా ఉంది పద్మ.

ఆ నెక్స్ట్ స్టాపులో ఎవరూ ఎక్కలేదు కాని ఇద్దరు దిగారు. ఆ తరువాత స్టాపులో మాత్రం తొమ్మండుగురు స్టూడెంట్స్ ఎక్కారు.

'ఇరవై ఎనిమిది' కంప్యూటర్ కన్నా తొందరగా కూడింది పద్మ మనసులో.

ఆ తరువాత స్టాపులో ఇద్దరు బెల్ బాటమ్స్ అమ్మాయిలు ఎక్కారు.

'సరిగ్గా ముప్పై' అనుకుంది మనసులో పద్మ. బస్ చెప్పడం అయిపోయింది. ఇక ప్రశ్న అడగనా.

ఆఁ. అడుగు. అంది పద్మ.

ఆ బస్సు బయలుదేరిన తరువాత దారిలో ఎన్నిసార్లు ఆగింది?

ఆఁ . అని అంటూ కుర్చీలో జారపడిపోయింది పద్మ.–భాగవతుల నాగరాజు

అతను తన పక్కలో బల్లెము గ్రుచ్చినట్టు, తలపై అకస్మాత్తుగా బాంబు పడ్డట్టు అనుభూతి చెందాడు. మరోసారి రెప్పలు తాటించి చూచాడు. నాయుడు గుణం తను యెరగనిది కాదు. ఇందులో ఏదో మోసం వుంది. మనుషుల్ని తప్పులో ఇరికించి తనకు అనుగుణంగా తిప్పుకోవటంలో సిద్ధహస్తుడు. అతను కూర్చున్న కుర్చీలో పల్లేరుకాయలున్నట్టు అటు, ఇటు కదిలాడు. అసహనంగా చూస్తున్నాడు. సీత యెదుటి కుర్చీలో కూర్చుని ఇతడినే గమనిస్తుంది.

అందరు చప్పట్లు కొట్టేసరికి ఏమిటా అని మళ్ళీ నాయుడు వంకకు తిరిగాడు. అతను సునీతి సున్నితమయిన చేతిని, తన మొరటు చేతిలో బిగించి, వేలుకు

వజ్రపు టుంగరము పెడుతున్నాడు. ఆమె నవ్వుతూ నిల్చుంది. ఫోటోగ్రాఫర్లు క్లిక్, క్లిక్ మంటూ, వివిధ కోణాలనుండి ఫోటోలు లాగుతున్నారు.

సంపత్ అలాగే చూస్తున్నాడు. సునీతి అతనివైపు తిరిగింది. అతని మలిన వద నము చూడగానే సంతోషం లాంటిది కలి గింది. నాయుడికి మరి కాస్త దగ్గరగా జరిగింది. అతనితో నవ్వుతూ ఏదో చెబు తుంది. సంపత్ లేచాడు. చెప్పకుండానే వెళ్ళిపోదా మనుకున్నవాడు మర్యాదగా ఉండదేమోనని, మెల్లగా లేచి నాయుడు దగ్గరకు వచ్చాడు. ఇద్దరూ కలవర పడ్డా వెంటనే సర్దుకున్నారు.

"నా హార్దిక అభినందనలు, శుభా కాంక్షలు మిస్టర్ నాయుడూ!" అతనితో చేయి కలిపాడు.

"థాంక్యూ... థాంక్యూ."

"మరి నాకు సెలవు ఇప్పిస్తారా?"

"పార్టీ ఉంది, డిన్నర్."

"పార్టీలో నేను పాల్గోనని మీకు తెలుసు. డిన్నర్ ప్రారంభం అయ్యేసరికి ఏ అర్ధరాత్రో అవుతుంది. వస్తాను కంగ్రాట్స్ మిస్ సునీతీ" అన్నాడు. అతి ప్రయత్నంమీద. మామూలుగా ఉన్నాడు.

"థాంక్స్" అన్నది. ఆమెకు వద్దను కున్నా గతం గుర్తుకు రాక మానలేదు. సంపత్ కను మరుగవగానే సీత లేచింది. గుప్తా ఆమె చెయ్యి పట్టి ఆపాడు.

"అతనికంటే సునీతి ప్రియురాలు పూర్వాశ్రమములో. తన కాబోయే భార్య మరొకరి సొమ్మయిందని బాధతో లేచి పోయాడు. నీకేం అయింది ..ఓహో నాయుడు నీ స్నేహితుడు కదూ!"

సీతకు మొదటి భాగము వినిపించింది. ఆశ్చర్యంగా సునీతి వంక చూచింది. తన అనుమానాలు నిజమయినందుకు ఆనం దంగా ఉన్నా సునీతి నిర్ణయాన్ని హర్షించ లేక పోయింది.

"మైగాడ్! ఆమె .. ఆమె ..సంపత్ ప్రియురాలా?"

"అక్షరాలా ఆమె అతని ప్రియురాలే. ఇంట్లో మంచినీళ్ళు త్రాగితే ఫోన్‌చేసి చెబుతావే. అతను ఒక్కవిషయము నీతో అన్నాడా?" గుప్త అవకాశము వృథా చేయ దలుచుకోలేదు. ఆమె కీ ఇచ్చిన బొమ్మలా మళ్ళీ యథాస్థానములో కూర్చుండిపోయింది.

"ఎందుకు ఎందుకు సంపత్ ఈ విషయాలు తనలో దాచాడు! అందరన్నట్టు అతను మారిపోయాడా? అందరు శుభా కాంక్షలు తెలిపారు. తనూ తెలిపింది. దూరంగా ఉన్న వాద్య బృందమువారు తమ నైపుణ్యమంతా చూపించి వాయి స్తున్నారు.

పార్టీ ప్రారంభమయింది రోజూ త్రాగే వారే, పిచ్చిపట్టినట్టు సీసాలమీదికి యెగ బడ్డారు. సునీతిని త్రాగమని నాయుడు, అతని స్నేహితులు బలవంతము చేస్తు న్నారు. వయసు ముదిరాక జోక్స్ వేసు కువి సంతోషిస్తారు. ఇంత నాగరికంగా ఉండే జనముకూడా బూతులు మాట్లాడ గలరని మొదటిసారి అర్థం అయింది. సునీతితో మాట్లాడుదామని ప్రయత్నించి విరమించుకుంది. త్రాగడము ఆపి, డిన్నర్

టేబుల్ దగ్గరకు వెళ్ళేసరికి రాత్రి పద కొండు గంటలయింది. యాంత్రికంగా వడ్డించుకుంది గాని, సీత మనసంతా సంపత్ మీదే ఉంది. పార్టీ అయింది. అందరూ కూర్చున్నారు. మీఠాకిల్లీలు, కారాకిల్లీలు, కిమామ్ కిల్లీలు తెచ్చి ముందు పెట్టారు.

'వెళ్ళి విశ్రాంతి తీసుకో డియర్!" నాయుడు సునీతి వంక చూచాడు. అతడు యెంత కాముకుడో సీతకు బాగా తెలుసు. లేచిన సునీతి వంక జాలిగా చూచింది.

"సునీతమ్మకు, డాక్టర్ రెడ్డిగారు ఫోన్ చేశారు." ఇంట్లో ఉండే నౌకర్ వచ్చి చెప్పాడు.

"ఎక్స్‌క్యూజ్ మి ." వెళ్ళిపోయిన సునీతి, ఐదు నిమిషాల్లో తిరిగివచ్చింది. ఆమె కంగారుగా వుంది.

"నాయుడుగారూ! మా నాన్న బెడ్ మీద లేరట. ఆయనకు పూర్తిగా నడవటం కూడా రాదు." అన్నది ఏడ్పు గొంతుకతో.

"భయపడకు డియర్! ఈ ముసలివారి మనస్తత్వము చిత్రంగా ఉంటుంది. కాస్త ఓపిక కల్గిందంటే, ఇక మా అంత మొగ వారు లేరనుకుంటారు. నీ కోసం ఇంటికే వచ్చి వుంటాడులే." అన్నాడు అతను.

సునీతి కళ్ళింత చేసుకుని చూచింది. నాయుడు తన తండ్రిని ముసలివాడని నవ్వటమా! నాయుడికంటే తండ్రి చిన్నవాడే.

"ఒక్కసారి ఇంటికి వెళ్దాం." అన్నది ఆదుర్దాగా.

"ఓ ..కే " అతనికి మాటలు స్పష్టంగా రావటం లేదు. డ్రైవర్ని కేక వేసి, వాళ్ళిద్దరూ బయలుదేరారు. ఆ తరువాత రకరకాల కామెంట్లు చేస్తూ అతిథులంతా వెళ్ళిపోయారు.

"సీతా! ఏమాలోచిస్తున్నావ్!" కారు స్టార్ట్‌చేస్తూ అడిగాడు గుప్త.

"నాయుడికంటే యెక్కువ మీరే సంతోషిస్తున్నట్టున్నారే." అన్నది వెటకారంగా.

"మధ్యలో నాకేం సంతోషం ...'' అన్నాడు. సీత అతని మనస్తత్వము యెప్పుడో అర్థం చేసుకుంది. తనలోని బలహీనతవల్ల ఒకవిధమైన కాంప్లెక్స్‌తో బాధ పడతాడని తెలుసు. అందుకే మౌనంగా కూర్చుంది. ఇల్లు చేరేవరకు ఒంటిగంట దాటిపోయింది. సంపత్ ఏం చేస్తున్నాడో కనుక్కోవాలన్న కోర్కె బలవంతంగా ఆపుకుంది. బట్టలు మార్చి, ముఖం కడుక్కుని వచ్చి, పిల్లల మధ్య పడుకుంది. గుప్త యెవరికో ఫోన్ చేస్తున్నాడా అర్ధరాత్రి.

ఉదయము లేచింది. సాధారణంగా ప్రక్క మార్చి పడుకునే సమయము కాని లేచింది. ముఖం కడుక్కుని, చీర మార్చుకుని గారాజునుండి కారు తీసింది.

"అమ్మగారూ! కాఫీ...." మగ్గు పట్టుకుని బీబి పరుగెత్తుకు వచ్చింది. స్టీరింగ్ ముందు కూర్చునే కాఫీ త్రాగింది.

"పిల్లలు లేస్తే త్వరగా తయారుచేసి పంపించు."

"అలాగేనమ్మా. ఒక యాభై రూపాయలు కావాలి." తల గోక్కుంటూ నిల్చుంది.

"నేనో అరగంట తరువాత వస్తాను పద . " ఆమెను తరిమి కారు స్టార్ట్

వర్షం!

వాన వెలిసాక
ఇంటి చూరంట
రాలుతున్నాయి
ఒక్కొక్కటిగా చినుకులు
చినుకు చినుకుకు నడుమ
రెప్పపాటు వ్యవధి-
అదే చూరుకింద
కాపురం చేస్తున్న
కంటిపాప ఇంటిలోనూ
వర్షమే!
అయితే అది ఆకలిది!!
ఎన్నెన్ని బాధలు
తోరణాలు కడితే
ఏర్పడతాయి
కంటినిండా నీళ్ళు?

—సుభాష్ చంద్ర

చేసింది.

సీత పైకి వెళ్ళి సరాసరి సంపత్ గది లోకి వెళ్ళింది. పడక ఖాళీగా ఉంది. ఆమె గుండె ఒక్కసారి వేగంగా కొట్టు కుంది. అక్కడనుండి హాల్లోకి పోతూ బాల్కనీలోకి తొంగి చూచింది. అక్కడ వేసిన కుర్చీలో కూర్చుని, కాళ్లు స్టూలుపై పెట్టాడు. రాత్రి పార్టీకి వెళ్ళిన డ్రస్సు మార్చనే లేదు. అతను నిదుర పోతు న్నాడో, మేలుకున్నాడో తెలియదు.

"టీ ఇప్పుడే వద్దని చెప్పలేదూ?"

నౌకరు అనుకున్నాడు కాబోలు. సీత అతను మెలకువతోనే ఉన్నాడని గ్రహించి పిలిచింది.

"ఓ నువ్వా సీతా!" అతను స్టూలు మీదినుండి కాళ్ళు లాక్కున్నాడు. ఆమెను ఎదురుకుర్చీ చూపాడు. ఆమె కూర్చుంది. ఎలా మాట్లాడాలో తెలియలేదు.

"రాత్రే వస్తానని చూచాను."

ఒంటరిగా యెంత బాధపడ్డాడో అను కుంది.

"సీతా! కొన్ని సంఘటనలకు వివరం చెప్పలేము. ఇలాంటి సందర్భాలలో విధిని విధిగా నమ్మవలసి వస్తుంది " అన్నాడు పేలవంగా నవ్వుతూ.

"ఒక్కసారి ఒక్కసారి ఆ అమ్మాయి విషయము నాతో చెబితే, ఆమెకు కల్గిన అపోహలన్నీ తొలగించేదాన్ని."

"సీతా! ఇంకా అపోహలు పెటుగుతా యని చెప్పలేదు. నా దగ్గర ఉద్యోగానికి వచ్చింది. తప్పక నా జీవితం అర్థం చేసు కుంటుంది అనుకున్నాను."

"సంపత్! ఎంత పని చేశావ్. ఇప్పటి కయినా మించిపోయిందేం లేదు. రెండు లెంపకాయలు వేసి తీసుకువస్తాను."

"వద్దు సీతా! నాకేదీ బలవంతంగా పొందాలని లేదు. ఆమెకంటే విలువైనవి చాలా పోగొట్టుకున్నాను. నా విచారమల్లా ఒక్కటే, ఆమె ఇంకెవరిని ఎన్నుకున్నా బాధ పడేవాడను కాను. నా కళ్ళముందే ఓహ్! నాయుడు ఆమెను ఏం చేస్తాడో నాకు బాగా తెలుసు." అన్నాడు బాధగా. సీత రెండు గంటలు వాదించినా, సునీతి విషయము మరిచిపొమ్మని తాను మరిచి పోతానని చెప్పాడు.

"సీతా! నా ఉన్నతి చూడాలని ఉవ్విళ్ళూరిన అమ్మ నా సంపాదనలో చిల్లిగవ్వకూడా ముట్టుకోక చనిపోయిననాడు, నా బ్రతుక్కే అర్థం లేదనుకున్నాను. ఇప్పుడు అన్నీ మరిచి బ్రతుకటం లేదా! నేను మనిషినే కాబట్టి ఓ నాల్గురోజులు బాధపడి ఊరుకుంటాను, అంతే." తేల్చివేశాడు. లేచి చక చక బాత్‌రూమ్‌లో దూరాడు. ఆమె నిస్సహాయంగా చూడటం తప్ప ఏం చేయలేకపోయింది. తనవల్లే వాళ్ళ మధ్య పెద్ద అగాధం ఏర్పడి ఆ జీవితాలనే కప్పి పెడుతుందని ఊహించనయినా లేదు. మొదటిసారిగా ఆమె ఆవేదన అశ్రురూపములో బయటపడింది. కళ్లు తుడుచుకోవటంకూడా మరిచిపోయింది.

35

"నో డాళింగ్! అతని గుట్టు తెలిసే వరకు ఉద్యోగం చేయక తప్పదు.'' నాయుడు చెప్పాడు.

"అతను ఊళ్ళో లేడు. వస్తే తప్పక గెటవుట్ అంటాడు." సునీతి రోషంగా అన్నది.

''ఎలా అంటాడో నేను చూస్తాను. నీ అంతట నీవు మాట్లాడకు, రిజైన్ ఇవ్వకు."

"నిజమే నాయుడు. సునీతి ఉంటేగాని వాడి ఆయువు పట్టు దొరకదు." గుప్తా వచ్చాడు.

"నేనూ అదేమాట అంటున్నాను.''

''దేవదాసులా ఊళ్లు పట్టుకుపోయాడు. అతనికి గర్వభంగం కావాలి. రాస్కెల్" గుప్త పళ్ళు పటపట కొరికాడు.

"మీరెందుకు పళ్ళు కొరకాలి! అన్ని విధాలా చెడిపోయింది నేను.'' శర్మ ఏడుపుముఖంతో జవాబిచ్చాడు.

"డోంట్ వర్రీ మిస్టర్ శర్మా! పెడగుట విరుగుటకొరకే అన్నారు. వాడి పతనం దగ్గరకు వచ్చింది.'' నాయుడు వారికి నచ్చచెప్పి తను గదిలోకి వెళ్ళాడు అతని వెనకాలే సునీతి వెళ్ళింది. గదిలోకి వెళ్ళటానికి జంకి బయటే నిలబడింది.

"ఏమంటాడు మీ ముసలోడు!"

సునీతికి కోపము వచ్చింది. తండ్రిని అంతమాట అనగలిగాడు అంటే తానిచ్చిన అలుసే కదా!

"ఒకమాట చెబుతాను వింటారా?"

"యస్ డాళింగ్!" నాయుడు యేదో పైలుకోసము వెతుకుతూ అడిగాడు.

"మా నాన్నగారి గురించి చులకనగా మాట్లాడటం నా కిష్టంలేదు." అన్నది. నీలా పెట్టుడు పళ్లూ, రంగేసిన జుట్టూ కాదు! అనాలని, నిగ్రహించుకుంది.

"ఓ.... మై డియర్ సెన్సిటివ్ ఏంజిల్! అలాగే, మామగారు అంటాను సరా! ఏమంటున్నారు మామగారు!''

"ఏమంటున్నారు! అలిగి కూర్చున్నారు. నేనిచ్చిన డబ్బు అక్కరలేదన్నారు. ఎలా సంపాదించాడో గాని, డిస్టిట్యూట్ చిల్డ్రెన్ హోమ్‌లో టెలిఫోన్ రిసీవర్‌గా జాబ్ సంపాదించాడు. నేను ఈ వివాహం చేసుకుంటే తను అక్కడే ఉంటాడట."

"ఐసీ...." క్షణం ఆలోచించాడు. అక్కడ సంపత్ ఆజ్ఞ లేనిదే చీమయినా దూరదు. అతడిని అప్రోచ్ అయ్యావంటావా?"

"లేదు. నాన్నగారు ప్రాణం పోయినా

అలాంటి పని చేయరు." అన్నది ఆలోచిస్తూ.

"సరే ఎంత కావాలన్నావ్?" డబ్బు తియ్యటానికి బీరువాదగ్గరకు వెళ్ళాడు.

- "ప్రస్తుతము వెయ్యి రూపాయలు చాలు"అన్నది. అతను వెయ్యిరూపాయలు ఇచ్చి దగ్గరకు లాక్కోబోయాడు.

"బయట మీ స్నేహితులున్నారు."

"ఉంటే " కాస్త చెయ్యి వదులు చేశాడు.

దూరం జరిగి, డబ్బు పర్స్‌లో వేసుకుని నవ్వింది.

"మీకు సిగ్గు లేకపోయినా నాకున్నది" బయటికి వచ్చింది.

"డార్లింగ్ కారుంది" అతను కేక వేశాడు. వినిపించుకోనట్టే వెళ్ళి ఆటోలో కూర్చుంది. ఆటోవాడికి చెప్పి నర్సింగ్ హోమ్‌కు తీసుకెళ్ళమంది.

ఆటో ఆగగానే దిగి డబ్బు చెల్లించి, ఇదివరకులా భయపడుతూ కాక, రీవిగా, ధైర్యంగా అతని గదిలోకి వెళ్ళింది.

"హల్లో మిస్ సునీత! నాన్నగారు తొందరపడి వెళ్ళిపోయారు. మళ్ళీ బ్లడ్ ప్రెషర్ యెక్కువయితే?"

"అది ఆయనకు తెలియాలి. నేను ఫీజు ఇవ్వాలని వచ్చాను."

"నా ఫీజు నాకు ముట్టింది."

"వ్హాట్! ఎవరిచ్చారు?"

"ఎవరిస్తేనేం? మీ శ్రేయోభిలాషులే."

(సశేషం)

సినిమా

సినిమాలకు జాతీయ బహుమతులు

ఏటేటా భారతప్రభుత్వం భారతీయ చలనచిత్రాల కిచ్చే జాతీయ బహుమతులు ప్రకటించగానే, సంవత్సరానికి డబ్బై, ఎనభై చిత్రాలు నిర్మించే తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఓ నిట్టూర్పు విడువక తప్పని స్థితి ఏర్పడుతూంది. కాకపోతే ఆ నిట్టూర్పు నిడివి గత రెండు సంవత్సరాల లోనూ కొంచెం పొడుగైంది. రెండు సంవత్సరాలుగా కనీసం 'ప్రాంతీయ స్థాయిలో ఉత్తమ చిత్రం' బహుమతిని కూడా పొందలేని తెలుగు సినిమాను, ఆ దుస్థితినుంచి ఈ ఏడు బాపు, రమణలు తమ 'ముత్యాల ముగ్గు' ద్వారా తప్పించారు. అంతేకాదు 'ముత్యాల ముగ్గు' సినిమాటోగ్రఫీ (కలర్)కి జాతీయ స్థాయిలో ఉత్తమ బహుమతి సంపాదించి పెట్టాడు 'ఇషాన్ ఆర్య'. తెలుగువాడు పఠాభిరామిరెడ్డి కన్నడ చిత్రంతీసి జాతీయ స్థాయిలో బంగారు పతకం ('సంస్కార') కొట్టేసిన సందర్భం ఉంది లోగడ. ఇప్పుడు అందుకు వ్యతిరేకంగా తెలుగు వాడు కానివాడు జాతీయస్థాయిలో తెలుగు చిత్రపు ఫోటోగ్రఫీకి బహుమతి సంపాదించి పెట్టాడు!


బహుమతులు !

ఈ సంవత్సరం ఉత్తమ చిత్రంగా కన్నడ చిత్రం 'చోమన్నదుడి' బంగారు పతకంతోపాటు 'ఉత్తమ కథ' బహుమతీ పొందింది. ద్వితీయ ఉత్తమచిత్రంగా 'మౌసమ్' చిత్రం రజితపతకం గెలుచుకొంది. (ఈ చిత్రం నిర్మించింది తెలుగు

'జన్మజన్మల బంధం'లో వాణిశ్రీ, కృష్ణ







'పాడవోయి భారతీయుడా'లో ఒక దృశ్యం

వాడు. పి. మల్లిఖార్జునరావు. గర్విద్దాం!) వినోదపరంగా జనబాహుళ్యాన్ని ఆకర్షిస్తూనే, 'ఈ స్తటిక్ వాల్యూ'కాపాడుకొన్న చిత్రంగా 'తపస్యా' ప్రత్యేక బహుమతి పొందింది. 'సత్యజిత్ రే లేడా ఈ సంవత్సరం' అని ఆశ్చర్యపోవద్దు! 'దర్శకత్వంలో నిపుణత' చూపినందుకు ఆయన తన 'జన అరణ్య' చిత్రంద్వారా బహుమతి కొట్టేశారు.

ఉత్తమ నటుడిగా వాసుదేవరావు ('చోమనదుడి'), ఉత్తమ నటిగా షర్మిలా టాగూర్ (మౌసమ్) ఉత్తమ గాయకుడిగా 'మనవాడు' యం. బాలమురళీకృష్ణ (హంసగీతి కన్నడ చిత్రంద్వారా) ఉత్తమ గాయినిగా వాణీజయరాం (అపూర్వరాగంగళ్ తమిళ చిత్రం ద్వారా) బహుమతులు పొందారు.

ప్రాంతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా తెలుగులో ముత్యాలముగ్గు (ప్లస్ జాతీయ స్థాయిలో ఉత్తమకలర్ ఫొటోగ్రఫీకి బహుమతీ), తమిళంలో అపూర్వరాగంగళ్ (ప్లస్ జాతీయ స్థాయిలో ఉత్తమ 'నలుపు - తెలుపు' ఫోటోగ్రఫీకి బహుమతీ) కన్నడంలో హంసగీతి, మళయాళంలో స్వప్నదానం బహుమతులు గెలుచుకున్నాయి

దక్షిణ భారతదేశానికీ-జై

ఈ సంవత్సరం మొత్తం బహుమతులలో దక్షిణ భారతదేశం 'సింహపుభాగం' కొట్టేసింది. దక్షిణ భారతదేశంలో చలన

చిత్ర పరిశ్రమకు గర్వకారణమైనవిగా ఉన్నాయి అవార్డులు.

అయితే మనం!

నిజమే! చాలా గర్వించాలి ఈ సంవత్సరం. కనీసం ప్రాంతీయ బహుమతికూడా నోచుకోని స్థితినుంచి కాపాడారు బాపు-రమణలు. అంతేకాదు జాతీయస్థాయిలో ఉత్తమ కలర్ ఫోటోగ్రఫీ బహుమతీ వచ్చింది ముత్యాలముగ్గు ద్వారా (సెల్యూట్ టు బాపు-రమణ). ఉత్తమ గాయకుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఉత్తమ ద్వితీయ చిత్రం నిర్మాత పి. మల్లిఖార్జునరావు. బాగుంది. (చెప్పినవే చెపుతున్నామని కోప్పడకండి సంతోషం మరి!)

అయితే జాతీయస్థాయిలో ఉత్తమ చిత్రంగా తెలుగుచిత్రాన్ని నిలబెట్టే నాధుడెవడు? పెద్దలయిన నిర్మాతలూ, దర్శకులూ, ఉత్తమ నటులూ, రచయితలూ (తెలుగు సినిమాకు 'ఒరిజినల్ కథ' దొరకనంత దుస్థితిలో పడుతున్నామా అనీ

'మా దైవం'లో ఎన్. టి. రామారావు, జయచిత్ర





'ఓ మనిషీ తిరిగి చూడు'లో
మురళీమోహన్

అనిపిస్తుంది 'రీమేక్' చిత్రాల వరస చూస్తుంటే). ఇంకా సినిమా పరిశ్రమలో కీలకమైన వ్యక్తులూ—మీ సమాధానాన్ని కార్యరూపాన చెప్పండి. తెలుగు చలన చిత్ర స్థాయిని పెంచి, తెలుగు బావుటా నెగరేయండి। (ఇది అభ్యర్థనా, అధిశంశనా కూడా!)

మృణాళ్ సేన్ చెప్పిన జోక్ !

అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన భారతీయ చలనచిత్ర దర్శకుడు మృణాళ్ సేన్' 'భువన్ షోమ్' చిత్రంద్వారా 'కొత్త. చిత్రాలకు ఒరవడి పెట్టినవాడు. ఈ దర్శకుడు తొలిసారిగా తీసిన 'హిందీ కలర్' చిత్రం 'మృగయా' ప్రత్యేక ప్రదర్శన ... లో ఓ చిన్న జోక్ మీ ముందుంచుతున్నాడు

'భువన్ షోమ్' హిందీ చిత్రంలో అమోఘంగా నటించి ఉత్తమ నటుడిగా భారత్ ఎవార్డ్ గెలుచుకొన్న నటుడు ఉత్పల్ దత్. తర్వాత చాలా హిందీ చిత్రాలలో కన్పించారీయన. మృణాళ్ సేన్ ఇంట్లో ఉంటున్న ఓ బీహారీ కుర్రవాడ్ని 'నాయనా రాజేష్ ఖన్నా, ఉత్పల్ దత్ లలో ఎవరు పాప్యులర్ నటుడు' అని అడిగారట మృణాళ్ సేన్ ఓసారి. 'వాళ్ళిద్దరూ రెండు తరహాల నటులండీ. వారికి పోలిక పెట్టగూడదు' అని ఆ కుర్రవాడి సమాధానం. 'మరి ఉత్పల్ దత్ తరహా నటనలో ఎవరు పాప్యులర్ నటులబ్బాయ్' అన్న ప్రశ్నకు ఆ కుర్రవాడి జవాబు "మరేమో ఇదివరకు మహమూద్ అండీ, ఇప్పుడు అస్రానీ ఒచ్చేసేడండీ ఫస్టుకి' అని.

'మృగయా' చిత్రం గురించి దర్శకుడు మృణాళ్ సేన్ చెప్పిన విశేషాలు

'జరుగుతున్న కథ'లో హేమా చౌదరి



'ఒరియా' భాషలోనిది. చిత్ర నిర్మాతలు తెలుగువాళ్ళు. చిత్రం బీహార్లో తీశారు. రీరికార్డింగ్ బొంబేలో జరిగింది. ప్రాసెసింగ్ మద్రాస్‌లో జరిగింది. చివరికి సెన్సార్ 'కలకత్తా'లో—మొత్తానికి మంచి చిత్రంగా తయారయే వేటలో భారతదేశమంతా తిరిగింది మృగయా(అంటే వేట!)

వందరోజులు!


పద్మశ్రీ ఎన్. టి. రామారావు కథానాయకుడిగా నటించిన రెండు చిత్రాల వందరోజుల పండుగలు ఇటీవల జరిగాయి. బి. వి. ప్రసాద్ దర్శకత్వంలో పుండరీకాక్షయ్య నిర్మించిన 'ఆరాధన' వందరోజుల పండుగ హైదరాబాదులో జరిగింది. ఎన్. టి. రామారావుల తొలి కలయిక పుష్పించి వందరోజుల ఫలమై రూపొందింది. రాజేంద్రకుమార్ సమర్పించిన 'మనుషులంతా ఒకటే' చిత్రపు శతదినోత్సవ వేడుక మద్రాసులోని తాజ్ కోరమండల్ హోటల్‌లో ఘనంగా జరిగింది.

బాలచందర్ దర్శకత్వంలో ఆండాళ్ ప్రొడక్షన్స్ నిర్మించిన 'అంతులేనికథ' అపూర్వ విజయం సాధించి వందరోజుల పండుగ చేసుకున్న సంగతి మీకు తెలుసు

వందరోజుల ప్రదర్శన ఖాయం చేసుకున్న (ఈ సంచిక మీకందేసరికి వందరోజుల పండుగలూ పూర్తి అవవచ్చు)'

'పాగ రుబోతు'లో శోభన్ బాబు, వాణిశ్రీ





'పెద్దన్నయ్య'లో ప్రభ, రంగనాథ్, జగ్గయ్య

చిత్రాలు రెండున్నాయిప్పుడు. ఒకటి 'స్టార్ ప్రొడ్యూసర్'గా పేరొందిన రామా నాయుడు, పద్మశ్రీ అక్కినేనితో నిర్మించిన 'సెక్రటరీ' (అన్నపూర్ణా స్టూడియోస్‌లో నిర్మాణమయిన తొలిచిత్రం.) నటుడు సత్యనారాయణ కీలకమైన పాత్రలో నటించిన 'నా పేరే భగవాన్' రెండోది.

నాగేశ్వరరావు నేర్చుకున్న గుణపాఠం!

'వయసుతో నిమిత్తంలేదు. వివేకమున్న మానవుడు పొరపాటు గుర్తించి గుణపాఠాలు నేర్చుకొంటూనే వుండాలి. తొందరపడి తీసుకున్న నిర్ణయానికి మొండిగా కట్టుబడి ఉండకూడదు' అన్నది ఇటీవల నేను నేర్చుకున్న గుణపాఠం' అన్నది అక్కినేని నాగేశ్వరరావు. సందర్భం 'చక్రధారి' చిత్ర నిర్మాతలు ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్.

గుణపాఠం వెనుకకథ ఇలా వుంది నాగేశ్వరరావు కొత్తగా మద్రాసొచ్చిన రోజుల్లో నాగయ్యగారు నటించిన 'భక్తకుంభార' చిత్రం వాల్‌పోస్టర్ చూశారు. అందులో భక్తిపారవశ్యంలో కన్నకొడుకునే మట్టిలో వేసి తొక్కివేసిన భక్తుడి దృశ్యం వుంది. నాగేశ్వరరావుకు, ఎంత భక్తి అయితే మాత్రం కన్నకొడుకునే తొక్కి చంపుకోవడమన్నది నాన్సెన్స్ అనిపించింది. తర్వాత రెండు మూడేళ్ళక్రితం ఆ చిత్రంలో నటించమని కోరినప్పుడు తనకెప్పుడో ఏర్పడ్డ 'అభిప్రాయం' మార్చుకోక 'సారీ' అని చెప్పారు నిర్మాతకు. కాని నటించక

పోయినా చిత్రాన్నొకసారి చూడమని నిర్మాతల అభ్యర్థనమేరకు ఆ చిత్రం చూశారు. చిత్రం చూశాక ఆ సన్నివేశం అసహజంగా కన్పించలేదు. తర్వాత బిడ్డ కోసం ఆ తండ్రి పడిన వేదనా. ఆ బిడ్డను బ్రతికించుకునే ప్రయత్నమూ నాన్సెన్స్ అనుకున్న సన్నివేశానికి 'సెన్స్' చూపించాయి. నాగేశ్వరరావు ఆ చిత్రం చూసి ఇంప్రెస్ అయారు. ఆ చిత్రంలో నటించడానికి ఒప్పుకున్నారు. పైన చెప్పిన

'మహాత్ముడు'లో నాగేశ్వరరావు, శారద





'వధూవరులు'లో మంజుభార్గవి, గిరిబాబు

గుణపాఠమూ నేర్చుకున్నారు.

ఈ చిత్రాన్ని 'చక్రధారి'గా మీరు చూస్తారు. చిత్ర దర్శకుడు వి. మధుసూధనరావు, నిర్మాత: కృష్ణవేణి.

శోభన్ విజయం!

1975-76 'శోభన నామ సంవత్సరం' తెలుగు చిత్ర రంగాన అన్పిస్తోంది. అవును. ఆ పిరియడ్‌లో శోభన్‌బాబు నటుడిగా 'ఫిల్మ్‌ఫేర్' అవార్డును కూడా కలుపుకొని మొత్తం ఎనిమిది ఉత్తమ నటుడి అవార్డులు కొట్టేశారు. సినిమా నటుడిగా నిలదొక్కుకోవడానికి ఎంతో శ్రమించి, పట్టుదలతో కృషిచేసి, ఈనాడు ఉత్తమనటుడిగా రూపొందిన శోభన్ బాబుకు ఈ సందర్భంగా జ్యోతి అభినందనలు

చిత్రాలు-వివరాలు

సుప్రభాతం: కృష్ణంరాజు, వాణిశ్రీలతో కె. కృష్ణమోహనరావు నిర్మించిన ఈ చిత్రానికి దర్శకులు కె. యస్. ప్రకాశరావు, సత్యనారాయణ, జయంతి, రాజబాబు, రమాప్రభ, అల్లు రామలింగయ్య, రావుగోపాలరావు కూడా నటిస్తున్నారు

దొంగలదోపిడి: ఈ రంగుల చిత్రంలో కృష్ణ హీరో, మంజుల కథానాయిక నూతన నటుడు మోహన్‌బాబు (స్వర్గం-నరకం) కొత్తతరహా పాత్రలో కన్పిస్తాడు. త్రిమూర్తి ప్రొడక్షన్స్ పతాకం క్రింద జి. సాంబశివరావు, పి. బాజ్జీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి కె. యస్. ఆర్. దాస్ దర్శకుడు.

ఒకే రక్తం: 'రక్తపాశం'గా పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో ఎన్ వి



'రాజా'లో జయసుధ

సుబ్బరాజు నిర్మించిన చిత్రం పేరు మార్చ... కొని 'ఒకే రక్తం'గా రాబోతోంది. కృష్ణంరాజు, జయప్రద, సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి, గీతాప్రసాద్, కె. విజయ, పండరీబాయి నటించారు.

'సీతమ్మ సంతానం' : కె. యస్. రెడ్డి దర్శకత్వంలో మురళీకృష్ణా ఎంటర్ ప్రైజెస్ నిర్మించిన ఈ చిత్రంలో చలం, నాగభూషణం, ప్రభాకర రెడ్డి, జయసుధ, రోజారమణి. మొదలయినవారు నటించారు. నిర్మాత కె. మురళీకృష్ణ.

ఒకదీపం వెలిగింది: శివప్రసాద్ మూవీస్ నిర్మించే ఈ చిత్రానికి దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, జగ్గయ్య, గుమ్మడి, రంగనాథ్, సత్యేంద్రకుమార్, రామ్మోహన్ చంద్రకళ, శుభ, జయమాలిని నటిం...ఛిన ఈ చిత్రానికి నిర్మాతలు: జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి, ఘంటా సాంబశివరావు.

రాజా: మారుతీ ప్రొడక్షన్స్ పతాకం క్రింద ఎ. లక్ష్మీకుమార్ నిర్మిస్తున్న ఈ రంగుల చిత్రంలో శోభన్‌బాబు, సత్యనారాయణ, జయసుధ, రోజారమణి ప్రధానపాత్రలలో కన్పిస్తారు. కె. రాఘవేంద్రరావు దర్శకుడు.

పాడవోయి భారతీయుడా: దాసరి నారాయణరావు దర్శకత్వంలో తయారయిన ఈ చిత్రంలో ఈశ్వరరావు, శ్రీదేవి నాయకా, నాయికలు. చిత్రంలోని కీలకమైన మూడు పాత్రలలో సత్యనారాయణ, కాంతారావు, త్యాగరాజు కన్పిస్తారు కె వి మహదేవన్ సంగీతం,

నిర్మాతలు వడ్డెరమేష్, డి బి నారాయణ, నిర్మాణసంస్థ విజయభాస్కర్ ప్రొడక్షన్స్

మంచికి మరో పేరు: శ్రీరామకృష్ణ చిత్ర బేనర్‌లో యం. మనోహర్ నిర్మించే ఈ భారీ వర్ణచిత్రంలో ఎన్. టి. రామారావు, కృష్ణంరాజు, రామకృష్ణ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, నాగభూషణం, శరత్‌బాబు, పద్మప్రియ, ప్రభ, జయమాలిని, జి. వరలక్ష్మి మొదలగు వారు నటిస్తున్నారు. పి. యస్. రావ్ దర్శకుడు.

పెద్దన్నయ్య: పి. డి. ప్రసాద్ దర్శకత్వంతో, జగ్గయ్య, సంగీత, రంగనాథ్, ప్రభ, చంద్రమోహన్, రాజబాబు, ప్రభాకరరెడ్డి, రావుగోపాలరావులతో 'పెద్దన్నయ్య' చిత్రాన్ని నిర్మించారు, పాంచజన్య ప్రొడక్షన్స్‌వారు. త్వరలో విడుదలకు సిద్ధంగా వున్న ఈ చిత్రానికి నిర్మాత అప్పుదాస్; నిర్వహణ, చాంద్ బాషా.

జరుగుతున్నకథ చంద్రమోహన్, దేవదాస్, సుధీర్, సారధి, సుమిత్ర, హేమాచౌదరి, కె. విజయ, మొదలయిన వారితో జి. శేషగిరి దర్శకత్వంతో తయారయిన 'జరుగుతున్నకథ' సెన్సారయి విడుదలకు సిద్ధంగా వుంది. 'జ్యోతి సప్లిమెంట్'లో ప్రచురింపబడిన జి. ఎన్ సూరి నవల 'ఈ ఉత్తరానికి జవాబు రాదు'కు చిత్ర రూపకల్పన అయిన ఈ చిత్ర నిర్మాత పి. వెంగళరెడ్డి, నిర్వహణ పి. రామకృష్ణ.

వధూవరులు: కీర్తిశేషులు ఎస్ వి రంగారావు, రేలంగి నటించిన చివరి చిత్రం నృత్యదర్శకుడు డి. వేణుగోపాల్ నిర్మించిన యీ చిత్రానికి దర్శకత్వం డి విజయబాబు. గిరిబాబు, భారతి, అల్లు, రమాప్రభ, రాధాకుమారి, రావికొండలరావు, హలం, గిరిజారాణి, మంజుభార్గవి మొదలయిన వారు తారాగణం.

మా దైవం: ఉదయం ప్రొడక్షన్స

'ఒక దీపం వెలిగింది'లో జయమాలిని





'పొరుగింటి పుల్లకూర'లో జయచిత్ర, మురళీమోహన్

వారు భారీ ఎత్తున రంగుల్లో నిర్మించిన ఈ చిత్రంలో పద్మశ్రీ ఎన్. టి. రామారావు కథానాయకుడు. శాంతారాం 'దో ఆంఖేఁ బారాహాత్' ఆధారంగా నిర్మించబడ్డ ఈ చిత్రంలో ఇంకా జయచిత్ర, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, ఎం ఎన్ నంబియార్, గిరిబాబు కె వి చలం, పండరీబాయి మొదలయినవారు నటిస్తున్నారు దర్శకత్వం జెమినీ ఎస్ ఎస్ బాలన్ నిర్మాతలు మణియన్ విద్వాన్ లక్ష్మణన్

గంగావతరణము

సీతాకళ్యాణం చూసిన వారి గుర్తింపు పొందినది గంగ పాత్రధారిణి వాణి పుట్టిన రోజు వేడుక చేసుకొంది నటి ఆగస్టులో పాత్రికేయులను పిలిచి పార్టీ ఇచ్చి తన 18వ పుట్టిన రోజున పాత్రికేయుల మధ్య గడపడానికి ఎంతో సంతోషంగా ఉందని చెప్తూ, పాత్రికెయులకు తన కృతజ్ఞతలు అందజేసింది వాణి.

'నెఫ్జా' నిర్వహించిన సంగీత నృత్య పోటీలు

'నెఫ్జా' నెల్లూరుకు ఘనత తెస్తున్న సంస్థ ప్రతి సంవత్సరం నాటక, నాటిక పోటీలు నిర్వహిస్తూ తరచూ ఫిలిం కళాకారులకు, సాంకేతిక నిపుణులకు సన్మాన సత్కారాలందజేస్తూ కళాసేవ చేస్తున్నది ఈ సంవత్సరం జూలైలో నెఫ్జా ఆధ్వర్యాన సంగీతంలోనూ, నృత్యంలోనూ పోటీలు నిర్వహించబడినాయి ఆ సందర్భంలో స్వర బ్రహ్మ కె వి మహాదేవన్‌గారిని సన్మానించింది 'నెఫ్జా విజయవంతంగా తమ కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాసేవ చేస్తూన్న నెఫ్జా సంస్థ అధ్యక్షుడు జి సుందరరామిరెడ్డినీ, ఆ సంస్థ నిర్వాహకవర్గ సభ్యులనూ అభినందిస్తున్నాము

—యస్వీనారాయణ

రజతోత్సవ సంగీత దర్శకుడు

శ్రీ తాతినేని చలపతిరావుగారి చలనచిత్ర సంగీత జీవితానికి పాతికేళ్ళ ప్రాయం వచ్చింది. ఈ పాతికేళ్ళలోనూ ప్రజల నోట ఆయన తన పాటలు పలికించాడు. మాటలకు రాగాల పొదిగాడు. మనిషిగా, మనీషిగా ఎన్నో ఎత్తులు ఎదిగాడు.

తెలుగు చలనచిత్ర సంగీతానికి ఇవాళ ప్రజలమధ్య ఎంతో ప్రచారం ఉంది. ఆ ప్రచారం కలగడానికి ఘంటసాల వంటి ఉత్తమ గాయకులు, ఆ గాయకులచేత మధుమధురంగా పాడించిన సంగీత దర్శకులూ కారణం. కవి రాసిన గీతం లోని భావానికి తగినట్టు సంగీతాన్ని రూపొందించి, అందులోని భావమూ, గాంభీర్యమూ తగ్గకుండా గీతానికి ప్రాణ ప్రతిష్ఠ చెయ్యడం సంగీత దర్శకుడి బాధ్యత. ఆ బాధ్యతను నిర్వహించడంలో కృతకృత్యులై మంచి సంగీత దర్శకులుగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన కొందరిలో చలపతిరావుగారు ఒకరు.

సంగీత దర్శకులుగా చలపతిరావు పని చేసిన తొలిచిత్రం 'పుట్టిల్లు'. ఆ చిత్రంలో శ్రీ మోహన్‌దాస్‌గారితో కలిసి ఆయన సంగీతం సమకూర్చారు. అందులోని "తొలిచూపులే మరుతూపులై" అన్న పాట ఒక ఫిలిం బాలెట్‌లో ఉత్తమ నృత్యగీతంగా ఎన్నిక కావడం విశేషం. ఆ తర్వాత ఆయన మోహన్‌దాస్‌గారితో కలిసి 'పరివర్తన' చిత్రానికి సంగీతరచన చేశారు. అందులో కీ. శే. ఘంటసాల పాడిన "వెలుగునీడల జాటరా" అన్న పాట తెలుగులో వచ్చిన మంచి సినిమా పాటలలో ఒకటిగా నిలిచిపోయిందీ విశేషమే! ఆ తర్వాత చలపతిరావుగారు తెలుగు, తమిళ, కన్నడ చిత్రాల సంగీత దర్శకులుగా పేరు తెచ్చుకుని మేరువులా నిలబడడం చలనచిత్ర చరిత్రలో సాగుతున్న ఒక అధ్యాయం.

చలపతిరావుగారు జీవితంలోని సుఖాలనూ, దుఃఖాలనూ సమానంగా అనుభవించిన వారు. 'సామ్యవాదం నా వేదం' అంటూ విప్లవ పథంపట్టి చెరసాలలో కొంతకాలం గడిపారు. అటు తర్వాత ఈ సామ్యవాది సంగీతవాదిగా మారి సంగీత విప్లవాలుచేసి రసికుల మనసులనే చెరసాలలో పదిలంగా కాలం గడుపుతున్నారు.


ఆయన తత్త్వం "వజ్రాదపి కఠోరాణి మృదూని కుసుమాదపి" (వజ్రంకన్నా కఠినమైనది; పూవుకన్నా మెత్తనైనది) అన్నట్టుగా ఉంటుంది. ఒకోసారి ఆయన పరుషంగా ప్రవర్తిస్తున్నట్టు కనిపిస్తుంది, అహంకారంతో మెలగుతున్నట్లు అనిపిస్తుంది అయితే ఆ పౌరుష్యం, అహం

కారం ఆయన ఆత్మవిశ్వాసానికీ, జంకు గొంకు ఎరుగని 'సూటిగా పోయే' తత్త్వానికీ గుర్తులని స్పష్టమవుతుంది.

66 తెలుగు చిత్రాలకు, 24 తమిళ చిత్రాలకు, 6 కన్నడ చిత్రాలకూ సంగీత దర్శకత్వం వహించిన చలపతిరావుగారు కేవలం సంగీత దర్శకులుగానే మిగిలి పోలేదు. ఆయన పత్రికా రచయితగా పని చేశారు; గీత రచయితగా చక్కని గీతాలు వ్రాశారు. చిత్రనిర్మాతగా అనుభవం సంపాదించారు.

తెలుగు చిత్ర సీమలో సంగీత దర్శకులుగా నిలదొక్కుకోవడానికి ముందే ఆయన తమిళ చిత్ర రంగంలో ఉత్తమ సంగీత దర్శకులలో ఒకరుగా స్థానం సంపాయించుకోవడం విశేషం: 'ఆయన ఎక్కువ తమిళ చిత్రాలకు సంగీత దర్శకత్వం నిర్వహించక పోవడం ఎంతో విచారకరం!' అని విచారించే వారూ లేక పోలేదు!

తెలుగులో ఆయన సంగీత నిర్దేశకత్వంలో వెలువడిన చిత్రాలలో ఇల్లరికం, పునర్జన్మ, మంచి మనిషి (ఎస్. రాజేశ్వర రావుతో కలిసి), గూఢచారి 116, ఆడపడుచు బంగారుగాజులు, ప్రేమ కానుక, పవిత్ర హృదయాలు మొదలైన చిత్రాలలోని పాటలు ఆయన ప్రతిభకు కొన్ని ఉదాహరణలు. తాను సంగీతం సమకూర్చే ప్రతి చిత్రంలోనూ ఆయన ఏదో ఒక కొత్తదనం ప్రవేశపెట్టి ప్రయోగాలు



శ్రీ తాతినేని చలపతిరావు


చేస్తూ ఉంటారు. ఆ ప్రయోగాలు విజయవంతం అయ్యాయనడానికి ఆయన పాటలే గుర్తులు! ఆయన ఎందరో కొత్తవారికి పాడే అవకాశాలు కల్పించారు. తన పాటలు ప్రత్యేకంగా వినిపించడానికి ఆయన శబ్దగ్రాహక యంత్రాలను కూడా తనకు అనువుగా మార్చుకోగల దిట్ట.

చలపతిరావుగారు సంగీత స్వర్ణోత్సవం కూడా జరుపుకోవాలనీ, తెలుగువారి వీనుల విందుచేసే పసందైన పాటలు మరెన్నో పండించాలనీ సంగీత రసికుల కోరిక. అది తీర్చడానికి తగిన సత్తా ఉన్నవాడే ఆయన.

— శ్రీ.

శ్రీశ్రీ నిర్వహించు

పదబంధప్రహేళిక



[గమనిక : అడ్డం చివరి వరుసలోని మొదటి గడియలో ఉండవలసిన 31 అంకె ముద్రణలో రాలేదు గమనించగలరు]

ఆ ధా రా లు

అడ్డం

1 పిల్లి లేని పినతల్లి వికారంతో కూడితే గరుత్మంతుడి తల్లి

6 —కాష్టమహిషబంధనం తెనాలి వాని కల్పన

8 సముద్రం

9 పోలీసు శాఖకు అవసరం

బహుమతి ఉంది!

శ్రీశ్రీ పదబంధ ప్రహేళిక ఎందుకు నిర్దేశించబడిందో తొలిమాటలో వివరించాము. మీ మెదడుకు పదునుపెట్టి, ఈ గళ్ళ నుడికట్టు పూర్తిచేయడం మీకు సత్కాలక్షేపమే గాక ఒక్క తప్పులేకుండా పూర్తిచేయగలిగితే, మీకో మంచి బహుమతీ వుంది. పదబంధ ప్రహేళికలో పాల్గొనేందుకు సహకరించే 'తెలుగు నిఘంటువు'ను మీరు బహుమతిగా పొందగలరు. పోటీలో పాల్గొనువారు జ్యోతిలోని గళ్ళ నుడికట్టునే ఉపయోగించాలి. తెల్ల కాగితాలపై రాసి పంపిన ఎంట్రీలు చెల్లవు. ఎక్కువమంది విజేతలున్నప్పుడు లాటరీవేసి, ఒక్కరికి మాత్రమే బహుమతి యివ్వబడును. ఎంట్రీలు పంపే కవరుపై 'పదబంధ ప్రహేళిక శీర్షిక'కు అని స్పష్టంగా రాయండి. ఎంట్రీలు మాకుచేరవలసిన ఆఖరుతేది 5-9-76. —ఎడిటర్.

11. ఇతని చరిత్రం ఒక ప్రబంధం
12. ప్రథమావతారాలు
13. ఇవి వేయించుకోవాలి. ముఖ్యంగా పిల్లలు
15. ప్రవాహం ఆనకట్టలేకుంటేప్రమాదం
20. బతికించే పర్వతం
22. ధ్వని
24. పేరు
25. సుమరజం
26. కొట్టడం, బంధించడం అందులోనే ఒక దుర్గుణం
28. రేపటి పౌరులు ఈ బాలికలు
29. లేకుండా
31. సూర్యకుమారి
33. నిప్పును కప్పేది

నిలువు:

1. అసమర్థుడు దీన్ని నిందిస్తాడు
2. కుచేల సంతతిలో లెక్కకు మిక్కిలి
4. దొరికింది
5. అనంత కాలంలో అతి స్వల్పభాగం
7. తాళాలవంటివే పాటలకు కావాలి
8. 17 కు పర్యాయపదం
10. కొండదారి
12. పై
14. తెలంగాణా కవి
16. రచయితల ధర్మం
20. ఉదాహరణకు 20
21. విశాలమైనది పృథ్వి
22. పొడుగు
23. దాసుడి తప్పు దీనితో సరి
24. సినీమా కవి
27. సువర్ణం
28. బడబానలంలో కడవ
30. నీళ్ళలో తడిపి.

ఏకాక్షర పదాలు:

3. కాగితం సైజు కిరీటం, ఇంగ్లీషులో
17. ఈ పురుషులే ప్రపంచం
18. తొలి విభక్తిలో ఆఖరిది
19. అమెరికన్ కవి పొమ్మంటాడు
32. [illegible]



Edited and Published by V. Leelavathy Raghavaiah
40/1, Moosasait Street, Madras-600 017 and Printed
D. Hanumantha Rao, at Kranti Press,
Street, Madras-600 001.